
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



చిత్తూరు

శనివారం, 12 ఆగస్టు 2017 | 16

ఊరూవాడా ఏకమైంది. స్వేచ్ఛ మా హక్కు అని నినదించింది. దేహీ అని వచ్చి దేశాన్ని ఆక్రమించుకున్న తెల్లదొరతనంపై తిరగబడింది. మీ చదువు వద్దు, మీ న్యాయం వద్దు, మీ పాలన మాకొద్దు అని ఘోషించింది. స్వతంత్ర భారతం సాధిద్దాం అని ప్రతిన పూనింది. గాంధీ చూపిన బాటలో చిత్తూరు జిల్లా నడిచింది. భారత స్వతంత్ర సంగ్రామం ప్రతి ప్రధాన ఘట్టంలో జిల్లా ప్రజలు ఉద్యమోత్సాహంతో పాల్గొన్నారు. లాఠీలు విరిగాయి. జైళ్లు నిండాయి. ఎన్ని హింసలు ఎదురైనా వెనకడుగు లేదు. అలనాటి తరం త్యాగఫలం నేటి స్వతంత్రం. మువ్వన్నెల వేడుకకు తిరుపతి నగరం సిద్ధమవుతున్న వేళ ఆ వీరులను స్మరించుకుందాం...

వీరులకు వందనం



వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో

అగ్నికీలల్లో అపూర్వ



అగ్నికి ఆహుతవుతున్న అపూర్వ టెక్స్‌టైల్స్

- చిత్తూరు వస్త్ర దుకాణంలో అగ్నిప్రమాదం
- షార్ట్‌సర్క్యూట్‌తో రూ.8 కోట్ల ఆస్తి నష్టం
- 20గంటలు శ్రమించి మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది

చిత్తూరుకు వచ్చీపోయే జనంతో నిత్యం కిటకిటలాడే చర్చివీధి శుక్రవారం బోసిపోయింది.ఆకాశమెత్తు కమ్ముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరైంది.నగరంలోని ప్రముఖ వస్త్రదుకాణాల్లో ఒకటైన అపూర్వ టెక్స్‌టైల్స్‌లో గురువారం రాత్రి ఒకటిన్నర గంటల ప్రాంతంలో సంభవించిన అగ్నిప్రమాదం నిర్వాహకులకు కోట్లాది రూపాయల నష్టాన్ని మిగిల్చింది.పక్కనే వున్న పూలవ్యాపారుల ఉపాధికి గండికొట్టింది.

- వివరాలు 6లో..

ఎట్టకేలకు టీడీపీ కమిటీలు!

మూడు నెలలకు పైగా వివిధ కారణాలతో పెండింగులో వున్న టీడీపీ కమిటీలను జిల్లా నాయకత్వం ఎట్టకేలకు ప్రకటించింది.మొత్తం 74 కమిటీలకు గానూ ఒక మున్సిపాలిటీ, ఆరు మండలాలు మినహా మిగిలిన కమిటీలకు ఎంపికైన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల జాబితాను విడుదల చేసింది.

- ఒక పట్టణ, ఆరు మండలాలు మినహా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఖరారు

వివరాలు 7లో:

ప్రతీకార హత్య!

- భార్యను చంపిన వ్యక్తిని రెండేళ్ల తర్వాత పబ్లిగ్గా హతమార్చిన భర్త
- బసిరెడ్డిగారిపల్లె తాండాలో కలకలం

3



హతుడు రెడ్డినాయక్ (పాతచిత్రం)

వర్షమొచ్చినా ఇబ్బంది లేదు

- సజావుగానే ఆగస్టు 15 వేడుకలు
- 90శాతం పనులు పూర్తి చేశాం
- పాసులున్న వారికే అనుమతి
- కలెక్టర్ ప్రద్యుమ్న వెల్లడి

వివరాలు 15లో..



ఎస్వీయూ మైదానంలో జోరుగా రిహార్సల్స్

పీఈటీల బదిలీల్లో వింతలు

● కొందరు పీఈటీలకు పాఠాలు చెప్పినట్లు పాయింట్లు

● డీఈవో పూల్‌లో 23 మంది పీఈటీలు

చిత్తూరు సిటీ: పీఈటీల బదిలీ కౌన్సెలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాల్సిన విద్యాశాఖ అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు. సమీప పాఠశాలల ఖాళీలను బ్లాక్ చేయడంతో కొందరు పీఈటీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో దాదాపు గంటపాటు కౌన్సెలింగ్ ఆగిపోయింది. జిల్లాలోని 250 మంది పీఈటీలకు గురువారం సాయంత్రం నుంచి స్థానిక పీసీఆర్ హైస్కూల్‌లో బదిలీ కౌన్సెలింగ్ చేపట్టారు. తొలుత స్పౌజ్ కేసులను పూర్తి చేసిన అధికారులు, మిగిలిన పీఈటీలకు బదిలీ కౌన్సెలింగ్ ప్రారంభించారు. అయితే అధికారులు తమ అనుయాయులకు ఒక విధంగా, మిగిలిన వారికి మరోరకంగా నిర్వహించారన్న విమర్శలు వస్తున్నాయి. చిత్తూరు నగరానికి దగ్గర్లోని పలు పాఠశాలల్లో పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆన్‌లైన్ లో సూచించారు. పలువురు వీటిని కోరుకోవడంతో వాటిని తప్ప ఇతర పాఠశాలలను కోరుకోవాలని అధికారులు పేర్కొనడం వివాదాస్పదమవుతోంది. దీంతో ఆన్‌లైన్‌లో ఖాళీల వివరాలు ఎందుకు నమోదు చేశారని కొందరు నిలదీయగా అధికారులు సరైన సమాధానం చెప్పలేదు. దీనికి తోడు మదనపల్లె, సిద్దంపల్లె, రేగల్లు, గాదం ఇతర పాఠశాలల్లో పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆన్‌లైన్‌లో చూపుతున్నా, వాటినీ బ్లాక్ చేయడం విమర్శల పాలవుతోంది. ఆన్‌లైన్ వివరాలను మేరకు ఓ పాఠశాలను పీఈటీ ఎంపిక చేసుకున్న వెంటనే అది ఫ్రీజ్ అయి మరొకరికి ఓపెన్ కాదు. అయితే ప్రస్తుత బదిలీ కౌన్సెలింగ్‌లో ఒకరు ఎంపిక చేసుకున్న పాఠశాల మరొకరికి కూడా ఖాళీగా కనబడడం విశేషం. మొత్తం మీద బ్లాక్ చేసిన ఖాళీల తప్ప మిగిలిన పాఠశాలలు పీఈటీలకు కేటాయించారు. కొందరు పీఈటీలు పాఠాలు చెప్పారంటూ ఐదారు పాయింట్లు కలపడంతో వారందరూ సీనియారిటీ జాబితాలో ముందుకు వచ్చారు. ఈ మేరకు చిత్తూరుకు సమీపంలోని పాఠశాలలను కోరుకునే అవకాశం లభించింది.

డీఈవో పూల్‌లో 23 మంది పీఈటీలు

చిత్తూరు పరిసరప్రాంత పాఠశాలల్లోని పీఈటీ పోస్టుల ఖాళీలను విద్యాశాఖ అధికారులు బ్లాక్ చేశారన్న ప్రచారం జోరందుకుంది. గురువారం రాత్రి జరిగిన కౌన్సెలింగ్‌లో 23 మంది పీఈటీలు ఉద్దేశపూర్వకంగానే డీఈవో పూల్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ మేరకు వీరందరూ బ్లాక్ చేసిన పోస్టులను ఆశిస్తున్నారని సమాచారం. వీరిలో కొందరు ఇతరుల ప్రలోభాలకు గురై డీఈవో పూల్‌లో వెళ్లినట్లు తెలిసింది. కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత నిర్వహించే మాన్యువల్ కౌన్సెలింగ్‌లో తమకు అనుకూలమైన ప్రాంతాలను కేటాయించుకునే అవకాశం వీరికి ఉంటుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

జోరుగా బదిలీల కౌన్సెలింగ్

● దూరప్రాంత పాఠశాలలకు ససేమిరా అంటున్న టీచర్లు

● 86 మంది భాషా పండితులకు పదోన్నతులు

● నేడు ఎస్జీటీలు, ఎస్ఏ(ఉర్దూ)లకు కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు

చిత్తూరు సిటీ: నిన్నమొన్నటి వరకు విద్యుత్తు కోతలు, జాబితా విడుదలలో జాప్యం తదితర కారణాలతో టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ నత్తనడకన కొనసాగింది. అయితే శుక్రవారం నుంచి ఈ కార్యక్రమం జోరందుకుంది. దాదాపు వెయ్యి మందికి కౌన్సెలింగ్ నిర్వహించాల్సి ఉండగా, రాత్రి 8 గంటలకే 600 మందికి కౌన్సెలింగ్ పూర్తి చేశారు. మిగిలిన వారిలో అధికశాతం నాట్‌విల్లింగ్ ఆప్షన్ ఇవ్వడం విశేషం.

గత నాలుగు రోజులుగా నిర్వహించిన ఎస్జీటీల కౌన్సెలింగ్‌లో పట్టణాలు, మండలకేంద్రాలకు సమీప పాఠశాలలు భర్తీ అయ్యాయి. మరోవైపు 230 ఖాళీలను బ్లాక్ చేయడం తో ఉపాధ్యాయులకు దూరప్రాంతాలే దిక్కయ్యాయి. దీనికి తోడు ఒకే పాఠశాలలో ఎనిమిదేళ్ళ సర్వీసు పూర్తయిన టీచర్లకు ముందుగా బదిలీలు నిర్వహించారు. దీంతో ప్రస్తుతం ఆప్షనల్ బదిలీ కోరే వారే ఉండడంతో, దూరప్రాంత పాఠశాలలకు వెళ్ళేందుకు ససేమిరా అంటున్నారు. దీనిని గుర్తించిన విద్యాశాఖాధికారులు నాట్‌విల్లింగ్ ఆప్షన్ ఎన్నుకున్న టీచర్లు వెళ్ళిపోవచ్చని సూచించారు. ఈ విషయమై ఎలాంటి ధ్రువపత్రాలను ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పడంతో అధికశాతం వెనుదిరగడంతో కౌన్సెలింగ్ సెంటర్ బోసిపోయింది.

నేడు 3,701 నుంచి చివరి సంఖ్య వరకు ఎస్జీటీలకు కౌన్సెలింగ్

నగర షర్మన్ బాలికోన్నత పాఠశాలలో ఎస్జీటీలకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. 3701నుంచి చివరి సంఖ్య వరకున్న 560 మంది ఎస్జీటీలకు రెండు విడతల్లో కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తామని ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ చెప్పారు. నిర్ణీత సమయంలోగా కౌన్సెలింగ్ సెంటర్ చేరుకోవాలని సూచించారు. గత రెండ్రోజులుగా వాయిదా పడుతూ వచ్చిన 23 మంది స్కూల్ అసిస్టెంట్ల(ఉర్దూ) కౌన్సెలింగ్ శనివారం మధ్యాహ్నం నుంచి పీసీఆర్‌లో చేపడతామన్నారు.

86 మంది భాషా పండితులకు పదోన్నతులు

జిల్లాలోని 86 మంది భాషా పండితులకు పదోన్నతులను కల్పించారు. శుక్రవారం రాత్రి జరిగిన కౌన్సెలింగ్‌లో 56 మంది తెలుగు, 24 మంది హిందీ, ముగ్గురు ఉర్దూ, ఇద్దరు తమిళ భాషా పండితులు ఉన్నారు. ఈ మేరకు భాషా పండితుల సర్వీసు రిజిష్టర్లు, ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించిన విద్యాశాఖాధికారులు వారి పదోన్నతులను ఖరారు చేశారు.

ఫలించిన భాషా పండితుల సుదీర్ఘ నిరీక్షణ

నేడు 70 శాతం మందికి పదోన్నతులు ● మిగిలిన 30 శాతం మందికి ఈనెలాఖరులోగా

చిత్తూరు సిటీ: పదోన్నతుల కోసం భాషోపాధ్యాయుల సుదీర్ఘ నిరీక్షణ ఎట్టకేలకు ఫలించింది. దీనికి సంబంధించి శుక్రవారం చిత్తూరు పీసీఆర్ హైస్కూల్లో పదోన్నతుల జాబితా ప్రకటించగా, ఒకట్రెండు రోజుల్లో బదిలీల కౌన్సెలింగ్ చేపట్టనున్నారు. జిల్లాలో 124మంది భాషా పండితులు, 114 మంది పీఈటీలకు మొత్తం 238మందికి ప్రభుత్వం పదోన్నతుల కల్పనకు చర్యలు తీసుకుంది. అయితే పీఈటీల పదోన్నతుల ప్రక్రియకు ఎలాంటి అడ్డంకులు లేకపోవడంతో ఈ తంతు కాస్త కౌన్సెలింగ్‌కు ముందే ముగిసింది. భాషాపండితుల పదోన్నతుల విషయమై ఓ వర్గం కోర్టుకెళ్లడంతో వాయిదా పడింది. ప్రస్తుతం కోర్టు తీర్పు మేరకు 70 శాతం మంది పదోన్నతులను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ మేరకు 80 మంది తెలుగు పండితులకు 56 మంది, 35 మంది హిందీ పండితులకు 24 మంది, ఐదుగురు ఉర్దూ పండితులకు ముగ్గురు, నలుగురు తమిళ పండితులకు ఇద్దరికి పదోన్నతులు కల్పించేందుకు విద్యాశాఖ చర్యలు తీసుకుంటోంది.


పోరాటాల ఫలితమే..

అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రత్యేక సబ్జెక్టుగా తెలుగు, హిందీ, తమిళం, ఉర్దూలో ఉత్తీర్ణత సాధించిన లేదా భాషా పండితుల శిక్షణ కోర్సు పూర్తి చేసిన ఎంతో మంది డీఎస్సీ ద్వారా భాషా పండితులుగా ఎంపికయ్యారు. ఆపై పదోన్నతుల విషయంలో వీరందరూ వెనుకబాటుకు గురయ్యారు. దూరవిద్య విధానంలో తెలుగు, హిందీ తదితర భాషాంశాల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ పొందిన కొందరు అదే అర్హతగా పదోన్నతులను పొందారు. దీనిని ఆసరాగా చేసుకుని పదోన్నతుల్లో తమకు అన్యాయం జరుగుతోందంటూ భాషా పండితులు పోరాటం చేపట్టి తమ కలను సాకారం చేసుకున్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోనూ ఆంగ్ల స్కూల్ అసిస్టెంట్ల తరహాలో తనూ గుర్తించాలి తెలుగు, హిందీ భాషా పండితులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేశారు. మొత్తం మీద ప్రభుత్వ జీవో నెం.14, 15 అమలుతో గ్రేడ్-2 భాషా పండితుల ఆకాంక్ష నెరవేరింది.



పీసీఆర్ హైస్కూల్‌లో జరిగిన కౌన్సెలింగ్‌కు హాజరైన భాషా పండితులు

మిగిలిన వారికీ పదోన్నతి కల్పించాలి



తాజాగా పదోన్నతి పొందిన వారితోపాటు జిల్లాలో మిగిలిన భాషా పండితులకు వెంటనే పదోన్నతులను కల్పించాలి. ఇంగ్లీషు తరహాలోనే తెలుగు, హిందీ, ఉర్దూ, తమిళం సబ్జెక్టుల విషయంలో ఎస్జీటీస్థాయిని రద్దు చేసి, స్కూల్అసిస్టెంట్ల స్థాయినే అమలు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేయాలి. అప్‌గ్రెడేషన్ చేసిన ఉన్నత పాఠశాలలకు భాషాపండితుల పోస్టులను మంజూరు చేయాలి.

- చంద్ర నరేష్‌బాబు, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అదనపు కార్యదర్శి

ఓటమి భయంతో మతిస్థిమితం కోల్పోయాడు

జగన్‌ పై టీడీపీ నేతల ఫైర్

చిత్తూరు రూరల్: నంద్యాల ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందన్న భయంతో ఆ పార్టీ అధినేత జగన్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని, ప్రధాన కార్యదర్శి నరసింహయాదవ్ విమర్శించారు.శుక్రవారం చిత్తూరులో వారు మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబును నడిరోడ్డులో కాల్చినా తప్పులేదన్న జగన్‌పై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వైసీపీ నేతల రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్ల రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పే ప్రమాదం ఉందన్నారు.అధికారం అందలేదనే దుగ్ధతో జగన్ సీఎంతో పాటు కలెక్టర్లు, పోలీసు అధికారులను తూలనాడడం, కులాల మధ్య చిచ్చుపెట్టడం వంటి పనులు చేస్తున్నాడని, ఇలాంటి వ్యక్తి అధికారంలోకి వస్తే ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్‌వర్మ, జిల్లా సమన్వయ కార్యదర్శి సురేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబరులో అమెరికాకు టీటీడీ ఈవో సింఘాల్



ఆంధ్రజ్యోతి,చిత్తూరు: టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అక్టోబరు నెలలో అమెరికా వెళ్ళనున్నారు. డొమెస్టిక్ ఫండింగ్ ఆఫ్ ఫారిన్ ట్రైనింగ్ పథకం కింద రీ థింకింగ్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ అనే అంశంపై స్వల్ప కాలిక శిక్షణా కార్యక్రమంలో పాల్గొనేందుకు గానూ కేంద్ర ప్రభుత్వం అనిల్ కుమార్ సింఘాల్‌ను ఎంపిక చేసింది. ఈ శిక్షణా కార్యక్రమం వచ్చే అక్టోబరు నెల 8వ తేదీ నుంచీ 13వ తేదీ వరకూ అమెరికాలోని హార్వర్డ్ యూనివర్శిటీకి చెందిన జేఎఫ్‌కే స్కూలులో జరగనుంది. ఇందులో పాల్గొనేందుకు ఈవో అమెరికా వెళ్ళేందుకు రాష్ట్రప్రభుత్వం ముందస్తుగా అనుమతినిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన శిక్షణా కాలానికి వెళ్ళే కాలంలో ఈవో పోస్టులో ఇన్‌ఛార్జిగా ఎవరినైనా నియమించేందుకు చర్యలు తీసుకోవాలంటూ దేవాదాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిని ప్రభుత్వం ఆదేశించింది.

ఎస్వీ గోశాల ఫాం మేనేజరుగా చైతన్య

టీటీడీకి చెందిన ఎస్వీ గో సంరక్షణశాలలో ఫాం మేనేజర్‌గా కడప జిల్లా చిన్నమండెంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేస్తున్న పి.చైతన్య నియమితులు కానున్నారు. ప్రభుత్వం ఆయనను సంబంధిత పోస్టులో డెప్యుటేషన్‌పై టీటీడీకి కేటాయిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. గో సంరక్షణశాలలో ఫామ్ మేనేజరుగా నియమించాల్సిందిగా టీటీడీ ఈవోను ఆదేశించింది.

ఆడికృత్తికకు ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు

తిరుపతి (రవాణా): ఆడికృత్తిక సందర్భంగా ఈనెల 14 నుంచి 16 వరకు సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలకు ప్రత్యేక సర్వీసులు నడుపుతామని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ నాగశివుడు తెలిపారు. తమిళనాడులోని తిరుత్తణి, పాకాల, కుప్పం, గుడివంక ఆలయాలకు 343 బస్సులు నడుపుతామన్నారు. తిరుపతి నుంచి తిరుత్తణికి 16, పచ్చికాపలం నుంచి తిరుత్తణికి 26, పుత్తూరు- తిరుత్తణి-పళ్లిపట్టు మధ్య 16, పుత్తూరు-తిరుత్తణి మధ్య 36, నగరి-తిరుత్తణి 15 బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. కొత్తపాళెంమిట్ట-తిరుత్తణి మధ్య 45, సత్యవేడు-తిరుత్తణికి 30, నాగలాపురం-తిరుత్తణి 15, చిత్తూరు-తిరుత్తణి 60 బస్సులు తిరుగుతాయన్నారు. జిల్లాలో నలుమూలల నుంచి తిరుత్తణికి 259 బస్సులు నడుపుతామన్నారు.పాకాలలోని సుబ్రహ్మణ్యంస్వామి ఆలయానికి పీలేరు, రొంపిచెర్ల, సదుం నుంచి 27, కుప్పం-గుడివంక మధ్య 30 సర్వీసులు నడపనున్నట్లు పేర్కొన్నారు.

బసిరెడ్డిగారిపల్లెతాండాలో

ప్రతీకార హత్య!

భార్యను చంపిన వ్యక్తిని హతమార్చిన భర్త

గ్రామస్తులు చూస్తుండగానే ఘటన

పీలేరు: ప్రతీకారం దారుణ హత్యకు దారి తీసింది. భార్యను చంపిన వ్యక్తిని గ్రామస్తులు చూస్తుండగానే భర్త రాళ్లు, కర్రలతో కొట్టి చంపిన ఘటన ఇది. రెండేళ్ల క్రితం వివాహితపై అత్యాచారయత్నానికి పాల్పడి హతమార్చిన సంఘటనలో నిందితుడు గ్రామానికి రావడంతో ఆగ్రహంతో రగిలిపోయిన హతురాలి భర్త, మరో ఇద్దరి బంధువులతో కలసి పట్టపగలు గ్రామస్తులు చూస్తుండగానే నిందితుడిని హతమార్చి ప్రతీకారం తీర్చుకున్నారు. ఈ హత్యకు ముందు రోజు కోర్టు వాయిదాకు హాజరైన నిందితుడు తనకు ప్రాణభయం ఉందని, రక్షణ కల్పించాలని న్యాయమూర్తిని విన్నవించుకున్న 24గంటల్లోనే హత్యకు గురికావడం గమనార్హం. ఈ సంఘటన పీలేరు మండలం జాండ్ల పంచాయతీ బసిరెడ్డిగారిపల్లెతాండాలో శుక్రవారం ఉదయం జరిగింది. సీఐ నాగరాజు కథనం మేరకు వివరాలు.. బసిరెడ్డిగారిపల్లె తాండాకు చెందిన మూడే రెడ్డినాయక్(28) 2015 సెప్టెంబరులో అదే గ్రామానికి చెందిన రాజేంద్రనాయక్ భార్య రెడ్డెమ్మపై గ్రామ శివారులోని మామిడితోటలో అత్యాచారయత్నానికి పాల్పడి చంపేశాడు. అప్పట్లో


హత్యకు గురైన రెడ్డినాయక్ మృతదేహం

పోలీసులు రెడ్డినాయక్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయగా 2016 జనవరిలో బెయిల్‌పై విడుదలైన రెడ్డినాయక్ అప్పటి నుంచి కలకడ మండలం ఎనుగొండపాళెం దిగవతాండాలోని తన అత్తగారింట ఉంటూ పీలేరు కోర్టు వాయిదాలకు హాజరవుతున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం కోర్టు వాయిదాకు హాజరయ్యాడు. దాదాపు ఏడాదిన్నర క్రితం నుంచి అత్తగారింట ఉంటున్న అతను స్వగ్రామానికి వెళ్లాలని నిశ్చయించుకుని తనకు ప్రాణభయం ఉందని, తనకు రక్షణ కల్పించాలని న్యాయమూర్తికి విన్నవించుకున్నాడు. దీంతో న్యాయమూర్తి పోలీసులను కలవాల్సిందిగా రెడ్డినాయక్‌కు సూచించారు. వివాహిత రెడ్డెమ్మను హత్య చేసిన తరువాత తొలిసారిగా రెడ్డినాయక్ గురువారం సాయంత్రం భార్యబిడ్డలతో కలిసి బసిరెడ్డిగారిపల్లెతాండాకు వెళ్లాడు. దీంతో తన భార్యను చంపిన రెడ్డినాయక్ గ్రామానికి రావడంతో భర్త రాజేంద్రనాయక్ ఆగ్రహంతో రగిలిపోయాడు. తన తమ్ముడు బాలకృష్ణనాయక్, బావమరిది కిషోర్‌తో కలిసి శుక్రవారం ఉదయం 9.10గంటల ప్రాంతంలో రెడ్డినాయక్ ఇంటి వద్దకు చేరుకున్నారు. ఇంటి ముంగిట భార్య ధనలక్ష్మితో కలిసి కూర్చొని ఉన్న రెడ్డినాయక్‌ను రోడ్డుపైకి ఈడ్చుకెళ్లి కర్రలు, రాళ్లతో దాడి చేసి తీవ్రంగా కొట్టారు. రెడ్డినాయక్ కేకలు వేయడంతో అతని మర్మాంగాన్ని నలిపేసి హతమార్చారు. ఈ సంఘటన గ్రామస్తులు చూస్తుండగానే జరిగినప్పటికీ ఎవరూ అడ్డుకోలేకపోయారు. భార్య ధనలక్ష్మి అడ్డువచ్చినా ఆమెను పక్కకు తోసివేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం రెడ్డినాయక్ మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాణభయం ఉందని మొరపెట్టుకున్న రెడ్డినాయక్

హత్య కేసులో గురువారం కోర్టు వాయిదాకు హాజరైన నిందితుడు రెడ్డినాయక్ తనకు ప్రాణభయం ఉందని న్యాయమూర్తికి విన్నవించుకున్న మరుసటి రోజే హత్యకు గురికావడం కలకలం రేపింది. బెయిల్‌పై విడుదలైనప్పటి నుంచి తాను స్వగ్రామానికి వెళ్లలేదని, వెళితే తనను చంపేస్తారని, రక్షణ కల్పించాలని మొరపెట్టుకున్నాడు. పోలీసులను కలవాల్సిందిగా న్యాయమూర్తి, రెడ్డినాయక్‌కు సూచించారు. దీంతో అతను పోలీసులను ఆశ్రయించి పరిస్థితిని వివరించాడు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు రెడ్డినాయక్‌ను బసిరెడ్డిగారిపల్లె తాండాకు వెళ్లవద్దని, తాను రాజేంద్రనాయక్‌ను పిలిచి మాట్లాడి సర్ది చెప్పిన తరువాత వెళ్లాల్సిందిగా సూచించినట్లు తెలిసింది. అయితే రెడ్డినాయక్ పోలీసుల మాటలను తేలికగా తీసుకుని గ్రామానికి వెళ్లడం, మరుసటి రోజే హత్య జరగడం గమనార్హం.


రెడ్డినాయక్ దంపతులు (ఫైల్‌ఫోటో)

అల్లుడి చేతిలో అత్త హతం

పోలీసుల అదుపులో నిందితుడు - రెండు సెక్షన్ల కింద కేసు నమోదు

మదనపల్లె అర్బన్: భార్యాభర్తల గొడవలకు అత్త అడ్డొస్తోందని ఆగ్రహించిన అల్లుడు అత్తపై దాడిచేసి హతమార్చాడు. ఈసంఘటన గురువారం రాత్రి మదనపల్లెలో చోటు చేసుకుంది. టూటౌన్ రెండవ ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు..స్థానిక సుభాష్‌రోడ్డులోని రామకృష్ణవీధికి చెందిన అబ్బారపు గోపాల్ రెండేళ్ల కిందట అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన భార్య ఎ.సరోజమ్మ(60) పాచిపనులు చేస్తూ జీవిస్తోంది. ఈమెకు కుమారుడు భరత్ , కుమార్తె గాయత్రి ఉన్నారు. గాయత్రికి ఐదేళ్ల కిందట పట్టణంలోని ఈస్ట్ కొత్తపేటకు చెందిన లోకేష్‌తో వివాహమైంది. వీరికి రెండేళ్ల కుమార్తె నిషిత ఉంది. ఈక్రమంలో లోకేష్ పట్టణంలో వాటర్‌క్యాన్లు తోలుతుండేవాడు. ఇటీవల మద్యానికి అలవాటుపడిన లోకేష్ చిన్నచిన్న విషయాలకు భార్యతో గొడవపడేవాడు. దీంతో భార్యాభర్తలు తరచూ ఘర్షణపడేవారు. నెల రోజుల కిందట దంపతులు ఈస్ట్ కొత్తపేట నుంచి రామకృష్ణవీధికి ఇల్లు మార్చారు. అయినప్పటికీ వీరిమధ్య గొడవలు జరుగుతూనే ఉన్నాయి. గురువారం రాత్రి లోకేష్ మద్యానికి డబ్బులు ఇవ్వాలని భార్యను అడిగాడు. తన వద్ద లేవని ఆమె చెప్పడంతో ఇద్దరూ మాటామాటా పెంచుకుంటూ ఘర్షణపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న సరోజమ్మ కుమార్తె ఇంటికెళ్లి గాయత్రి, లోకేష్‌కు సర్ది చెప్పే ప్రయత్నం చేసింది. ఆవేశానికి గురైన లోకేష్ మా గొడవల్లో నీవేంది తలదూర్చేదంటూ..ఆమెను పక్కకు నెట్టాడు. ఈక్రమంలో సరోజమ్మ గోడకు తగిలి కిందపడింది. అంతటితో ఆగని లోకేష్ ఆగ్రహావేశాలతో అత్త తలను సిమెంట్ నేలకు వేసి గట్టిగా బాదాడు. దీంతో సరోజమ్మ తలకు బలమైన గాయాలై అపస్మారక స్థితికి చేరుకుంది. గమనించిన స్థానికులు బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆటోలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ సరోజమ్మను పరీక్షించిన వైద్యులు మార్గమధ్యలో మృతిచెందినట్లు నిర్ధారణ చేశారు. అదేవిధంగా భర్త చేతిలో తీవ్రంగా గాయపడిన గాయత్రి(23)కి డాక్టర్లు మెరుగైన చికిత్స అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ నాగేశ్వరరావు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని ఘటనపై బాధిత కుటుంబీకులను, స్థానికులను విచారించారు. అనంతరం పోలీసులు లోకేషను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి, గాయత్రి ఫిర్యాదు మేరకు లోకేష్‌పై రెండు సెక్షన్ల కింద దాడి, హత్యకేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.భరత్ , గాయత్రిలు తల్లి మృతదేహంపై పడి బోరున విలపించడం చూసి పలువురు కంట తడి పెట్టారు.



మృతిచెందిన సరోజమ్మ - గాయపడిన గాయత్రి

తిరుమలలో భక్తుడి అదృశ్యం

అటవీప్రాంతంలో గాలిస్తున్న పోలీసులు

తిరుమల: శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఇతడి సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా పోలీసులు అడవిలో గాలిస్తున్నారు. సీఐలు వెంకటరవి, తులసీరాం వివరాల మేరకు... తెలంగాణ రాష్ట్రం అదిలాబాద్ జిల్లా హీరాపుర గ్రామానికి చెందిన రాథోడ్ గోవిందరావు (47) శ్రీవారి దర్శనార్థం 7వ తేదిన తిరుమల వచ్చాడు. 8వ తేది దర్శనం చేసుకున్న గోవిందరావు అదే రోజు రాత్రి కుటుంబసభ్యులకు ఫోన్ చేసి తాను ఎక్కడో అడవిలో ఉన్నానని, దారి అర్థం కావటం లేదని వివరించాడు. దీంతో గోవిందరావు కుమారుడు చందులాల్ 9వ తేదిన తిరుమలకు చేరుకుని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గోవిందరావు కోసం గాలింపు చర్యలు మొదలుపెట్టారు. కాగా, గోవిందరావు సెల్‌ఫోన్ సిగ్నల్స్ అధారంగా ధర్మగిరి వేదపాఠశాల, శ్రీవారి పాదాల మధ్యనున్న అటవీప్రాంతంలో ఉన్నట్టు గుర్తించారు. అక్కడ కు చేరుకునే ప్రయత్నం చేయగా గురువారం రాత్రి 8.30 గంటలకు ఫోన్ స్విచ్ ఆఫ్ కావటంతో సిగ్నల్స్ రాలేదు. దీంతో భక్తుడు ఎక్కడున్నాడో కనిపెట్టడం పోలీసులకు ఇబ్బందిగా మారింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో సుమా రు 70 మంది స్పెషల్‌పార్టీ, సివిల్ డిఫెన్స్, ఫారెస్ట్ పోలీసు లు గోవిందరావు ఆచూకీ కోసం గాలిస్తున్నారు. కాగా, భక్తుడు గోవిందరావు కొండ దిగేందుకు దగ్గరిదారి అను కుని వెళ్లి అడవిలో తప్పిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.


అదృశ్యమైన రాథోడ్ గోవిందరావు


గోవిందరావు కోసం అడవిలో గాలిస్తున్న పోలీసులు

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు

లైసెన్సు లేని వ్యక్తికి వాహనం ఇచ్చిన యజమానికి జరిమానా

శ్రీకాళహస్తి అర్బన్: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ముగ్గురికి జైలుశిక్ష.. లైసెన్సు లేని డ్రైవర్‌తో వాహనం నడిపించిన యజమానికి జరిమానా విధించినట్లు శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ వేణుగోపాల్ తెలిపారు. శ్రీకాళహస్తి శివారులోని ఎంజీఎం కూడలి వద్ద గురువారం సీఐ వేణుగోపాల్, ఎస్ఐ భాస్కర్‌నాయక్ సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఇద్దరు ద్విచక్ర వాహనదారులు, ఓ ఆటోడ్రైవర్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. బ్రీత్ అనలైజర్ ద్వారా నిర్ధారించి ముగ్గురిని అదుపులోకి తీసుకుని శుక్రవారం శ్రీకాళహస్తి న్యాయస్థానంలో హాజరుపరిచారు. తొట్టంబేడు మండలం ఉత్తర కండ్రిగ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అంకయ్యకు 5 రోజుల శిక్షతో పాటు రూ.5వేలు జరిమానా, అదే విధంగా తమిళనాడుకు చెందిన బాలసుబ్రహ్మణ్యం(22)అనే ద్విచక్ర వాహనదారునికి రూ.6వేలు జరిమానా, రెండు రోజుల జైలుశిక్ష, ఇక చెన్నైకి చెందిన మునిరత్నం(30) ద్విచక్ర వాహనదారునికి రూ.5 వేలు జరిమానా, 15 రోజుల జైలుశిక్ష, ఇక అర్హతలేని వ్యక్తికి వాహనం ఇచ్చిన కేసులో శ్రీకాళహస్తికి చెందిన కరీముల్లాకు రూ.7వేలు జరిమానా విధిస్తూ శ్రీకాళహస్తి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ తీర్పు ఇచ్చినట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు. అనంతరం ఆ ముగ్గురిని శ్రీకాళహస్తి ఉపకారాగారానికి తరలించారు.

మద్యం మత్తులో యువకుల బాహాబాహి

బీరుబాటిళ్లతో దాడి -ముగ్గురికి తీవ్రగాయాలు

మదనపల్లె అర్బన్: పట్టణంలోని రెండు వర్గాలకు చెందిన సుమారు 20 మంది యువకులు మద్యం మత్తులో బీరుబాటిళ్లు చేతబట్టి పరస్పర దాడులకు దిగారు. ఈ ఘర్షణలో ఇరువర్గాలకు చెందిన ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే..మదనపల్లె పట్టణం రెడ్డీస్ కాలనీ సమీపంలోని మైదానంలో శుక్రవారం రాత్రి 8గంటల సమయంలో రెండు వర్గాలకు చెందిన 20మంది యువకులు పాతకక్షలను మనసులో పెట్టుకుని మద్యం మత్తులో మాటామాటా పెంచుకుంటూ గొడవకు దిగారు. వీరి వాగ్వాదం శృతిమించి బీరుబాటిళ్లతో ఒకరిపై మరొకరు పరస్పర దాడులు చేసుకున్నారు. దాడిలో ఒక వర్గానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి(26), హాసీఫ్(25), మరో వర్గానికి చెందిన ప్రసాద్(22)లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వారి స్నేహితులే టూవీలర్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రెండు వర్గాలకు చెందిన యువకులతో పాటు వారి స్నేహితులు మరో 30మంది ద్విచక్రవాహనాల్లో ఆసుపత్రికి చేరుకుని ఆవరణలో మళ్లీ ఘర్షణపడ్డారు. యువకుల అరుపులు, కేకలతో ఆసుపత్రి ఆవరణం మారుమోగింది. వీరితోపాటు పట్టణ వాసులు అధిక సంఖ్యలో ఆసుపత్రికి చేరుకోవడంతో ఆవరణం మొత్తం జనాలతో నిండిపోయింది. సమాచారం అందుకున్న వన్ టౌన్ ఎస్ఐలు దస్తగిరి, సుకుమార్ ఆసుపత్రికి చేరుకుని యువకులను చెదరగొట్టారు.ఇరువర్గాలపై నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆ సమయంలో ఆసుపత్రిలోని సెక్యూరిటీ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో యువకులు చెలరేగిపోయి డాక్టర్లు, వైద్యసిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించి, క్యాజువాలిటీలో హల్‌చల్ చేశారు. వీరి హంగామా చూసి వైద్యసిబ్బంది కూడా భయపడ్డారు.


గాయపడిన యువకుడికి చికిత్సను పరిశీలిస్తున్న ఎస్ఐ దస్తగిరి


గాయపడిన యువకుడు

వెంకయ్యకు సముచిత గౌరవం

గంగాధరనెల్లూరు: ఉపరాష్ట్రపతి పదవిని అలంకరించడంతో మాజీ కేంద్రమంత్రి వెంకయ్య నాయుడికి సముచిత గౌరవం లభించిందని బీజేపీ జిల్లా కార్యదర్శి దేవేంద్ర నాయుడు, జిల్లా మహిళా కార్యదర్శి ఎల్.అరుణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చెల్లయ్య అన్నారు. ఉపరాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బీజేపీ నాయకులు మణివర్మ, సుందరరాజ్, అంజలి, రవిశంకర్‌రెడ్డి, పాల్‌రాజ్, గిరి, మురళి తదితరులు బస్టాప్ కూడలి వద్ద సంబరాలు జరుపుకున్నారు.


బీజేపీ నాయకుల సంబరాలు

పాత బోరు మోటార్లను మార్చుకోండి: ఏడీఈ


సభలో మాట్లాడుతున్న ఏడీఈ హరి

పాలసముద్రం: పాత 5 హెచ్‌పీ బోరు మోటార్లను మార్చుకొని రైతులు విద్యుత్తు ఆదా చేసుకోవాలని ట్రాన్స్‌కో ఏడీఈ హరి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే సబ్‌మెర్సిబుల్ మోటార్లు ఏర్పాటు చేసుకొంటే ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మండలంలో పాత మోటార్లు కలిగిన 500 మంది రైతులకు త్వరలో ఉచిత మోటార్లను అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ రవిచంద్రన్, మండల పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

పాకాలలో మోస్తరు వర్షం



పాకాల: పాకాల మండలంలో శుక్రవారం మధ్యాహ్నం మోస్తరు వర్షం కురిసింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి అరగంట పాటు కురిసిన వర్షంతో మండలకేంద్రంలోని కాలువలు పొంగిపొర్లాయి. స్థానిక ఎల్బీఎస్‌నగర్ వీధిలో డ్రైనేజీలు అధ్వానంగా ఉండడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అదే సమయంలో పాఠశాలల నుంచి వస్తున్న విద్యార్థులు కంపు భరించలేక పాట్లు పడ్డారు. అధికారులు స్పందించి మురుగు కాలువను బాగు చేసి ఇబ్బందులు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాకాల: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాకాల, పులిచెర్ల మండలాల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో ఏడీఈ అయూబ్‌ఖాన్ తెలిపారు. ఈ అంతరాయానికి మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

యాదమరిలో: మండల పరిధిలో శనివారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో ఏఈ రాజా తెలిపారు. సబ్‌స్టేషన్, విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపి వేయనున్నట్లు వివరించారు.

వైభవంగా వెంకటేశ్వరాలయ సంప్రోక్షణ

ఐరాల: మండలంలోని ఎర్రేపల్లెలో వెలసిన పురాతన వెంకటేశ్వరాలయ సంప్రోక్షణ శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయం శిథిలావస్థకు చేరడంతో ఇటీవల జీర్ణోద్ధరణ పనులు పూర్తి చేశారు. తొలుత అర్చకులు ఆలయంలో గణపతి హోమం తదితర పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ గోపురాన్ని కుంభజలంతో సంప్రోక్షణను ఘనంగా నిర్వహించారు. పురాతనమైన ఆలయానికి మరమ్మత్తులు చేసి నూతన ఆలయంలా తయారు చేశారు. ఆలయంలో జరుగుతున్న పూజలను వీక్షించడానికి ఎర్రేపల్లె గ్రామస్థులు తరలి వచ్చారు.

14న కందగిరిలో కావళ్ల పండుగ

గుడిపాల: మండలంలోని కందగిరి కొండలో వెలసిన శ్రీవళ్ళి సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఈనెల 14, 15న కావళ్ళ పండుగ నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త సుబ్రహ్మణ్య నాయుడు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం భరణి, మంగళవారం కావళ్ల పండుగ నిర్వహిస్తామన్నారు. అధిక సంఖ్యలో తరలి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. దీంతోపాటు వీధినాటకం, సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయని వివరించారు. ప్రజలు అధికసంఖ్యలో తరలి వచ్చి వేడుకలను జయప్రదం చేయాలని ఆలయ ధర్మకర్త కోరారు.

భూ సమస్యలను పరిష్కరించుకోండి


నారగల్లులో అర్జీలను స్వీకరిస్తున్న బెన్నిరాజ్

పెనుమూరులో: ప్రజాసమస్యల పరిష్కారం కోసమే రెవిన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎన్.రవి అన్నారు. శుక్రవారం మండలంలోని చార్వాకానిపల్లె పంచాయతీ పరిధిలోని సీఎస్ అగ్రహారంలో జరిగిన సభలో శ్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని పలువురు విన్నవించారు. రైతులు భూవివాదాలు, పాసు పుస్తకాల మంజూరు కోసం వినతులు అందించగా, అధికారులు అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

గుడిపాలలో: భూ సమస్యలను పరిష్కరించడానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బెన్నిరాజ్ తెలిపారు. మండలంలోని నారగల్లు పంచాయతీలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు తమ దృష్టికి తెస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. కోర్టు సమస్యలున్న భూముల విషయంలో కల్పించుకోమన్నారు. అనంతరం భూ వివాదం, దారి సమస్య, పట్టాదారు పాసుపుస్తకాల మంజూరుపై రైతులు అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో డీటీ కుప్పయ్య, ఆర్ఐ శశికళ, వీఆర్వో లోకనాథం, సర్పంచ్ బాబు, మాజీ సర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.

మండలాల్లో జోరుగా రెవిన్యూ గ్రామసభలు

పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు రూ.లక్ష విరాళం


విరాళం అందజేస్తున్న సత్యనారాయణ, విద్యాసాగర్

పాకాల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు మండలంలోని అడుసుపల్లెకు చెందిన వెంకిటీల సత్యనారాయణ బాబు, వెంకిటీల విద్యాసాగర్‌బాబు కుటుంబసభ్యులు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. శుక్రవారం రామకృష్ణ మందిరంలో జరిగిన కార్యక్రమంలో శతాబ్ది ఉత్సవ నిర్వహణ కమిటీకి ఈ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విరాళ దాతలు మాట్లాడుతూ పాఠశాల వందేళ్ల పండుగను ఘనంగా నిర్వహించాలనే తమ వంతు సాయం ఇస్తున్నట్లు చెప్పారు. భావితరాలు గుర్తించుకునేలా ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శతాబ్ది ఉత్సవాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు డి.మునస్వామి, సహాధ్యక్షుడు ఆలం శ్రీనివాసులు నాయుడు, కార్యదర్శి టి.రాజేంద్ర నాయుడు, సభ్యులు ఎన్.పరంధామ నాయుడు, కుప్పుస్వామి నాయుడు, ప్రధానోపాధ్యాయుడు కె.చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈవో బాబ్జీ

దామలచెరువు: ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ఎంఈవో బాబ్జి కోరారు. మండలంలోని పోలవరపుఇండ్లు, ఉప్పరపల్లె ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, రికార్డులు, ఉపాధ్యాయుల హాజరును తనిఖీ చేశారు. పిల్లలకు అర్థమయ్యేలా పాఠాలను బోధించాలని సూచించారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు మదన్‌మోహన్, రవిచంద్ర, సీఆర్పీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

యాదమరి టీడీపీ అధ్యక్షుడిగా వినాయకం

యాదమరి: మండల టీడీపీ అధ్యక్షుడిగా వినాయకం గౌండర్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని ఉత్తర్వులు జారీ చేశారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా శీనివాసరావు(పూర్ణ) ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా వినాయకం, పూర్ణ మాట్లాడుతూ టీడీపీని బలోపేతం చేసేందుకు సమష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.

‘ఆంధ్రజ్యోతి’ ఎఫెక్ట్

గౌతమ్ కుటుంబానికి వైసీపీ నేతల సాయం


విజయకు బియ్యం అందజేస్తున్న ఎంపీపీ ప్రగతి తదితరులు

గంగాధరనెల్లూరు: కారు ఢీకొన్న ప్రమాదంలో మండలంలోని ఎగువకాల్వకు చెందిన ఎం.గౌతమ్ తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, మంచానికే పరిమితమైన బాలుడి దుస్థితిపై గత నెల 18న ‘అయ్యో... బిడ్డా’ శీర్షికన ‘ఆంధ్రజ్యోతి’లో కథనం ప్రచురితమైంది. దీనిపై మండల వైసీపీ నేతలు స్పందించి తమ వంతు చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చారు. శుక్రవారం ఎంపీపీ 50 కిలోల బియ్యం, వేల్కూరు ఇందిరానగర్ కాలనీకి చెందిన వైసీపీ నేత కుట్టి(చిన్నబ్బ) రూ.2 వేలను గౌతమ్ తల్లి విజయకు అందజేశారు. ఈ సందర్భంగా గౌతమ్ ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలపై ఆరా తీశారు. తన బిడ్డకు డ్రెస్సింగ్ చేయించడానికి పీహెచ్‌సీ సిబ్బంది ఇంటికి వచ్చి వైద్యసేవలందించేలా చూడాలని ఎంపీపీని విజయ కోరారు. దీంతో న్యాయం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ చంద్రమోహన్, నాయకులు నటరాజ్, డేవిడ్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	లై
దేవి	వండర్ ఉమెన్
గురునాథ	ఫిదా
ఎంఎస్ఆర్	జయ జానకి నాయక
విజయలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
చాణక్య	నక్షత్రం
వెంకటేశ్వర	మీసై మురుక్కు(త)
ఆనంద్	దండుపాళ్యం-2

ఘనంగా సంకటహర గణపతి వ్రతం


సంకటహర గణపతి వ్రతంలో పాల్గొన్న భక్తులు

ఐరాల(కాణిపాకం): కాణిపాక వినాయకస్వామి ఆలయంలో శుక్రవారం సంకటహర వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరసిద్ధుడి ఆలయంలో ఉదయం అర్చకులు స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం సిద్ధిబుద్ధి సమేత వినాయకస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆలయ అలంకార మండపంలో కొలువుదీర్చారు. తరలి వచ్చిన భక్తుల సమక్షంలో సంకటహర గణపతి వ్రతాన్ని నిర్వహించారు. పౌర్ణమి గడచిన నాలుగో రోజున ఆలయంలో వ్రతాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఈమారు రెండు విడతల్లో వ్రతం నిర్వహించగా, ఇందులో పాల్గొంటే సర్వకష్టాలు తొలగి పోతాయని భక్తుల విశ్వాసం.

వరసిద్ధుడి దర్శనం పూర్వజన్మ సుకృతం



ఐరాల(కాణిపాకం): కాణిపాక వరసిద్ధుడిని దర్శించుకోవడం తమ పూర్వ జన్మసుకృతమని తూర్పు గోదావరి జిల్లా వాడరామసముద్రం గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న దివ్యదర్శనం పథకం కింద ఆ గ్రామానికి చెందిన రెండువందల మంది భక్తులు శుక్రవారం కాణిపాకం విచ్చేశారు. ఈ సందర్భంగా ఏఈవో కేశవరావు భక్తులకు స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ అలంకార మండపంలో వేద పండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందించారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించరూ!



చర్చివీధిలోని ట్రాన్స్‌ఫార్మర్

చిత్తూరు క్రైం: నగర చర్చివీధిలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. స్థానిక పూలమార్కెట్ ఆనుకొని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుంచి తరచూ నిప్పురవ్వలు వస్తుంటాయి. దీంతో పక్కనే వస్త్ర, పూల దుకాణాలు ఉండడంతో ఏం జరుగుతుందోనని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై పలుమార్లు ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. పెద్ద ప్రమాదం జరగక ముందే ట్రాన్స్‌ఫార్మర్ తరలించాల్సి ఉంది.

పూలమార్కెట్ తరలింపు

అపూర్వలో అగ్నిప్రమాదమే కారణం

నేడు కొంగారెడ్డిపల్లెలో దుకాణాల కేటాయింపు







ఆదుకోవాలని కలెక్టర్‌కు పూల వ్యాపారుల వినతి - ఘటనా స్థలంలో హేమలత, నాని తదితరులు - న్యాయం చేస్తామంటూ వ్యాపారులకు హామీ

చిత్తూరు రూరల్: నగర చర్చివీధిలోని అపూర్వ టెక్స్‌టైల్స్‌లో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన షార్ట్‌సర్క్యూట్‌తో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ కారణంగా దుకాణ భవన గోడలు కూలి పక్కనే ఉన్న పూలమార్కెట్‌పై పడ్డాయి. ఇక్కడున్న దుకాణాలు బాగా దెబ్బతిని వ్యాపారులు నష్టపోయారు. దీంతో నగరపాలక సంస్థ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. దీంతో ఈ మార్కెట్‌ను కొంగారెడ్డిపల్లె కూరగాయల మార్కెట్‌కు తరలించడానికి చర్యలు తీసుకున్నట్లు మేయర్ కటారి హేమలత, కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. మేయర్, కమిషనర్ బాధిత వ్యాపారులతో చర్చించి, శనివారం లక్కీడిప్ ద్వారా కొంగారెడ్డిపల్లె మార్కెట్లో షాపులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

వైభవంగా ఆడినెల పూజలు



ద్రౌపదీదేవికి భక్తుల పాలాభిషేకం

చిత్తూరు లీగల్: నగరంలోని అమ్మవార్ల ఆలయాల్లో శుక్రవారం ఆడినెల పూజలు నిర్వహించారు. స్థానిక పొన్నియమ్మ ఆలయంలో అర్చకులు అమ్మవారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక అలంకరణ చేశారు. మహిళలు అధికసంఖ్యలో తరలి వచ్చి గాజులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ద్రౌపదమ్మ ఆలయంలో అమ్మవారికి పాలాభిషేకం నిర్వహించారు. తేనెబండ ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అమ్మవారి చీరల వేలం వేయగా ఆలయానికి రూ.42వేల ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో ఈవో రామచంద్రారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు యుగంధర్‌బాబు, దేవేంద్ర, జ్ఞానప్రకాష్, మణినాయుడు, వళ్లెమ్మ, గంగాధరం పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి: డీఎస్పీ



శ్రీకృష్ణ, గోపిక వేషధారణలో చైతన్య స్కూల్ విద్యార్థులు

చిత్తూరు సిటీ: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని డీఎస్పీ గిరిధర్ అన్నారు. బుధవారం నగర గిరింపేట శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో విద్యార్థి నేతల ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సమాజానికి నేడు యువ నాయకుల అవసరం ఎంతో ఉందన్నారు. పాఠశాల ఏజీఎం సురేష్, ప్రిన్సిపాల్ కుమరేష్ మాట్లాడుతూ చదువుతో పాటు పిల్లలకు విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక, సేవాభావాన్ని అలవర్చాలన్నారు. వృద్ధులు, వికలాంగుల పట్ల సానుభూతి కలిగి ఉండేలా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం డీఎస్పీ హౌస్ ఎలక్షన్స్ విజేతలతో ప్రమాణ స్వీకారం చేయించారు. నాసా పోటీల విజేతలకు ధ్రువపత్రాలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ డీన్ లారెన్స్, వైస్ ప్రిన్సిపాల్ కుమార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న కాంట్రాక్టు కార్మికుల ఆందోళన

చిత్తూరు టౌన్: వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ రెండురోజులుగా నగర ప్రభుత్వాస్పత్రి వద్ద కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన ఆందోళన శుక్రవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా సీపీఐ నేత నాగరాజన్ ఆధ్వర్యంలో కార్మికులు ఆస్పత్రి ప్రధానగేటు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. నాగరాజన్ మాట్లాడుతూ ఆస్పత్రి ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగానే కాంట్రాక్టు కార్మికులకు ఐదునెలలుగా జీతాలందడం లేదన్నారు. ప్రతినెలా సక్రమంగా వేతనాలందేలా చూడాలని వినతులు సమర్పించినా తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో కార్మికులు వీధినపడే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

రుణాలకు పెండింగ్ దరఖాస్తులే చాలు

చిత్తూరు రూరల్: గతేడాది దరఖాస్తు చేసుకొని సబ్సిడీ రుణాలు పొందని నిరుద్యోగులు మళ్లీ చేయాల్సిన అవసరం లేదని నగరపాలక సంస్థ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. 2015-16, 2016-17 ఏడాదికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ బీసీ, కాపు, మైనార్టీ, క్రిస్టియన్లు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. రుణాలందని వారి పేర్లను 2017-18 ఆర్థిక సంవత్సరం జాబితాలో చేర్చుతామన్నారు.

వృద్ధాశ్రమ అభివృద్ధికి దాతలు సహకరించాలి



వృద్ధులకు ప్రసాదం, స్వీట్లు అందిస్తున్న సీకే లావణ్య

చిత్తూరు లీగల్: నిరుపేద వృద్ధులు ఆశ్రయించే ఆశ్రమాల అభివృద్ధికి దాతలు చేయూతనందించాలని శ్రీవిశ్వసాయి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు సీకే లావణ్యబాబు కోరారు. శుక్రవారం ఆమె నగర లక్ష్మీనగర్ కాలనీలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధులకు శ్రీవారి ప్రసాదం, స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కట్టమంచి షిర్డీ సాయిబాబా ఆలయ మేనేజర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అపరాధ రుసుం విధించడంపై గొడవ

చిత్తూరు లీగల్: నిషేధిత ప్రాంతంలో ఓ వ్యక్తి మూత్ర విసర్జన చేశాడు. ఆర్టీసీ అధికారులు అపరాధం రుసుం విధించడంపై గొడవ రేగింది. నగర ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలోని పలుచోట్ల మూత్ర విసర్జన చేయరాదంటూ అధికారులు సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. శుక్రవారం పాకాలకు చెందిన ఓ వ్యక్తి బోర్డు పక్కనే మూత్ర విసర్జన చేశాడు. దీనిని గమనించిన అధికారులు ఆయనకు రూ.యాభై అపరాధం విధించారు. దీంతో ఆ వ్యక్తి వాగ్వాదానికి దిగడంతో ప్రయాణికులు పెద్దసంఖ్యలో గుమిగూడారు. చివరికి అందరూ ఆ వ్యక్తిని మందలించడంతో అపరాధ రుసుం చెల్లించాడు. ఆర్టీసీ అధికారుల పనితీరు బాగుందంటూ జనం అభినందించారు.

విజయం స్కూల్‌లో 'మాస్టర్ చెఫ్‌డే'

చిత్తూరు క్రైం: నగర విజయం ద స్కూల్‌లో శుక్రవారం 'మాస్టర్ చెఫ్‌డే' నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌కేజీ, యూకేజీ చదివే చిన్నారులు చెఫ్ యూనిఫాంతో పలురకాల తినుబండారాలను తయారు చేసి తీసుకు వచ్చారు. విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి మాట్లాడుతూ... ఎదిగే వయసులో చిన్నపిల్లలకు సమతుల్య ఆహారం, పోషక ఆహారపదార్థాలను అందజేయాలన్నారు. మంచి ఆహారంతో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు తక్కువ ఖర్చుతో తయారు చేసే ఆహార పదార్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శైలజామూర్తి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్ల సీజ్

చిత్తూరు టౌన్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ట్రాఫిక్ డీఎస్పీ కేశప్ప తెలిపారు. శుక్రవారం కలెక్టర్ బంగ్లా రోడ్డులో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్స్, రికార్డులు సక్రమంగా లేకుండా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను గుర్తించారు. వాహనాలను సీజ్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

డీసీసీబీ ఏటీఎం కేంద్రం ప్రారంభం



చిత్తూరు రూరల్: నగర గిరింపేట బ్రాంచ్‌ వద్ద డీసీసీబీ నూతన ఏటీఎం కేంద్రాన్ని శుక్రవారం బ్యాంకు చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని 18 బ్రాంచ్‌ల్లో ఏటీఎంలను ప్రారంభించామన్నారు. ఈనెల 31వతేదీలోపు మిగిలిన వాటిలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈవో శంకర్‌బాబు, జీఎం మనోహర్‌గౌడ్, ఏజీఎంలు వెంకటాచలపతి, లిల్లీకేథరిన్, ప్రధాన కార్యాలయ మేనేజర్ గంగిరెడ్డి, గిరింపేట బ్యాంకు మేనేజర్ రఘుబాబు, సూపర్‌వైజర్ జయశంకర్, సింగిల్‌విండో అధ్యక్షుడు రంగనాథ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

చిత్తూరు అపూర్వ టెక్స్‌టైల్స్‌లో భారీ అగ్నిప్రమాదం

సుమారు రూ.8 కోట్ల ఆస్తి నష్టం ● కుప్పకూలిన రెండంతస్తుల భవనం
20 గంటలు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది ● విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ ప్రమాదానికి కారణం
● ఘటనా స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ, మేయర్

చిత్తూరు క్రైం/టౌన్: చిత్తూరు నగరం చర్చివీధిలో వున్న అపూర్వ టెక్స్‌టైల్స్‌లో శుక్రవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ ప్రమాదంలో రెండంతస్తుల భవనంలో వున్న వస్త్రాలు పూర్తిగా ఆహుతి కాగా భవనం నేలమట్టమైంది. సుమారు రూ.8 కోట్ల విలువైన ఆస్తి నష్టం సంభవించివుంటుందని అంచనా.అపూర్వ టెక్స్‌టైల్స్ భవనాన్ని ఆనుకుని వున్న ట్రాన్స్‌ఫార్మర్‌పై వీధిలో కట్టిన ప్రచార బ్యానర్ గురువారం రాత్రి ఒకటిన్నర గంటలకు పడడంతో షార్ట్ సర్క్యూట్ చోటు చేసుకుంది. దీంతో మంటలు రేగి ఆనుకొని ఉన్న అపూర్వ టెక్స్‌టైల్స్‌పై నిప్పురవ్వలు పడడంతో మంటలు వ్యాపించాయి.స్పందించిన వాచ్‌మాన్ దుకాణ యజమానికి, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఈలోపు మంటలు దుకాణంలోకి వ్యాపించాయి.సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది షట్టర్‌ను పగులగొట్టి లోపలకు ప్రవేశించడానికి ప్రయత్నించారు.అయితే దుకాణంలో వస్త్రాలు, ఫర్నిచర్ కాలి మంటల ఉధ్రుతి ఎక్కువకావడంతో దుకాణం లోపలకు ప్రవేశించలేకపోయారు.డీఎఫ్‌వో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 3 ఫైరింజన్ల సాయంతో సుమారు 30 మంది అగ్నిమాపక సిబ్బంది మంటలార్పడానికి ప్రయత్నించారు. భవనం పాతది కావడంతో ఉదయం 4.30 గంటల ప్రాంతంలో





కాలిపోయి నేలమట్టమైన అపూర్వ టెక్స్‌టైల్స్ భవనం-కుప్పకూలిన పూలమార్కెట్

గోడలు పడిపోయాయి. తరువాత జేసీబీ సహాయంతో మిగిలిన గోడలను కూల్చివేశారు. శుక్రవారం సాయంత్రం 6గంటలకు అగ్నిమాపక సిబ్బంది నిర్విరామంగా పని చేసి చుట్టుపక్కల దుకాణాలకు మంటలు వ్యాపించకుండా అదుపులోకి తేగలిగారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.6 కోట్ల విలువైన వస్త్రాలు కాలిపోగా, 2 కోట్ల విలువైన భవనం నేలకూలిందని అంచనా. సమాచారం అందిన వెంటనే కలెక్టర్ ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖర బాబు, డీఎస్పీ రాంబాబు,మేయర్ కఠారి హేమలత,కమిషనర్ బాలసుబ్రమణ్యం, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తినాని, డీఎస్పీలు సుబ్బారావు, కేశప్ప ప్రమాద స్థలానికి చేరుకున్నారు. సీఐ విజయకుమార్, టౌన్ ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్, టీపీవో నాగేంద్ర సహాయక చర్యలను పర్యవేక్షించారు.

బోసిపోయిన చర్చివీధి

అపూర్వ టెక్స్‌టైల్స్‌లో అగ్నిప్రమాదం కారణంగా విపరీతమైన పొగ చర్చివీధి మొత్తం కమ్ముకోవడంతో దుకాణాలను మూసివేశారు.పెద్దఎత్తున మంటలు ఎగసిపడుతుండడంతో చర్చివీధితోపాటు ముత్తుమేస్త్రీ వీధుల్లో వాహన రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోయింది. అపూర్వ టెక్స్‌టైల్స్‌లో ప్రమాదం కారణంగా నిత్యం జనంతో కిటకిటలాడే చర్చివీధి బోసిపోయింది.



ప్రమాదస్థలిలో వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రద్యుమ్న

కుప్పకూలిన మున్సిపల్ పూల మార్కెట్

చర్చివీధిలోని అపూర్వ టెక్స్‌టైల్స్‌లో అగ్నిప్రమాదం కారణంగా పక్కనే వున్న మున్సిపల్ పూలమార్కెట్ కుప్పకూలింది.టెక్స్‌టైల్స్ ప్రహరీకి ఆనుకుని వున్న పూలమార్కెట్ షెడ్డులో 20దుకాణాలున్నాయి.అగ్నిప్రమాదంలో సున్నపు కట్టడమైన ప్రహరీ విరిగి పూలమార్కెట్ షెడ్‌పై పడడంతో అది కాస్తా కుప్పకూలింది. దీంతో ఎందుకైనా మంచిదని నగరపాలక సంస్థ అధికారులు జేసీబీ సాయంతో ప్రమాదభరితంగా మారిన మిగిలిన పూలమార్కెట్ షెడ్‌ను కూడా తొలగించారు. కొన్ని సంవత్సరాలుగా అక్కడే పూలవ్యాపారంతో బతుకుతున్న వారంతా పరిశీలనకు వచ్చిన కలెక్టర్ ప్రద్యుమ్నను కలసి సమస్యను విన్నవించారు. త్వరలో తాత్కాలికంగా వ్యాపారం చేసుకోవడానికి స్థలం కేటాయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.కొంగారెడ్డిపల్లెలోని కూరగాయల మార్కెట్‌లో వారికి స్థలం కేటాయించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది.

నిబంధనలు పాటించని వస్త్రవ్యాపారులు

ఒక్క దుకాణానికీ అగ్నిమాపకశాఖ ఎన్‌వోసీ లేని వైనం

చిత్తూరు క్రైం: జిల్లా కేంద్రమైన చిత్తూరులో కార్పొరేట్ వస్త్రదుకాణాలతో పాటు చిన్న, మధ్యతరగతి వస్త్ర దుకాణాలు సుమారు 250 వరకు వున్నాయి. అయితే ఒక్క వస్త్ర దుకాణానికీ అగ్నిమాపకశాఖ జారీచేసే ఎన్‌వోసీ (నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్) లేకపోవడం గమనార్హం. కోట్ల రూపాయల వ్యాపారంచేసే వస్త్ర వ్యాపారులు కనీస నిబంధనలు పాటించడంలేదు. శుక్రవారం చర్చివీధిలో వున్న అపూర్వ టెక్స్‌టైల్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించి సుమారు రూ.8 కోట్ల ఆస్తినష్టం సంభవించింది. అపూర్వ టెక్స్‌టైల్స్ పక్కనే వున్న కుమరన్ టెక్స్‌టైల్స్‌లో ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించింది. అయితే ఈ దుకాణాలకు అగ్నిమాపకశాఖ అనుమతులు గానీ, ఇన్సూరెన్స్ గానీ లేకపోవడం గమనార్హం. అలాగే నగరంలోని అన్ని వస్త్రదుకాణాలకు, రెడీమేడ్ షోరూములకు ఎన్‌వోసీ లేకపోయినా యథేచ్ఛగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ప్రమాదం సంభవిస్తే గానీ స్పందించని ప్రభుత్వ యంత్రాంగం నిబంధనలు అమలు చేయడంలో అలసత్వం వహిస్తోందని విమర్శలున్నాయి. చాలా దుకాణాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు నియంత్రించడానికి వినియోగించే పరికరాలు కూడా వుంచుకోవడం లేదు.ప్రమాదం సంభవిస్తే వినియోగదారులు వెలుపలికి రావడానికి కూడా వీల్లేని పరిస్థితులు వున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వస్త్రవ్యాపారులు కనీస నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాల్సి వుంది.

రెండు ఆటోల ఢీ.. ఇద్దరి దుర్మరణం

● మృతుల్లో ఇంటర్ విద్యార్థిని,రైతు
● మరో ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు

ములకలచెరువు: మండలంలోని సోంపల్లె పంచాయతీ నల్లగుట్ట సమీపంలో శుక్రవారం సాయంత్రం ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొనడంతో ఇద్దరు దుర్మరణం చెందారు. మృతుల్లో ఇంటర్ విద్యార్థిని ఉంది. పోలీసుల కథనం మేరకు...ములకలచెరువులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీహైస్కూల్‌లో చదువుతున్న పలువురు విద్యార్థులు కళాశాల, పాఠశాల వదలడంతో తిరిగి ఇళ్లకు బయలుదేరారు. ప్రతి రోజూ వచ్చే బస్సు రాకపోవడంతో విద్యార్థులు స్వగ్రామాలకు వెళ్లేందుకు ప్యాసింజర్ ఆటోను ఎక్కారు. ఈ క్రమంలో నల్లగుట్ట సమీపంలోకి వెళ్లేసరికి ప్యాసింజర్ ఆటో, ఎదురుగా వచ్చిన లగేజీ ఆటోలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ములకలచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న అడవినాయునిచెరువుపల్లెకు చెందిన చంద్ర కుమార్తె గౌతమి(16), లగేజీ ఆటోలు ప్రయాణిస్తున్న బత్తినవారిపల్లెకు చెందిన రైతు బి.మల్లప్ప(38)లు దుర్మరణం చెందారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరోతరగతి చదువుతున్న అడవినాయునిచెరువుపల్లెకు చెందిన వినోద్ బాబు(12), పదోతరగతి చదువుతున్న రెడ్డివారిపల్లెకు చెందిన మనోహర్(15), ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న రెడ్డిశేఖర్‌రెడ్డి(16), పవన్ కుమార్(16), మహేంద్ర(16), విష్ణువర్ధన్ (15)లు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే సీఐ రుషికేశవ, ఎస్ఐ ఈశ్వరయ్యలు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులను పోలీసు వాహనంలోనే ములకలచెరువు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడ్డ విద్యార్థులను మెరుగైన చికిత్సల కోసం స్థానిక ప్రభుత్వాసుపత్రి నుంచి 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



మృతిచెందిన రైతు మల్లప్ప



విద్యార్థిని గౌతమి (ఫైల్‌ఫోటో)

తల్లడిల్లిన గౌతమి తల్లిదండ్రులు

కళాశాలకు వెళ్లిన తమ బిడ్డ తిరిగి ఇంటికి వస్తుందని ఎదురుచూసిన గౌతమి తల్లిదండ్రులకు తీవ్ర శోకాన్ని మిగిల్చింది. రోడ్డు ప్రమాదంలో తమ బిడ్డ మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. అలాగే రైతు మల్లప్ప కూడా ప్రమాదంలో మృతి చెందడంతో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.. ఈఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటో

టీడీపీ రథసారథులు వీరే

ఒక పట్టణ, ఆరు మండలాలు మినహా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖరారు



జాబితాను ప్రకటిస్తున్న నాని, నరసింహయాదవ్ తదితరులు

చిత్తూరు రూరల్: ఎట్టకేలకు జిల్లా తెలుగుదేశం పార్టీ మండల, పట్టణ, నగర కమిటీలను ఖరారు చేసింది. సంస్థాగత ఎన్నికల్లో భాగంగా గత మే నెలలోనే పూర్తి కావాల్సిన ఈ నియామకాలు వివిధ కారణాలతో పెండింగులో పడ్డాయి. తాజాగా 74 మండల, పట్టణ, నగర కమిటీలకు గానూ ఏడు మినహా మిగిలిన కమిటీలను ఖరారు చేసిన జిల్లా టీడీపీ నాయకత్వం శుక్రవారం ఆ జాబితాను విడుదల చేసింది. చిత్తూరులోని జిల్లా టీడీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పులివర్తి నాని, ప్రధాన కార్యదర్శి నరసింహయాదవ్, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు శ్రీధరవర్మ, సమన్వయ కార్యదర్శి వి.సురేంద్ర కుమార్ జాబితాను ప్రకటించారు.జిల్లాలో 66 మండలాలు, రెండు నగరపాలక సంస్థలు, ఆరు మున్సిపాలిటీలకు కలిపి మొత్తం 74 కమిటీలు ఏర్పాటు కావాల్సి వుంది. వీటిలో ఒక మున్సిపాలిటీ, ఆరు మండలాలు మినహా మిగిలిన వాటికి కమిటీలను ప్రకటించారు. తిరుపతి నగర కమిటీ అధ్యక్షుడుగా దంపూరి భాస్కర్, తిరుపతి రూరల్‌కు అధ్యక్షుడిగా సి.జనార్దనరావు, ప్రధాన కార్యదర్శిగా వి.గోపీనాథ్ నియమితులయ్యారు.చిత్తూరు నగర అధ్యక్షుడిగా మాపాక్షి మోహన్, ప్రధాన కార్యదర్శిగా టి.నరేష్, చిత్తూరు రూరల్‌కు శశికర్‌బాబు, ఎం.కుమార్,మదనపల్లె పట్టణ కమిటీకి పి.లక్ష్మీమోహన్, ఎం.సిద్ధప్ప నియమితులయ్యారు.శ్రీకాళహస్తి పట్టణ కమిటీకి ముత్యాల పార్థసారధి, టి.మల్లిఖార్జున గౌడ్, శ్రీకాళహస్తి రూరల్‌కు కామేష్ యాదవ్, ఎ.పుల్లయ్యనాయుడు నియమితులయ్యారు. పుత్తూరు పట్టణ కమిటీకి డి.ఎస్.గణేష్, సి.షణ్ముగం, పుత్తూరు రూరల్‌కు సి.కరుణ,ఎం.జయశేఖర్ నియామకమయ్యారు. పలమనేరు పట్టణ కమిటీకి బి.సుధీర్‌కుమార్, బలరామశెట్టి, పలమనేరు రూరల్‌కు జగదీశ్, మల్లేశ్వరరెడ్డి నియమితులయ్యారు. నగరి పట్టణ కమిటీకి బి.డి.భాస్కర్, గుణశేఖర్, నగరి రూరల్‌కు శ్రీనివాసులు, పరంధామ నాయుడు, తొట్టంబేడుకు జి.మురళినాయుడు,పి.జి.రెడ్డి, ఏర్పేడుకు నైనారు పొన్నారావు, బి.సుబ్రమణ్యం, రేణిగుంటకు పి.చిన్నారెడ్డి, ఎం.జి.వెంకటముని, సత్యవేడుకు వీఎన్ పరమశివం,ఎం.శివయ్య, వరదయ్యపాళేనికి చలపతినాయుడు, ఎం.సుధాకరరావు, బుచ్చినాయుడు కండ్రిగకు ఎం.సుధాకర్, శ్రీనివాసులు, నాగలాపురానికి టీజే బాలాజి రెడ్డి,ఆర్.భాస్కర్, పిచ్చాటూరుకు డి.ఇళంగోవన్‌రెడ్డి,ఎస్.కామేశ్వరి, కేవీబీపురానికి ఎం.మునస్వామి, పి.లోకనాధం, నారాయణవనానికి పి.గిరిబాబు, కె.లక్ష్మి, నింద్రకు డి.వాసు, సుబ్రమణ్యంరాజు, విజయపురానికి దశరథరాజు, పి.నాగభూషణం,వడమాలపేటకు కె.సుబ్రహ్మణ్యంరాజు, ఎస్.దామోదరం, పాలసముద్రానికి చిట్టిబాబు, షణ్ముగం, పెనుమూరుకు ఇ.మోహన్‌నాయుడు, షణ్ముగ వర్మ, వెదురుకుప్పానికి ఎస్.నాగరాజరెడ్డి, వెంకటేశులు, కార్వేటినగరానికి ఎం.జనార్దనరాజు, హేమంత్‌కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. గుడిపాలకు కమలేష్‌బాబు, ఎన్.సి.చంద్రమోహన్, పూతలపట్టుకు దొరబాబు చౌదరి, ఏకాంబరం, యాదమరికి వి.వినాయకం గౌండర్, ఆర్.శ్రీనివాసులు, ఐరాలకు వడ్లపాటి గిరిధరబాబు, ధనంజయులు, తవణంపల్లెకు వి.వేణుగోపాలనాయుడు, కోదండయ్య, బంగారుపాళ్యానికి ఎన్‌పీ జయప్రకాష్, బి.జనార్దనరాజు, గంగవరానికి ఎస్.ప్రసాద్, కె.హరిబాబు, పెద్దపంజాణికి కె.శ్రీరాములు, మురహరిరెడ్డి,వి.కోటకు ఏఎం రంగనాథ్, సోమప్ప, కుప్పానికి ఎస్.చౌడప్ప, తోట షణ్ముగం, రామకుప్పానికి సి.ఆంజినేయులురెడ్డి, నారాయణాచారి, గుడుపల్లెకు ఎస్.హేమాంబరగౌడ్, ఎల్లప్ప, శాంతిపురానికి వి.విజయరామరెడ్డి, సుబ్రహ్మణ్యం, పుంగనూరు రూరల్‌కు నాగరాజు, వెంకటరెడ్డి, చౌడేపల్లెకు రామకృష్ణారెడ్డి, గిరిబాబు, సోమలకు సి.సుబ్రహ్మణ్యం నాయుడు, మునీశ్వరరావు, రొంపిచెర్లకు వై.రమణ, పచ్చిపాల మోహన్, పులిచెర్లకు కృష్ణమూర్తి నాయుడు, నడివీధి లోకేశ్, తంబళ్ళపల్లెకు ఎస్.భాస్కర్, ఉత్తమ్‌రెడ్డి, ములకలచెరువుకు జి.త్యాగరాజు, నరసింహులు, పెద్దతిప్పసముద్రానికి శ్రీరాములు, శివానంద, పెద్దమండ్యానికి నానబాల ప్రసాద్, జి.ఈశ్వరయ్య,బి.కొత్తకోటకు దాసరపల్లె నారాయణస్వామి, డి.కుమార్ నియమితులయ్యారు. కురబలకోటకు పి.సురేంద్ర, ఖలీలుల్లా, పీలేరుకు వి.కేశవ, సుబ్రమణ్యం, వాల్మీకిపురానికి గుర్రం మల్లిఖార్జున రెడ్డి, ఎం.శ్రీనివాసులు, గుర్రంకొండకు సాకే చిన్నప్ప, కె.హరినాథ్, కలకడకు వెంకట్రమణనాయుడు, బి.వెంకటస్వామి శెట్టి, కలికిరికి నిజాముద్దీన్, మల్లిఖార్జున, కేవీపల్లెకు ఇ.శ్రీనివాసులు, ద్వారకనానాయుడు నియమితులయ్యారు. చంద్రగిరికి పి.సుబ్రహ్మణ్యం నాయుడు, జి.భాస్కర్, పాకాలకు ఎం.వెంకటేశులుబాబు, ఫల్గుణకుమార్, రామచంద్రాపురానికి ఆర్.లీలామోహన్, వెంకటేశ్వరప్రసాద్, చిన్నగొట్టిగల్లుకు కె.శివకుమార్, ఎం.శ్రీనివాసులు, ఎర్రావారిపాళేనికి వెంకటశివరామిరెడ్డి, పి.హరిచంద్ర నియమితులయ్యారు. బైరెడ్డిపల్లెకు అధ్యక్షుడిగా బీఎం కిశోర్‌గౌడ్‌ను నియమించారు. పుంగనూరు పట్టణ కమిటీతో పాటు జీడీనెల్లూరు, వెదురుకుప్పం, సదుం, రామసముద్రం, నిమ్మనపల్లె, మదనపల్లె రూరల్ తదితర ఏడు కమిటీలు మాత్రం పెండింగులోనే వున్నాయి.

కాశీమఠం పీఠాధిపతికి బెయిల్ రద్దు చేయండి

సీబీసీఐడీ కోర్టులో పిటిషన్ దాఖలు

చిత్తూరు లీగల్: కాశీమఠం పీఠాధిపతికి మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయాలని సీబీసీఐడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై ఈనెల 21న జడ్జి భరద్వాజ్ తీర్పు వెల్లడించనున్నారు. వివరాలివీ.. తిరుమల కాశీమఠం పీఠాధిపతిగా శివానందసాయి వ్యవహరిస్తున్న విషయం విదితమే. 2014లో మఠానికి చెందిన రూ.2 కోట్ల నగదు, బంగారు నగలు చోరీకి గురయ్యాయని చెన్నైకి చెందిన నారాయణస్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పట్లో విచారణ చేపట్టిన పోలీసులు పీఠాధిపతితోపాటు మరో 13 మందిపై కేసు నమోదు చేశారు. శివానందసాయి తప్ప మిగిలిన వారందరూ ప్రస్తుతం బెయిల్‌పై విడుదలయ్యారు. అనంతరం అజ్ఞాతంలో వున్న పీఠాధిపతిని ఈ ఏడాది మేలో పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఈనెల 6న ఆయనకు సీబీసీఐడీ కోర్టు జడ్జి భరద్వాజ్ బెయిల్ మంజూరు చేశారు. అయితే కోర్టు అనుమతి లేనిదే జిల్లా దాటి వెళ్ళరాదనీ, పోలీసుల విచారణకు సహకరించాలని ఆదేశాలు చేశారు. ఈ నేపథ్యంలో పీఠాధిపతిని పూచీకత్తుపై విడుదల చేయాలని శివానందసాయి తరపు న్యాయవాది మూడవ కోర్టులో పిటిషన్ వేశారు. సోమ, శనివారం సీబీసీఐడీ స్టేషన్‌లో శివానందసాయి సంతకం పెట్టాలని జడ్జి ఆదేశించారు. మొదటి వారం మినహా ఇప్పటివరకు పీఠాధిపతి సంతకం పెట్టేందుకు హాజరు కాలేదు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించిన శివానందసాయికి బెయిల్ రద్దు చేయాలంటూ సీబీసీఐడీ చిత్తూరులోని ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై ఇరుపక్షాల వాదనలు విన్న జడ్జి భరద్వాజ్ ఈనెల 21కి తుది తీర్పును వాయిదా వేశారు.

విమానాశ్రయంలో అధికారుల హెల్ప్‌డెస్క్

రేణిగుంట: ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్న సందర్భంగా శుక్రవారం రేణిగుంట విమానాశ్రయంలో అధికారుల సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ప్రద్యుమ్న పాల్గొని ముందస్తు కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. విమానాశ్రయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విమానాశ్రయంలో ఈనెల 13 నుంచి 15వ తేది వరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఇందులో నెడ్‌క్యాప్ ఎండీ జగదీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో రేణిగుంట తహశీల్దార్ నరసింహులునాయుడు, ఎంపీడీవో సుధాకర్‌రావుతోపాటు ఏర్పేడు తహశీల్దార్, ఎంపీడీవోను కలెక్టర్ నియమించారు. సమావేశంలో తుడా స్పెషల్ ఆఫీసర్ మాధవీలత, ఎయిర్ పోర్టు అథారిటీ అధికారులు, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బ్రిటీష్ సామ్రాజ్యవాదం నుంచి విముక్తి కోసం భారతదేశం సాగించిన సుదీర్ఘ పోరాటంలో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో అంతర్భాగంగా ఉన్న చిత్తూరు జిల్లా గణనీయమైన పాత్ర పోషించింది. భారత జాతీయోద్యమంలో ప్రధాన ఘట్టాలైన వందేమాతరం ఉద్యమం(1905-11) హోమ్‌రూల్ ఉద్యమం(1916-18), సహాయ నిరాకరణ ఉద్యమం (1921-22), శాసనోల్లంఘన ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం (1930-1934) ,వ్యక్తి సత్యాగ్రహం (1940-1941), క్విట్ ఇండియా ఉద్యమాల్లో (1942) జిల్లా ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలతో పాటు రైతులు, వ్యాపార వర్గాలు పెద్ద సంఖ్యలో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఎంతో మంది జైలు శిక్ష అనుభవించారు.



కమ్యూనిస్టు గాంధీ సీకే

కుర్తా, పైజామాతో నిరాడంబరంగా కనిపించే చల్లా కృష్ణ నారాయణ రెడ్డిని అందరూ 'సీకే' అని పిలిచేవారు. ఆయనది పీలేరు సమీపంలోని చల్లావారిపల్లె. మదనపల్లె బీటీ కాలేజీలో చదువుకున్నారు. మహాత్మా గాంధీ పిలుపు మేరకు డిగ్రీ ఆఖరి సంవత్సరాన్ని వదిలిపెట్టి క్విట్ ఇండియా ఉద్యమ బాట పట్టారు. స్వాతంత్ర్య పోరాట అనంతరం జీవిత చరమాంకం వరకు విప్లవ రాజకీయాల వైపు నడిచారు. కమ్యూనిస్ట్ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. యునైటెడ్ కమ్యూనిస్ట్ పార్టీ తరపున 1962లో పీలేరునుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇండియా-చైనా యుద్ధం నేపథ్యంలో అరెస్టయ్యారు. 1967లో చారు మజుందార్ నాయకత్వం లోని సీపీఐ(ఎంఎల్) పార్టీలో చేరారు. ఎమర్జెన్సీ సమయంలో సీకే రెండేళ్లపాటు జైల్లో ఉన్నారు.



కె వరదాచారి

చిత్తూరుకు చెందిన కిడాంబి వరదాచారి క్రియాశీల సమర యోధుడు. 1922 నుంచీ హరిజనోద్ధరణ, ఖాదీ వస్త్రధారణ, సారా వ్యతిరేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. 1940లో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో ఆయనకు ఏడాది జైలు శిక్ష పడింది.వేలూరు, తిరుచిరాపల్లి జైళ్ళలో ఆయన శిక్షను అనుభవించారు. 1935లో కాంగ్రెస్ నాయకుడిగా ఆయన జిల్లాలో ఉద్యమ బాధ్యతలు నిర్వహించారు.ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభ సభ్యుడిగా ఆయన 1937 నుంచీ 1955 దాకా ఉన్నారు.

ఆంధ్రజ్యోతి

కథనాలు
ఆంధ్రజ్యోతి, తిరుపతి
తిరుపతి (పర్యాటకం)
తిరుపతి అర్బన్

వీరులకు వందనం



దేవాబత్తిని ఆంజనేయులు నాయుడు

చిత్తూరుకు చెందిన ఆంజనేయులు నాయుడు సత్యాగ్రహ ఉద్యమంలో నాలుగు నెలలు వేలూరు సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవించారు. 1941లో హరిజనుల కోసం బడినీ, హాస్టల్‌నూ ఏర్పాటుచేశారు. 1947 నుంచి 54 వరకు జిల్లా హరిజన సేవక్ సంఘ్ ప్రధాన కార్యదర్శిగా, 1952లో టీసీసీ అధ్యక్షుడిగా, 1960-64లో డీసీసీ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. 1967లోనూ, 1972లోనూ ఈయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1972 అక్టోబర్ 3న మృతి చెందారు.

గొర్రెపాటి రామచంద్ర నాయుడు

చంద్రగిరి మండలం వెంకటరామాపురంలో ఆగస్టు 13, 1922లో రామ చంద్ర నాయుడు జన్మించారు. మద్రాసులో బీఏ ఆఖరి సంవత్సరం చదువు తుండగా క్విట్ఇండియా ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. అల్లీపురం క్యాంప్ జైల్లో 3 నెలలున్నారు. ముంబై యూనివర్సిటీ నుంచి ఎంఏ, ఎల్ఎల్‌బీ పట్టా పుచ్చుకున్నారు. అడ్వకేట్‌గా పలు చోట్ల ప్రాక్టీస్ చేసిన అనంతరం ఏపీ అసెంబ్లీ న్యాయ విభాగపు కార్యదర్శిగా పనిచేశారు.


ఎం.మునిరత్నం నాయుడు

1920 ఆగస్టు 27న పలమనేరులో పుట్టిన మునిరత్నం నాయుడు మెట్రిక్యులేషన్ చదివి వ్యవసాయం చేశారు. 1941లో సత్యాగ్రహంతో పాటు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. 18 నెలలు అల్లీపురం జైల్లో కారాగారవాసం అనుభవించారు.



అనంతరం హరిజన హాస్టల్ నిర్వహణ బాధ్యతలు చూశారు. 1972లో ఎమ్మెల్యేగా, 1975లో కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు.

పోరాట జాడలు



గంధమనేని శివయ్య

1926లో పుత్తూరులో పుట్టిన శివయ్య, బెల్గాం యూనివర్సిటీ నుంచి న్యాయ శాస్త్ర పట్టా అందుకున్నారు. క్విట్ ఇండియా ఉద్యమ నేపథ్యంలో 1942లో జైలుకెళ్లారు. ట్రేడ్ యూనియన్ నేతగా ఉద్యమాలు చేశారు. 1967లో పుత్తూరు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

చంద్రగిరి ఫిరంగి కెప్టెన్ అఫ్జల్

గాంధీ నాయకత్వంలో అహింసా మార్గంలో స్వాతంత్ర్య పోరాటం సాగుతూ ఉంటే, కొందరు తుపాకులతోనే స్వేచ్ఛ సాధ్యమని నమ్మి ఆయుధం చేతబూనారు. అటువంటి వారిలో చంద్రగిరికి చెందిన మహమ్మద్ అఫ్జల్ సాహెబ్ ఒకరు. ఇతని తండ్రి మహ్మద్ అబ్దుల్ మజీద్ బ్రిటీష్ సైన్యంలో జమేదార్‌గా పనిచేశాడు. అఫ్జల్ కూడా మద్రాసులో బ్రిటీష్ సైన్యంలో చేరాడు. అయితే జాతీయోద్యమం ఆయనను సైన్యంలో కుదురుగా ఉండనివ్వలేదు. ఈ సమయంలోనే రెండో ప్రపంచ యుద్ధం వచ్చింది. మద్రాస్ రెజిమెంట్ జపాన్ సైన్యం చేతికి చిక్కింది. అఫ్జల్ యుద్ధ ఖైదీగా మారాడు. తన సహచరుడు అబ్దుల్ ఆలీతో కలిసి సుభాష్ చంద్రబోస్ సారధ్యంలోని ఇండియన్ నేషనల్ ఆర్మీలో చేరిపోయాడు. బర్మా, సింగపూర్‌లలో జరిగిన యుద్ధంలో బ్రిటీష్ సైన్యంతో ఈయన పోరాడాడు. చివరికి బ్రిటీష్ సైన్యం చేతికి చిక్కి యుద్ధ ఖైదీగా మిగిలాడు. 1946లో రంగూన్ జైలుకు తరలించారు. గాంధీ నాయకత్వంలోని ఉద్యమకారులు వీరి విడుదల కోసం ప్రయత్నించలేదు. మరో మూడు నెలలు పశ్చిమ బెంగాల్‌లో ఖైదు జీవితం అనుభవించారు. నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీలో కెప్టెన్ ర్యాంకులో సేవలందించిన అఫ్జల్ ఒక చిరస్మరణీయుడిగా మిగిలిపోయాడు.



నిమ్మనపల్లె ఇమాం గాంధీ

షేక్ ఇమాంది నిమ్మనపల్లె. ఉప్పు వ్యాపారం చేసే కుటుంబం. ఉప్పు సత్యాగ్రహం ఆయనను చిన్నతనంలోనే ఆకర్షించింది. ఐదో తరగతి దాకా చదివిన ఇమాం ఉప్పు సత్యాగ్రహ వార్తలను చదివి అందరికీ వినిపించేవాడు. దీంతో అందరూ ఆయనని ఇమాంగాంధీ అని పిలిచేవాళ్ళు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనాలంటూ ఆయన పల్లెల్లో ప్రచారం చేసేవారు. దీంతో మద్రాస్‌లో జరిగిన ఉప్పుసత్యాగ్రహం కార్యక్రమానికి నిమ్మనపల్లె ప్రతినిధిగా ఇమాంను జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎంపిక చేసింది. దుర్గాభాయ్ దేశ్‌ముఖ్, సి. రాజగోపాలాచారి, ఒంగోలు సుబ్బారావు, కాళహస్తి సుందరం, బాలసుబ్రహ్మణ్య దాస్, మంజూరి నాగరాజ శర్మ, టేకూరి రామచంద్రరావులతో కలిసి ఆయన సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఆ తర్వాత మద్రాసు, చిత్తూరు గ్రామాలలో ఉప్పు సత్యాగ్రహం ప్రచారకర్తగా వ్యవహరించారు. పోలీసుల చేతిలో దెబ్బలు తిన్నారు. ఇమాంను అరెస్టు చేసి మద్రాస్ జైలుకు తరలించారు. నాటి న్యాయాధిపతులు ప్రచారం చేశావా అని అడిగితే.. అవును మా ఉప్పు మీద మీ పన్నులెందుకంటూ ఎదురు జవాబు చెప్పారు. దీంతో 3 నెలలు కఠిన కారాగారశిక్ష విధించి 1930లో మే 27నుంచి ఆగస్టు 27దాకా మద్రాస్ జైల్లో ఉంచారు. జైల్లోనూ ఆయన సహాయనిరాకరణ ఉద్యమాలు చేశారు. ఇమాం జైలు నుంచి విడుదలైన తరువాత నిమ్మనపల్లె ప్రాంతంలో జాతీయోద్యమ ప్రచారాన్ని ఉధృతం చేశారు. సారావ్యతిరేక ఉద్యమంలో చిక్కినేని సుందరం, కురవ వెంకటేశ్వర్లుతో కలిసి బి.కొత్తకోట, తనకల్లు కొంకంటి, గట్టు గ్రామాలలో ప్రచారం చేశారు. ఆ తర్వాత యునాని వైద్యుడిగా ప్రసిద్ధి చెందారు. 1988లో జాతీయోద్యమ అనుభవాలను ఆయన విద్యార్థులతో పంచుకుంటూ జిల్లాలో తనతో పాటూ మరో ఎనిమిది మంది ముస్లింలు అప్పట్లో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని చెప్పారు. వారిలో ఒక ముస్లిం మహిళ కూడా ఉందన్నారు.



సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్న జిల్లావాసులు

- **బి. మునుస్వామి:** చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి. సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. సైమన్ కమిషన్ బహిష్కరణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు.
- **ఎ. వరదాచారి:** తిరుపతి నివాసి. సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని నెల్లూరు, కడలూరు జైళ్లలో 15 నెలలు శిక్ష అనుభవించారు.
- **ఎం. సుబ్బరామయ్య:** తిరుపతికి చెందిన ఈయన ఏడాది కాలం జైలు శిక్ష అనుభవించారు.
- **నల్లంశెట్టి శ్రీరాములు:** తిరుపతికి చెందిన ఈయన కొంతకాలం జైలు శిక్ష అనుభవించారు. విడుదలైన తరువాత కల్లు..సారా దుకాణాలకు వ్యతిరేకంగా పోరాడారు.
- **మాడభూషి శ్రీనివాసాచార్యులు:** ఇతను తిరుపతి నివాసి. సహాయ నిరాకరణోద్యమంలో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించారు.
- **అనలూరు రంగస్వామి అయ్యంగారు:** తిరుమలకు చెందిన ఈయన సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని వేలూరు, కడలూరు, మద్రాసు జైళ్లలో సంవత్సర కాలం శిక్షను అనుభవించారు.
- **సి.వి. రంగన్న శెట్టి:** నారాయణపురానికి చెందిన ఈయన ఒక సంవత్సరం పాటు వేలూరు, కడలూరు జైళ్లలో శిక్షను అనుభవించారు.
- **కె.బి. రామనాథ్:** ఇతను వేలూరు, తిరుచిరాపల్లె జైళ్లలో శిక్ష అనుభవించారు.
- **మదార్ సాహెబ్:** ఇతను తిరుపతిలో వ్యాపారి. సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని వేలూరు, కడలూరు జైళ్లలో ఏడాది కాలం పాటు శిక్షను అనుభవించారు.
- **మాడభూషి అనంత శయనం అయ్యంగారు:** తిరుచానూరులో జన్మించిన అనంత శయనం అయ్యంగార్ సహాయ నిరాకరణోద్యమం, వ్యక్తి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు.
- **ఎం.సుందరరామయ్య:** తిరుపతి నివాసి. వేలూరు, కడలూరు జైళ్లలో శిక్ష అనుభవించారు.

శాసనోల్లంఘన ఉద్యమ వీరులు

- **ఆదికేశవ మొదలియార్:** వ్యవసాయదారుడైన ఇతను చంద్రగిరి నివాసి. శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని నాలుగు నెలలు వేలూరు, అలిపురం జైళ్ళలో శిక్షను అనుభవించారు. రూ. 500 జరిమానా చెల్లించారు.
- **సి.ఎన్. బాలగురునాథగుప్త:** వాయల్పాడు నివాసి. వృత్తి వ్యాపారం.ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని ఆరు నెలలు మద్రాసు, అలిపురం జైళ్లలో శిక్ష అనుభవించారు.
- **ఎస్. బాలసుబ్బరామదాసు:** ఇతని స్వస్థలం శ్రీకాళహస్తి. ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొని మద్రాసు సెంట్రల్ జైలులో మూడు నెలలు శిక్ష అనుభవించారు.
- **ఎం. దూర్వాసులునాయుడు:** విద్యార్థిగా ఉన్న కాలంలో ఇతను శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించారు.
- **రాపూరు గోవిందస్వామి నాయుడు:** పుత్తూరు సమీపంలోని పరమేశ్వరమంగళానికి చెందిన రైతు. ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొన్నారు.
- **టి. కన్నయ్య:** శ్రీకాళహస్తి నివాసి అయిన కన్నయ్య శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని ఏడున్నర సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారు.
- **కేశవశర్మ:** తిరుపతికి చెందిన శర్మ శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని బళ్లారి సెంట్రల్ జైలులో ఆరు నెలలు శిక్ష అనుభవించారు.
- **కుండితిమడుగు మల్‌రెడ్డి:** మదనపల్లె తాలూకా చోడసముద్రం నివాసి. విద్యార్థిగా ఉన్నప్పుడే ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని ఒక సంవత్సరం రాజమండ్రి, బరంపురం జైళ్లలో శిక్షను అనుభవించడమే కాక రూ. 200 జరిమానా చెల్లించారు.
- **కుడితిపూడి పుండరీకాక్షయ్య:** తిరుపతికి చెందిన రైతు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 9 నెలలు రాజమండ్రి, తిరుచిరాపల్లి, అలిపురం జైళ్లలో శిక్ష అనుభవించారు.
- **టేకూరి రామచంద్ర:** మదనపల్లె కందుకూరుకు చెందిన రైతు. శాసనోల్లంఘన ఉద్యమంలో రెండు నెలలు వేలూరు, బళ్లారి జైళ్లలో శిక్ష అనుభవించారు.
- **టి. రామచంద్ర రావు:** మదనపల్లెకు చెందిన ఇతను ఉప్పు సత్యాగ్రహం కాలంలో మూడు నెలల జైలు శిక్ష అనుభవించారు.
- **కె.బి. రామనాథ్ :** శాసనోల్లంఘన ఉద్యమంలో వేలూరు, తిరుచిరాపల్లి జైళ్లలో శిక్ష అనుభవించారు.
- **సి.వి.రంగన్న శెట్టి:** నారాయణవనం నివాసి అయిన రంగన్న శెట్టి శాసనోల్లంఘనోద్యమంలో ఏడాది కాలం పాటు జైలు శిక్ష అనుభవించారు.




కట్టమంచి రామలింగారెడ్డి

- **వీరం రామచంద్రారెడ్డి:** మదనపల్లె కొత్తపల్లెకు చెందిన రైతు కుటుంబానికి సంబంధించిన వ్యక్తి. విద్యార్థిదశలో శాసనోల్లంఘనోద్యమంలో పాల్గొని ఏడు నెలల పాటు జైలు శిక్ష అనుభించారు.
- **బి.ఎస్.శర్మ:** చంద్రగిరి నివాసి అయిన శర్మ శాసనోల్లంఘన ఉద్యమంలో నాలుగు నెలలు జైలు శిక్ష అనుభించారు.
- **ఎల్. సౌందరరాజ అయ్యంగార్:** లక్ష్మీపురం నివాసి అయిన అయ్యంగారు శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని ఎనిమిది నెలలు బళ్లారి సెంట్రల్ జైలులో శిక్ష అనుభించారు. తరువాత క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని వేలూరు, అమరావతి జైళ్లలో శిక్ష అనుభవించారు.
- **విఠల్ శ్రీనివాసరావు:** వ్యవసాయదారుల కుటుంబానికి చెందిన ఇతను తిరుపతి నివాసి. శాసనోల్లంఘన ఉద్యమ సందర్భంగా వేలూరు, అల్లిపురం జైళ్లలో ఆరు నెలలు శిక్ష అనుభవించారు.
- **సి. శ్రీనివాసులు శెట్టి:** పూతలపట్టు నివాసి. శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని బెంగళూరు, కన్ననూర్ జైళ్లలో శిక్ష అనుభవించారు.
- **కలికి శ్రీరామరెడ్డి:** వాయల్పాడుకు చెందిన రైతు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని మూడు నెలల జైలు శిక్ష అనుభవించారు.



అనంతశయనం అయ్యంగార్

- **ఎన్. సౌందర్యరాజన్:** వ్యవసాయ కుటుంబానికి చెందిన ఇతను లక్ష్మీపురం నివాసి. శాసన ఉల్లంఘన ఉద్యమంలో పాల్గొని వేలూరు, తిరుచిరాపల్లి జైళ్లలో ఆరు నెలలు శిక్ష అనుభవించారు.
- **ఎ.పి. వజ్రవేలు శెట్టి:** కుప్పం నివాసి అయిన శెట్టి వేలూరులో ఇంటర్ చదువుతుండగా గాంధీ అరెస్ట్‌కు నిరసనగా సమ్మె చేశారు. ఫలితంగా ఇతనిని కళాశాల నుంచి తొలగించారు.
- **డి.ఎస్. వల్లభరావు:** వ్యవసాయ కుటుంబానికి చెందిన ఇతను మదనపల్లె నివాసి. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని వేలూరు జైలులో నెల రోజులు శిక్ష అనుభవించారు.



- **ఎస్.ఎస్. వరదాచారి:** తిరుపతి నివాసి అయిన ఇతను ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని ఆరు నెలలు తిరుచిరాపల్లి, కడలూరు జైళ్లలో శిక్ష అనుభవించారు.
- **యుద్ధంపూటి వెంకటసుబ్బయ్య:** శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని వేలూరు, కన్నలూరు జైళ్లలో ఏడాది కాలం శిక్ష అనుభించారు.
- **ఎ. వెంకటేశయ్య:** చిత్తూరు నివాసి అయిన ఇతను శాసన ఉల్లంఘన ఉద్యమంలో పాల్గొని రాజమండ్రి , మద్రాసు, బళ్లారి జైళ్లలో రెండుసార్లు శిక్ష అనుభించారు.
- **కరువు వెంకటేశయ్య:** మదనపల్లె నివాసి అయిన ఇతను ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 13 నెలలు రాజమండ్రి జైలులో శిక్ష అనుభవించారు.



రెడ్డివారి వెంకటరెడ్డి



అనంతాచార్యులు

చిత్తూరు నేలపై సమర ఘట్టాలు

చౌడు మట్టి నుంచి ఉప్పు : నవంబర్ 8, 1927లో ఇంగ్లండ్ ప్రభుత్వం సైమన్ కమిషన్ ను నియమించింది. భారతీయులందరితో బాటు చిత్తూరు జిల్లావాసులు కూడా దీనిని బహిష్కరించారు. కౌన్సిళ్లను బహిష్కరించారు. జనవరి 26, 1930వ తేదీని పూర్ణస్వరాజ్ దినంగా ఉత్సవాలు జరుపుకొన్నారు. అదే నేడు రిపబ్లిక్ దినంగా కొనసాగుతోంది. గాంధీజీ మార్చి 2, 1930లో వైస్రాయ్‌కి సత్యాగ్రహం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 6, 1930 ఉదయం దండి దగ్గర పిడికెడు ఉప్పును చేతబుచ్చుకుని ఉప్పుచట్టాన్ని ఉల్లంఘించి, శాసనోల్లంఘనోద్యమాన్ని ఆరంభించారు. చిత్తూరులో ఏప్రిల్ 5, 1930న కాంగ్రెస్ వారు సమావేశమై గాంధీజీ సత్యాగ్రహాన్ని బలపరుస్తూ తీర్మానం చేశారు. చిత్తూరులో అనంతశయనం, శ్రీనివాసాచారి, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి వంటివారి ఆధ్వర్యంలో ఉప్పు తయారీ, సారా అంగళ్ల పికెటింగ్ జరిగాయి. ఐతే, చిత్తూరుకు సముద్రం లేనందున చౌడుమట్టి



1940లో జరిగిన ఆంధ్ర ప్రాంత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో (కూర్చున్నవారు) చిత్తూరు జిల్లాకు చెందిన కె. వరదాచారి, నీలం సంజీవరెడ్డి, కె. కోటిరెడ్డి, టంగుటూరి ప్రకాశం, వివి.గిరి, కళా వెంకటరావు, ఎం. వెంకటరాజు

నుండి ఉప్పు తయారీ ప్రయత్నాలు జరిగాయి. మే 4, 1930లో గాంధీ అరెస్టుతో ఉద్యమం ఉధృతమైంది. తిరుపతి, చిత్తూరు, రేణిగుంట,శ్రీకాళహస్తి, కుప్పం, పుత్తూరు, నగరి, ఏర్పేడు వంటి ప్రాంతాల్లో సమావేశాలు, హర్తాళ్లు, ఊరేగింపులు జరిగాయి.తిరుపతిలో అనంతశయనం అయ్యంగార్, శ్రీనివాస అయ్యంగార్‌లు ఈ కార్యక్రమాల్ని నిర్వహించారు. విదేశీ సరుకుల బహిష్కరణపై ఉపన్యాసాలిచ్చారు. దాదాపు 400మంది తిరుపతి సమావేశానికి హాజరయ్యారు. శ్రీకాళహస్తిలో కూడా ఇదే కార్యక్రమాలు జరిగాయి. అక్కడి హైస్కూల్‌లో సాంవత్సరిక పరీక్షల్ని కూడా బహిష్కరించారు. 2000మంది స్త్రీ పురుషులు వీధుల్లో గాంధీ అరెస్టు వ్యతిరేక ప్రదర్శనలు చేశారు. విదేశీ సరుకుల్ని సేకరించి తగులబెట్టారు. మునిసిపల్ కౌన్సిల్ సభ్యులైన ఎల్.సుబ్బయ్య, పోలయ్య తమ పదవులకు రాజీనామా చేశారు. సారా అంగళ్లు, విదేశీ సరుకుల అంగళ్ల వద్ద పికెటింగ్‌లు జరుపబడ్డాయి. 1937-40 మధ్యలో గృహలక్ష్మి సినిమాలో చిత్తూరు నాగయ్య 'తాగకు బాబూ, కళ్లు తెరువు బాబూ' అంటూ పాడిన పాట అప్పటి సారా వ్యతిరేక ఉద్యమానికి మరింత ఊతమిచ్చింది. ఇక, పెషావర్‌లో జరిగిన లాఠీఛార్జికి నిరసనగా చిత్తూరువాసి, ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ అయిన కట్టమంచి రామలింగారెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. డిసెంబర్ 31, 1933 - జనవరి 4, 1934 మధ్య గాంధీ హరిజనోద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టి దేశమంతా తిరుగసాగారు. తిరుపతి, రేణిగుంట, శ్రీకాళహస్తి వంటి ప్రాంతాల్ని గాంధీ సందర్శించారు.

రైతు ఉద్యమాలు : 1929-30నడుమ ప్రపంచ ఆర్థిక మాంద్యం పెరిగింది. చిత్తూరు జిల్లాలో రైతు ఉద్యమాలు పుట్టుకు రాసాగాయి. వీటికి ఎన్ .జి.రంగా, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, ఎం.బి.నాయుడు వంటి వారు నాయకత్వం వహించసాగారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి 1941లో రాయలసీమ రైతు రక్షణ యాత్రను చేపట్టి ఐదువందల మైళ్ల పాదయాత్ర చేశారు.కె.చెంచురెడ్డి, వి.చెంగారెడ్డి, ఆర్.చెన్నారెడ్డి, ఎస్.ఎం.కందస్వామి రెడ్డి, ఆర్.నాదముని రెడ్డి, బి.గోవిందరెడ్డి, టి.ఎన్ .రామకృష్ణారెడ్డి, ఆర్.నరసింహా రెడ్డి, అనంతశయనం, ఆళ్వార్ చెట్టి, ఎ.కన్నయ్య నాయుడు, కె.మునస్వామి నాయుడు, తాతాచారి, ఎ.పి.వజ్రవేలుచెట్టి వంటి వారెందరో ఇందులో పాల్గొన్నారు.

క్విట్ ఇండియా : క్విట్ ఇండియా ఉద్యమంలో గాంధీ అరెస్టు అయ్యారు. అరెస్టును వ్యతిరేకిస్తూ అన్ని ప్రాంతాల్లో వలె చిత్తూరు జిల్లాలో కూడా నిరసన కార్యక్రమాలు ఆరంభమయ్యాయి. చిత్తూరులో కాంగ్రెస్ ఆధ్వర్యాన ఆగస్టు 9, 1942న నిరసన సమావేశం జరిగింది. ఇది జరిగిన మరుసటి రోజే అనంతశయనం అయ్యంగార్ చిత్తూరులో అరెస్టయ్యారు. తిరుపతిలో తిరుమల-తిరుపతి దేవస్థానం హైస్కూలు విద్యార్థులు తరగతుల్ని బహిష్కరించారు. గోవిందరాజుస్వామి పుష్కరిణి గట్టుపై బహిరంగ సభ జరిగింది.క్విట్ ఇండియా ఉద్యమంలో అరెస్టయిన ఇతరుల్లో ముఖ్యులు పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, టి.ఎన్ .కృష్ణారెడ్డి, టి.ఎన్ . రఘునాథరెడ్డి, ఆర్.చెన్నారెడ్డి, ఆర్.నాదమునిరెడ్డి వంటి పలువురు ఉన్నారు.

- డా. దేవిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి
రచయిత చరిత్ర పరిశోధకుడు, పలు గ్రంథాలు వెలువరించారు.
ఎస్వీయూనివర్శిటీ చరిత్ర శాఖ విశ్రాంత అధ్యాపకుడు




ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !



- ✤ అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- ✤ గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- ✤ అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ✤ ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ✦ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉప జాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- ✦ **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- ✦ **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- ✦ **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ✦ ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ✦ ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్


1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!

రంగులు వెయ్యండి




ఔనా!

- ● గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ● ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▸ ....
2. రుపుమ ▸ ....
3. పిపులు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▸ ....
2. RHUS ▸ ....
3. SLEA ▸ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు **జంతర్‌మంతర్ :** 1. చిలుక 2. మరుపు 3. పిలుపు **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?


మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫీమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫీమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పొస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్రయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రదనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనపుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) బి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in
www.itbpolice.nic.in

వీఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (వీఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/career/ Notification

పాఠశాల అభివృద్ధికి చేయూత

బైరెడ్డిపల్లె : తీర్థం ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని గురురాజా సేవా సమితి అధ్యక్షుడు మురళీధర్ రావు తెలిపారు. శుక్రవారం హెచ్X ఎంతో సమావేశమై విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం, డిజిటల్ బెల్, మైక్ సెట్, కంప్యూటర్ విద్యకు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. హెచ్X ఎం సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు.

నేడు విద్యుత్X కోత

బంగారుపాళ్యం : బంగారుపాళ్యం, కేజీ సత్రం, మొగిలి, టేకుమంద, రాగిమానుపెంట, తుంబకుప్పం సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్X సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏడీఈ రమణారెడ్డి, ఏఈ మోహన్X శెట్టి తెలిపారు.

గుడియాత్తం రోడ్డులో మద్యం దుకాణమొద్దు

ఎక్సైజ్ అధికారుల తీరును నిరసిస్తూ విద్యార్థుల నిరసన

పలమనేరు : స్థానిక ఎక్సైజ్‌స్టేషన్X ఎదుట శుక్రవారం ఎక్సైజ్ అధికారుల తీరును నిరసిస్తూ మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ నవీన్X ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని గుడియాత్తం రోడ్డులో మద్యం దుకాణాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వరాదంటూ ఆ ప్రాంత ప్రజలు, మహిళలు పది రోజుల క్రితమే ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అయితే గురువారం రాత్రి గుడియాత్తం రోడ్డులో మద్యం దుకాణం ఏర్పాటుకు దుకాణ యజమాని స్టాకు దింపడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నవీన్X కుమార్ మాట్లాడుతూ గుడియాత్తం రోడ్డులో మద్యం దుకాణం ఏర్పాటు వల్ల ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఈ రహదారి గుండానే ఉన్నత పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు వెళ్తుంటారని పేర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించే మద్యం దుకాణం ఏర్పాటుకు అనుమతి ఇవ్వరాదని ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులైనా స్పందించి తక్షణమే మద్యం దుకాణం ఏర్పాటును విరమించుకోవాలని కోరారు.



ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

వర్షం కురిస్తే విద్యార్థినులకు ఇబ్బందులే



పలమనేరు రూరల్ : పలమనేరులోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో వర్షం కురిస్తే విద్యార్థినులకు ఇబ్బందిగా మారుతోంది. పాఠశాల ఆవరణలో వర్షం నీరు వెలుపలకు వెళ్లడానికి కాలువలు నిర్మించక పోవడంతో నీరు నిల్వ చేరి బురద కుంటలను తలపిస్తోంది. దీంతో విద్యార్థినులు తరగతి గది నుంచి వెలుపలకి వస్తే బురదలోనే నడిచే పరిస్థితి ఎదురవుతోంది. దీంతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువలు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

నేడు విద్యుత్X సరఫరాకు అంతరాయం

పలమనేరు : పట్టణంలోని 33 కేవీ విద్యుత్X సబ్‌స్టేషన్X నిర్వహణ పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పలమనేరు పట్టణంలో విద్యుత్X సరఫరా నిలిపి వేస్తున్నట్లు ట్రాన్Xస్‌కో ఏఈ రామ్మూర్తి తెలిపారు.

వైభవంగా ఆడికృత్తిక ఉత్సవాలు

కుప్పం రూరల్ : కుప్పం పట్టణం కొత్తపేట నాటారువీధిలో వెలిసిన ప్రసన్న ఓంశక్తి అమ్మవారికి శుక్రవారం పాలాభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. కుప్పం ప్రాంతం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి అంబలి పోసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం, తీర్థప్రసాదాలు, తాగునీరు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ప్రభుత్వ స్థలాలకు కంచె ఏర్పాటు చేయాలి

మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రీశెల్వి

కుప్పం రూరల్ : ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉంటే తప్పని సరిగా తహసీల్దార్లు సూచిక బోర్డులు పెట్టి కంచె ఏర్పాటు చేయాలని మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రీశెల్వి సూచించారు. శుక్రవారం కుప్పం మండలం పరిధిలో ఆమె పర్యటించారు. రెవెన్యూ చట్టం ప్రకారం ప్రభుత్వ స్థలాలు ఉన్న ప్రతిచోటా సూచిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ స్థలాలలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, అంగన్X వాడీ కేంద్రాలు, పంచాయతీ భవనాలు నిర్మించుకోవడానికి సులువుగా ఉంటుందని ఆమె చెప్పారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

బైరెడ్డిపల్లె : మండలంలోని నెల్లిపట్ల గ్రామంలో శుక్రవారం బైరెడ్డిపల్లె పీహెచ్X సీ హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య సీజనల్ వ్యాధుల గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా టైఫాయిడ్, మలేరియా, చికెన్X గున్యా, డెంగీ తదితర వ్యాధులు, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలను గురించి వివరించారు. సకాలంలో వైద్య చికిత్సలు పొందాలని సూచించారు.



రైలు కిందపడి ఒకరి మృతి

గుడుపల్లె : మండల పరిధిలోని బిజిగానిపల్లెకు చెందిన బసవరాజు (35) రైలు కిందపడి మృతి చెందాడు. బసవరాజు కుప్పం ఓ కార్పొరేట్ పాఠశాలలో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం బహిర్భూమికని వెళ్ళిన బసవరాజు ఎంత సేపటికీ రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. వెంగేపల్లె వద్ద రైలు పట్టాలపై రైలు ఢీకొని నుజ్జునుజ్జు అయిన శవం గ్రామస్థులు కనుగొన్నారు. కుటుంబ సభ్యులు చేరుకుని బసవరాజు మృతదేహంగా గుర్తించారు. కుప్పం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యవసాయ విస్తరణ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏరువాక కేంద్రం సమన్వయ కర్త రాజశేఖర్ నాయుడు

బైరెడ్డిపల్లె : వ్యవసాయ రంగంలో రైతులు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే విస్తరణ విభాగం పటిష్ఠంగా ఉండాలని జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయ కర్త రాజశేఖర్ నాయుడు తెలిపారు. ఎన్జీరంగం వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ ప్రాముఖ్యాన్ని వివరించే పోస్టర్‌ను శుక్రవారం ఆయన మండలంలోని పాతూరునత్తంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు అభివృద్ధి చేయడానికి శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారన్నారు. దీనికి అనుగుణంగా విస్తరణ విభాగం, వ్యవసాయ శాఖ సమన్వయంతో పని చేసి రైతులకు తగిన సలహాలు, సూచనలు అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో రైతుల పంటను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంలో లాభాలు, యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపేష్‌కుమార్, ఆనంద్, ఏవో హేమలత, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్X వాడీలో ఎంపీపీ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీపీ సుచిత్ర

బంగారుపాళ్యం : మండల కేంద్రంలోని దళితవాడ అంగన్X వాడీ కేంద్రంలో ఎంపీపీ సుచిత్ర, ఎంపీడీవో దయానందం శుక్రవారం తనిఖీలు చేశారు. రికార్డులు సక్రమంగా నిర్వహించడం లేదని, స్టాకు సక్రమంగా నమోదు చేయలేదని, పిల్లలకు విద్యాబోధన, అంగన్X వాడీ కేంద్ర నిర్వహణ అధ్వానంగా ఉందని గుర్తించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలని ఆదేశించారు. కేంద్రంలో 28 మంది పిల్లలకు గాను కేవలం 15 మందే ఉండడంతో అంగన్X వాడీ కార్యకర్త సుజాత, హెల్పర్ ఉషను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

14న శ్రీకృష్ణార్జున ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

కుప్పం : కుప్పంలోని పైబాట ప్రాంతంలో ఉన్న శ్రీకృష్ణార్జున దేవస్థానంలో ఈ నెల 14న శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త బీఎం దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సంకీర్తనామృతం ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటలకు చిన్నికృష్ణ వేషధారణలో చిన్నారులకు పోటీ నిర్వహిస్తామని చెప్పారు.

తల్లిదండ్రులు ఇంటి దగ్గరే తమ చిన్నారులను ముస్తాబు చేసుకుని తీసుకోరావాలన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి చిన్నారికీ ఒక బహుమతి ఇస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 9000029441, 9550226844 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన



పలమనేరు : కొలమాసనపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యాధికారి మల్లికార్జున రెడ్డి గ్రామస్థులకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురికి ఆయన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిగ్రస్తులు సక్రమంగా మందులు వాడడం వల్ల వ్యాధిని నయం చేసుకోవచ్చన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత వల్ల శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

బైరెడ్డిపల్లె : మండలంలోని లక్కనపల్లె గ్రామం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. పెద్దచల్లారుగుంటకు చెందిన బాలకృష్ణ, మల్లికార్జున ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా అదుపుతప్పి బోల్తా పడడంతో వారితో పాటు పురుషోత్తమాచారి గాయపడ్డాడు. గాయపడిన బాధితులను వైద్య చికిత్సల కోసం బైరెడ్డిపల్లె ఆస్పత్రికి తరలించారు.

17న సబ్సిడీ రుణ ఇంటర్వ్యూలు

బైరెడ్డిపల్లె : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 17వ తేది మండల పరిషత్X కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజగోపాల్ రావు తెలిపారు. ఇది వరకే ఆన్X లైన్X లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి ఒరిజనల్ సర్టిఫికేట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు.

సినిమా గైడ్

పద్మశ్రీ : ఫిదా
మంజునాథ : జయ జానకి నాయక
రంగమహల్ : నక్షత్రం

వైభవంగా సుబ్రమణ్యస్వామికి రుద్రాభిషేకం

గుడుపల్లె : మండల పరిధిలోని గుడివంకలో సుబ్రహ్మణ్యస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి మూల విగ్రహానికి అర్చకులు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కలశాలకు పూజలు చేశారు. గణపతిస్వామి విగ్రహానికి పూజలు నిర్వహించారు. వేదపండితులు హోమం నిర్వహించారు. సాయంత్రం శ్రీవళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ ఉత్సవాలను చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుండి వందలాది మంది తరలివచ్చారు.

రూర్బన్ నిధులతో యూజీడీ పనులు

మౌఖిక అంగీకారం తెలిపిన పీఆర్ కమిషనర్ ● రెంటికీ చెడ్డ రేవడిగా కుప్పం పంచాయతీ ● తాగునీటి పనులకు మంగళం

కుప్పం : నేషనల్ రూర్బన్ మిషన్ పథకం కింద కుప్పం క్లస్టర్‌లో ఎంపిక చేసిన పంచాయతీల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ(యూజీడీ) ఏర్పాటు చేయడానికి అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. ఈ ప్రతిపాదనలకు ఇప్పటికే పంచాయతీ రాజ్ కమిషనర్ మౌఖికంగా అంగీకరించినట్లు తెలిసింది. తాగునీటి పథకాల కోసం ఇప్పటికే టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రాకపోవడంతో వాటి స్థానంలో యూజీడీ పనులకు ప్రతిపాదనలు రూపొందించడానికి నిర్ణయం తీసుకున్నారు.

కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో అమలు చేస్తున్న రూర్బన్ పథకానికి చిత్తూరు జిల్లాలో తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్ మండలాలతో పాటు కుప్పం మండలం మాత్రమే ఎంపికైంది. కుప్పంతోపాటు మరో 7 పంచాయతీలను కలిపి క్లస్టర్‌గా ఏర్పాటు చేశారు. కుప్పం, దళవాయి కొత్తపల్లి, చీలేపల్లి, తంబిగానిపల్లి, అనిమిగానిపల్లి, కమతమూరు, భీమనాయనిపల్లి, సామగుట్టపల్లి పంచాయతీలు కుప్పం క్లస్టర్ పరిధిలోకి వస్తాయి. సుమారు ఆరేడు నెలల క్రితం కుప్పం వచ్చిన పంచాయతీరాజ్ కమిషనర్ రామాంజనేయులు రూర్బన్ పథకం అమలు చేయాల్సిన విధానాలు, అందుకు అధికారులు అనుసరించాల్సిన పద్ధతుల గురించి వివరించి వెళ్లారు. అధికారులు సైతం కుప్పం క్లస్టర్ పరిధిలో మౌళిక అవసరాల గురించి నివేదిక తయారు చేశారు. తొలి విడతలో రూర్బన్ పథకం కింద సుమారు రూ.9 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. కుప్పంలో తాగునీటి పథకాలకు సంబంధించి రూ.10 కోట్లతో అధికారులు టెండర్లు పిలిచారు. ఇందులో రక్షిత మంచినీటి పథకాలు, పైపులైన్లు వంటి పనులు



కుప్పం మర్రిమాను వీధిలో ఓ రహదారి

న్నాయి. అయితే ఒక్క టెండరు కూడా దాఖలు కాకపోవడంతో ఆ టెండర్లను ఉన్నతాధికారులు రద్దు చేశారు. మళ్లీ రీ టెండర్లు పిలవాల్సిన దశలో యూజీడీ తెరమీదకు వచ్చింది. క్లస్టర్ పరిధిలోని దాదాపు అన్ని పంచాయతీల్లో తాగునీటి పథకాలు పుష్కలంగా ఉన్నాయని భావించిన కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు తాగునీటి పథకాల అభివృద్ధి పనుల స్థానంలో యూజీడీకి అవసరమైన పనులకు టెండర్లు పిలవాలని ప్రతిపాదించారు. కొందరు ప్రజాప్రతినిధులు ఇప్పటికే పంచాయతీరాజ్ కమిషనర్ దృష్టికి కూడా తీసుకువెళ్లారు. స్థానికంగా తొలుత ఏది అవసరమైతే ఆ పనులే రూర్బన్ నిధులతో చేపట్టాలంటూ యూజీడీకి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. దీనిపై ప్రస్తుతం కసరత్తు జరుగుతోంది.

కుప్పం పంచాయతీ నెత్తిపై చెత్తే

భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కోసం కుప్పం గ్రామ పంచాయతీ ఎప్పటి నుంచో ఎదురు చూస్తోంది. రాబోయే రూర్బన్ నిధులతో కుప్పం పట్టణంతో పాటు పంచాయతీ పరిధిలోని ప్రాంతాల్లో యూజీడీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సర్పంచ్ డాక్టర్ వెంకటేశ్ ఉవ్విళ్లూరుతున్నారు. వివిధ ప్రభుత్వ పథకాల కింద రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాల కోసం కుప్పం పంచాయతీకి మంజూరవుతూ వచ్చిన నిధులను కూడా ఆయన ఈ క్రమంలో కాలదన్నుకున్నారు.

ఒకసారి రోడ్లు, కాలువలు నిర్మించేస్తే తర్వాత యూజీడీ కోసం వాటిని మళ్లీ తొలగించాల్సి ఉంటుందని, నిధులు వృథా అవుతాయని ఇప్పటికీ ఆయన చెబుతూనే ఉంటారు. రూర్బన్ పథకం కింద తొలి విడతలో నిధులు మంజూరవడంతో వాటిని తాగునీటి పథకాలకు ఖర్చు చేయకుండా యూజీడీ కోసం కసరత్తు జరుగుతోంది. అయితే యూజీడీ నుంచి కుప్పం పంచాయతీని తప్పించాలన్న యోచన అధికారవర్గాల్లో మొదలైంది. కుప్పం పట్టణంలో చాలాచోట్ల సిమెంటు రోడ్లు, కాలువలు ఇప్పటికే ఉన్నాయి. వీటిని ధ్వంసం చేయడానికే ఇప్పుడు ఈ పథకం కింద విడుదలైన రూ.9 కోట్లు సరిపోవని వారు భావిస్తుండడమే దీనికి కారణం. కుప్పం బదులుగా రూర్బన్ క్లస్టర్ పరిధిలోని ఒకటైండు చిన్న పంచాయతీలను తీసుకుని తొలి విడత నిధులతో అక్కడ యూజీడీ వ్యవస్థ అమలుకు చర్యలు తీసుకోవాలన్న ప్రతిపాదనలు ప్రస్తుతం అధికారులు పరిశీలిస్తున్నారు. చిన్న పంచాయతీలను ఎంచుకుంటే నిధులు సరిపోవడంతోపాటు రేపు యూజీడీ నిర్వహణ కూడా సులువుగా చేయొచ్చని కొందరు అధికారులు భావిస్తున్నారు.

విద్యుత్ అదాలత్ లో 118 సర్వీసుల రద్దు



బకాయిలు చెల్లిస్తున్న రెస్కో వినియోగదారులు

శాంతిపురం : శాంతిపురం రెస్కో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విద్యుత్ అదాలత్ లో 118 సర్వీసులు రద్దైనట్లు ఏఈ ప్రభాకర్ తెలిపారు. వినియోగదారులు కొన్నేళ్ల క్రితం సర్వీసు పొంది వాటిని వాడుకోక వదిలేయడంతో బకాయిలు పేరుకుపోయాయి. వీటిని రద్దు పరచుకోవడానికి రెస్కో సంస్థ విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో 118 మంది వినియోగదారులు సర్వీసులను రద్దు పరచుకున్నారు. 118 సర్వీసులకు గాను రూ. 10.40 లక్షలు బకాయిలు పడగా వాటికి రాయితీ రూపంలో రూ. 6.06 లక్షలు సబ్సిడీ కల్పించడంతో రూ. 4.36 లక్షలు రెస్కోకు వినియోగదారులు చెల్లించారు. అనంతరం రెస్కో వైస్ ఛైర్మన్ చలపతిస్వామి మాట్లాడుతూ రెస్కో స్థాపించినప్పటి నుంచి వినియోగదారులు ఇలాంటి అవకాశం కల్పించలేదన్నారు. కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్లు విజయ్‌కుమార్, మునిరామయ్య, ఎండీ షణ్ముగం, ఏడీ మదన్ మోహన్, ఏఈ ప్రభాకర్, ఏఏవో యదకుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదువుకోవాలి



శాంతిపురం : విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని ఏజీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నిత్యా శ్యాంరాజ్ అన్నారు. శుక్రవారం ఆ కళాశాలలో ప్రెషర్స్ డే నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్, డిగ్రీ భవిష్యత్ కు మలుపు దశ అన్నారు. అక్కడ క్రమ శిక్షణతో కూడిన విద్యను అవలంభించుకుంటే ఉన్నత శిఖరాల్లో స్థిరపడడం ఖాయమన్నారు. అనంతరం ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ గోవిందరాజ్, పీఆర్వో గోవిందరాజులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగిస్తే తప్పా..?

విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలు

వి.కోట : ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలో అక్రమంగా వెలసిన గుడిసెలను అధికారులు తొలగించడాన్ని తప్పు పట్టడం ఎంత మేరకు సమంజసమని టీడీపీ నేతలు ప్రశ్నించారు. శుక్రవారం వి.కోట పీఆర్ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల టీడీపీ ఉపాధ్యక్షుడు విశ్వనాథ్ మాట్లాడుతూ కళాశాల భూమిలో ఆక్రమణలకు పాల్పడటమే కాకుండా.. వాటిని తొలగించినందుకు అధికార పార్టీ నేతలపై అట్రాసిటీ కేసులు పెట్టాలని డిమాండు చేయడాన్ని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నారాయణ తీవ్రంగా ఖండించారు. 1972లో ఏక్‌సాల్ పట్టా పొందిన వారి వద్ద నుంచి ప్రభుత్వం భూమిని సేకరించి 2002లో జూనియర్ కళాశాలకు కేటాయించి భవన నిర్మాణాలు చేపట్టిందన్నారు. అయితే గతంలో పట్టాలు పొందిన బాధితులు కోర్టును ఆశ్రయించారని, అక్కడ వారికి వ్యతిరేకంగా తీర్పు రావడంతో మిన్నకున్నారన్నారు. కళాశాల ఏర్పడి 15 ఏళ్ళు పూర్తైనా తిరిగి అందులోని స్థలంలో గుడిసెలు వేయడం తప్పుకాదా అని ప్రశ్నించారు. వాస్తవాలను కప్పి పుచ్చి అధికార నేతలపై అబాండాలే వేయడం మానుకోవాలని టీడీపీ జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శి మునిరత్నం హితవు పలికారు. కార్యక్రమంలో మండల టీడీపీ కార్యదర్శి సోము, ఉపాధ్యక్షులు విశ్వనాథ్, టీడీపీ నాయకులు సుబ్బన్న, రాంబాబు, సుభాన్, రాజన్న, శ్రీనివాసులు, శంకరా, సుబ్రమణ్యం, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు వి.కోటలో విద్యుత్ అదాలత్

వి.కోట : వి.కోట రెస్కో కార్యాలయంలో శనివారం విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఛైర్మన్ పి.ఎస్. మునిరత్నం, ఎండీ షణ్ముగం తెలిపారు. గృహ, గృహేతర సర్వీసులను క్రమబద్ధీకరించుకోవాలన్నారు. అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని రెస్కో డైరెక్టర్ చంద్రారెడ్డి, ఏడీఈ మదన్ తెలిపారు.

పీఆర్‌టీయూ కుప్పం మండల అధ్యక్షుడిగా ఆనంద్



కుప్పం : మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా ఆనంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం పీఆర్‌టీయూ మండల శాఖ ఎన్నికలు రాష్ట్ర కౌన్సిలర్ గణేష్‌పిళ్లై ఆధ్వర్యంలో జరిగాయి. ప్రధాన కార్యదర్శిగా కోదం దరామిరెడ్డి, గౌరవధ్యక్షుడిగా వీఎన్ ఎస్ కుమార్, జిల్లా కార్యదర్శిగా ప్రతాప్‌కుమార్, మహిళా కార్యదర్శిగా పవనకుమారి, జిల్లా కౌన్సిలర్లుగా గోవిందనాయుడు, మునిరత్నం, రాజ్‌కుమార్, సభ్యులుగా మునికృష్ణప్ప, మహాలక్ష్మి, మంజునాథ్, సరళ, గురుప్రసాద్‌లను ఎన్నుకున్నారు.

రేపు పెన్షనర్ల ప్రత్యేక సమావేశం

పలమనేరు : ఈ నెల 13వ తేది పలమనేరులోని నార్త్ పాఠశాలలో ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గురురాజారావు, సంఘ అధ్యక్షుడు షఫలుల్లాఖాన్, కార్యదర్శి కృష్ణమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. పాన్ కార్డులు కలిగిన పెన్షనర్లందరూ తమ ఆధార్ కార్డుతో అనుసంధాన కార్యక్రమాన్ని ఆగస్టు 31 వ తేది లోపు చేయాలని, లేకుంటే అవి రద్దు అవుతాయని పెన్షనర్ల నాయకులు తెలిపారు.

రూ. 1.30 కోట్ల రుణాల పంపిణీ

కుప్పం : కుప్పం సప్తగిరి గ్రామీణ బ్యాంకు ద్వారా గురువారం 18 మహిళా సంఘాలకు రూ. 1.30 కోట్ల రుణ వితరణ చేశారు. స్థానిక సుజ్ఞానాంద ఆశ్రమంలో స్వయం సహాయక సంఘాలతో ఆ బ్యాంకు వారు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ మాణిక్యాలశెట్టి మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి సప్తగిరి గ్రామీణ బ్యాంకు తోడ్పాటును అందిస్తుందన్నారు. రుణ వితరణ ద్వారా ఉపాధి పొందడానికి అవసరమైన సహాయ సహకారాలను ఇస్తుందన్నారు. ఒక్కొక్క సంఘం రుణ పరిమితిని రూ. 7.50 లక్షలకు పెంచినట్లు తెలిపారు.

చెరువులకు జలకళ

రామకుప్పం మండలంలో బుధవారం రాత్రి కురిసిన వర్షం రైతుల్లో ఆశల్ని నింపుతోంది. బందార్లపల్లె, వీర్నమల, 89-పెద్దూరు, ఉస్సిగానిపల్లె, బల్ల పంచాయతీల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. రాత్రి 10 గంటల ప్రాంతంలో మండల పరిధిలో వర్షం ప్రారంభమైంది. అర్ధరాత్రి వరకు ఏకధాటిగా కురిసిన వర్షంతో కుంటలు, చెక్‌డ్యామ్‌ల్లోకి నీరు చేరింది. వీర్నమల చెరువు నిండి పొర్లింది. - రామకుప్పం





వీర్నమలలో వర్షపు నీటితో నిండిన చెరువు, చెరువు పొంగి పొర్లుతుండడంతో యువకుల కోలాహలం

దినఫలాలు



అదృష్టసంఖ్యలు: 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదవులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్టు23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సంస్కరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, పార్కు, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మినహాయింపు

- గ్రామీణప్రాంతాలకు ఇంటిపన్ను నుంచి ఊరట
- దారిద్ర్యరేఖకు దిగువున్న వారికీ వర్తింపు
- ఏడు లక్షల కుటుంబాలకు ప్రయోజనం

చిత్తూరు కలెక్టరేట్: గ్రామీణప్రాంత పేద, మధ్యతరగతి ప్రజలకు ఇంటి పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖా మంత్రి నారా లోకేశ్ ఈ విషయమై ప్రకటన చేశారు. దీనికి సంబంధించిన విధివిధానాలు, మార్గదర్శకాలను త్వరలో రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇది అమలైతే జిల్లాలో ఏడు లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర నుంది. జిల్లాలో రెండు కార్పొరేషన్లు, ఆరు పురపాలక సంఘాలను మినహాయిస్తే 65 మండలాల్లో 1363 గ్రామపంచాయతీలున్నాయి. వీటి పరిధిలో 10,100 ఆవాసప్రాంతాలు(హ్యాబిటేషన్లు) ఉన్నాయి. 2011 లెక్కల మేరకు గ్రామీణప్రాంతాల జనాభా 31.62 లక్షలుండగా, వీటి పరిధిలో ఏడు లక్షల కుటుంబాలున్నాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో దారిద్ర్య రేఖకు దిగువున్న కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. ఏటా జిల్లావ్యాప్తంగా రూ.50 కోట్ల ఇంటిపన్ను వసూలు కావాల్సినా, గత ఏడాది 80 శాతం మేర పన్ను వసూలు జరిగింది. కిందిస్థాయి సిబ్బందికి లక్ష్యాలిచ్చి వసూలు చేయడంతో ఆ మాత్రం చేకూరింది.

ఏటా పన్ను పెంపుతో భారం

పంచాయతీల్లో పన్నుల విధానంలో 2002 నుంచి గణనీయమైన మార్పులు వచ్చాయి. అప్పట్లో గ్రామ కార్యదర్శి వ్యవస్థ అందుబాటులో ఉండగా, 2008 తర్వాత ఏటా పన్నులు పెంచే విధానం అమలులోకి వచ్చింది. అంతకుముందు ఐదేళ్లకోసారి పన్ను పెంపు విధానం ఉండేది. ప్రతి పంచాయతీకి ప్రత్యేకాధికారి వెళ్లి స్థానిక స్థితిగతుల ఆధారంగా పన్ను విధించేవారు. ప్రస్తుతం ఏటా ఐదు శాతం మేర పన్ను పెరుగుదలతో గ్రామీణప్రాంత ప్రజలు పన్నులు చెల్లించేందుకు ముందుకు రావడంలేదు. అధికారుల ఒత్తిళ్లతో ఇబ్బందులు పడుతున్న పేదలకు పన్ను చెల్లింపు నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం శుభపరిణామమే.

14న బ్యాంకులకు సెలవు

ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

చిత్తూరు కలెక్టరేట్: కృష్ణాష్టమి సందర్భంగా ఈనెల 14న అన్ని బ్యాంకులకు సెలవు ప్రకటిస్తూ ప్రభుత్వం జీవో నెం.1784 ను శుక్రవారం విడుదల చేసింది. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంటల్ యాక్ట్ మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్మోహన్‌రావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాగా, 13న ఆదివారం, 14న కృష్ణాష్టమి, 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బ్యాంకులకు వరుస సెలవులు ఉంటాయని పేర్కొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.38 కోట్లు

తిరుమల: తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ.2.38 కోట్ల ఆదాయం లభించింది. గురువారం వచ్చిన కానుకలను శుక్రవారం లెక్కించారు. కాగా, టీటీడీ పథకాలకు శుక్రవారం పలువురు రూ.7.70 లక్షలు విరాళం ఇచ్చారు. నిత్యాన్న ప్రసాదానికి రూ.4.20 లక్షలు, గో సంరక్షణకు రూ.లక్ష, సర్వశ్రేయకు రూ.1.50, ఆరోగ్యవరప్రసాదనికి రూ.లక్ష చొప్పున అందజేశారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	బంగారం
10గ్రాముల ధర	రూ.30,210
22 క్యారెట్ల ఆర్నమెంటు	బంగారం
గ్రాము ధర	రూ.2,784
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.42.40

మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్టం	295.10
గరిష్టం	424.40
సగటు	385.53


టమోటా ధరలు

మొదటి రకం

కనిష్టం	46.00
గరిష్టం	50.00

రెండో రకం

కనిష్టం	22.00
గరిష్టం	36.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	375.00
చెన్నై	382.00

ఐటీకి ఇచ్చిన భూముల్లో రైతుల సాగు

ప్రభుత్వం షరతులు పాటించలేదని ఆరోపణ



పొలాల్లో పనులకు దిగిన రైతు కుటుంబాలు

ఏర్పేడు: ఐఐటీ విద్యాసంస్థలకు మేర్లపాక రెవెన్యూలో భూములిచ్చిన రైతులు ప్రభుత్వం షరతులు పాటించలేదని ఆరోపిస్తూ అందుకు నిరసనగా శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో భూములను సాగు చేశారు. ఐఐటీ విద్యాసంస్థలకు భూములు కోల్పోయిన రైతులకు పొలాల్లో ఉన్న చెట్లు, బోర్లకు సంబంధించి నష్టపరిహారాన్ని ఇంకా ప్రభుత్వం చెల్లించలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా షరతుల ప్రకారం భూమి కోల్పోయిన ప్రతి కుటుంబానికి మండల కేంద్రంలో ఇంటి స్థలం, ఐఐటీలో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేడు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ అధికారులు షరతులు తప్పితే భూములు ఇవ్వబోమని పేర్కొన్నారు. బాధితులు శుక్రవారం భూములను ట్రాక్టరుతో సాగు చేశారు. భూమిలో ఉన్న మామిడిచెట్లకు, బోర్లకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రంగయ్య, కేవీపీఎస్ మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, బాధిత రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

డిప్లొమా కోర్సుల్లో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు క్రైం: విజయవాడ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ సహకారంతో పలు కోర్సుల్లో శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సహకార శాఖాధికారి జి.ఎ.రవిచంద్రన్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు డిప్లొమా ఇన్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్(2వబ్యాచ్)లో 20 వారాల శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర సహకార సంఘాల చట్టం-1964 మేరకు సహకార సంస్థలు, సహకార సంఘాల సిబ్బంది సహకార శిక్షణ(డీసీఎం అండ్ సీఏ) తప్పనిసరిగా పూర్తి చేయాల్సి ఉందన్నారు. దీంతో జిల్లావ్యాప్తంగా సహకార చట్ట పరిధిలో రిజిస్టరయిన సంఘాల పాలకవర్గాలు, అధికారులు తమ సంఘాలు/సంస్థల్లో శిక్షణ పూర్తిచేయని సిబ్బందిని శిక్షణకు పంపాలని కోరారు. డిప్లొమా కోర్సులు చేయడానికి ఇంటర్మీడియట్ సమాన అర్హత కలిగిన వారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 30వ తేదీలోపు దరఖాస్తులను పంపాలని, వివరాలకు రాయలసీమ సహకార శిక్షణ కేంద్రం, రామ్‌నగర్, అనంతపురం అడ్రసును సంప్రదించాలన్నారు. లేదా అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.వెంకటరామిరెడ్డి నెం. 8297847017ను సంప్రదించాలని ఆయన కోరారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు సిటీ: ఇన్‌స్పైర్ అవార్డుకు ఈనెల 15వతేదీలోపు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో శాస్త్రవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఇన్‌స్పైర్ అవార్డును అమలు చేస్తోందన్నారు. ఎంఈఓలు, ఉప విద్యాశాఖాధికారులు విద్యార్థులు అవార్డుకు దరఖాస్తు చేసేలా చూడాలన్నారు.

విద్యార్థులను సొంతబిడ్డల్లా చూసుకోండి

ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాళ్లకు ఆర్జేడీ సూచన



ప్రిన్సిపాళ్లతో సమీక్షిస్తున్న ఆర్జేడీ ప్రతాపరెడ్డి

చిత్తూరు సిటీ: జిల్లాలోని ఆదర్శ పాఠశాలల్లో చదివే విద్యార్థులను సొంతబిడ్డల్లా చూసుకోవాలని విద్యాశాఖ ఆర్జేడీ ప్రతాపరెడ్డి సూచించారు. శుక్రవారం రాత్రి డీఈవో కార్యాలయంలో ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్‌తో కలిసి జిల్లాలోని ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో ఆయన సమావేశమయ్యారు. ఆదర్శ పాఠశాలలు మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. పోటీతత్వాన్ని పెంపొందించాలని ఆదేశించారు.

29 నుంచి పర్యావరణంపై పోటీలు

24 లోగా దరఖాస్తులివ్వాలి

తిరుపతి(తిలక్‌రోడ్): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని డిగ్రీ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తామని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ న్యూట్రిషన్ ప్రిన్సిపాల్ గిరిబాబు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో ఆయన శుక్రవారం మాట్లాడారు. ఈనెల 29న పర్యావరణంపై పోస్టర్ పెయింటింగ్, 30న పేపర్ ప్రజెంటేషన్, 31న క్విజ్, సెప్టెంబరు ఒకటిన ఫొటోగ్రఫీపై పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లోనే వారు గుర్తింపు కార్డులు విధిగా తీసుకురావాలన్నారు. మొదటి ముగ్గురు విజేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బహుమతులను ఇస్తామన్నారు. ఈనెల 24 లోగా దరఖాస్తు లివ్వాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ ఫోన్ నెం.9701343045, 9701343046ను సంప్రదించాలన్నారు. విలేకరుల సమావేశంలో శివరామకృష్ణ పాల్గొన్నారు.

సెక్టోరల్ అధికారుల పోస్టులకు 17లోగా దరఖాస్తులివ్వండి

చిత్తూరు సిటీ: సర్వశిక్షా అభియాన్‌లో ఖాళీగా ఉన్న సెక్టోరల్, అసిస్టెంట్ సెక్టోరల్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్ఎస్ఏ పీవో శామ్యూల్ తెలిపారు. సెక్టోరల్ పోస్టులకు గెజిటెడ్ హోదా కలిగిన హెచ్ఎంలు అర్హులన్నారు. అసిస్టెంట్ సెక్టోరల్ పోస్టులకు పీజీ మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, ఎంసీఏ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, డీసీఏ, పీజీడీసీఏ కోర్సు చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మండల విద్యాశాఖాధికారులను సంప్రదించి, ఈనెల 17లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

జగన్‌ను రాష్ట్రం నుంచి బహిష్కరించాలి

● తుడా ఛైర్మన్ నరసింహాయాదవ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నరసింహాయాదవ్

తిరుపతి నగరం: ముఖ్యమంత్రి చంద్రబాబుపై పదేపదే అనుచిత వ్యాఖ్య లు చేస్తున్న వైసీపీ అధినేత జగన్‌ను రాష్ట్ర బహిష్కరణ చేయాలని తుడా ఛైర్మన్ జి.నరసింహ యాదవ్ అన్నారు. నంద్యాలలో ఆ పార్టీ అభ్యర్థిని పోటీకి అనర్హుడిగా ప్రకటించాలన్నారు. తుడా కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఫ్యాక్షన్ మూలాల నుంచి బయటపడలేక ముఖ్యమంత్రి చంద్రబాబుపై పదేపదే అసభ్య పదజాలంతో తూలనాడుతున్నారని అన్నారు. వంశపారపర్యంగా ఆయనకు ఫ్యాక్షన్ భాష అబ్బిందని ఎద్దేవా చేశారు. జగన్‌కు మతి భ్రమించడం వల్లే ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చాలని, ఉరితీయాలని మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. జనం కోసం పనిచేస్తున్న సీఎం చంద్రబాబును విమర్శించే హక్కు, ధనం కోసం పనిచేస్తున్న జగన్‌కు లేదని నరసింహయాదవ్ అన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ లేఖలు..

తిరుపతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న తరుణంలో స్థానిక హోటళ్లు, లాడ్జిలు, మాల్స్, షాపులను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ చేసుకోవాలని తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ కోరారు. ఈమేరకు సంబంధిత సంఘాల ప్రతినిధులకు తుడా ఛైర్మన్ హోదాలో లేఖలు రాయనున్నట్టు తెలిపారు. స్వాతంత్ర్య వేడుకలను వీక్షించేందుకు వీలుగా నగరంలో ఎల్ఈడీ స్ర్కీన్లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు విజయలక్ష్మి, తుమ్మల గుణశేఖర్‌నాయుడు, మహేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షమొచ్చినా ఇబ్బంది లేదు

ప్రతిష్ఠాత్మకంగా స్వాతంత్ర్య దిన వేడుకలు

90శాతం పనుల పూర్తి ● కలెక్టర్ ప్రద్యుమ్న వెల్లడి

తిరుపతి (నేరవిభాగం): 'స్వాతంత్ర్య దిన వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా వేడుకలు సజావుగా జరిగి తీరుతాయి. దీనికి అన్ని జాగ్రత్తలూ చేపట్టాం. ఈ దిశగా అధికారులకు దిశానిర్దేశం చేశాం' అని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న పేర్కొన్నారు. స్వాతంత్ర్య దిన వేడుకలకు వేదికైన తిరుపతిలోని తారకరామా క్రీడా మైదానంలో ఏర్పాట్లను శుక్రవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు ప్రద్యుమ్న మాటల్లోనే..



స్టేడియంలో ఏర్పాట్లపై సబ్‌కలెక్టర్ నిషాంత్ కుమార్‌తో చర్చిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

వర్షం వస్తే.. మంచిదే

వర్షం వస్తే మంచిదే.. రానివ్వడి. వర్షం వచ్చినాకూడా వేడుకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాం. వీఐపీలకే కాకుండా సామాన్య ప్రజలకూ వర్షం సమస్య లేకుండా పక్కాగా పైకప్పుతో గ్యాలరీలు ఏర్పాటు చేశాం. మైదానంలో శకటాలు సజావుగా తిరిగేందుకు బీటీ రోడ్డు వేశాం. వర్షం వచ్చినాకూడా బురదమయం కాకుండా కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా మైదానంలో చిన్నపాటి వేదికను చెక్కలతో ఏర్పాటు చేయనున్నాం. అసలు మైదానం తడవకుండా టార్పాలిన్ పట్టలను కప్పి ఉంచేందుకు ఏర్పాట్లు చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు ఆదేశాలిచ్చాం.



మైదానంలో శకటాలు తిరిగేందుకు వీలుగా సిద్ధం చేసిన బీటీ రోడ్డు

పాస్‌లున్న వారికే అనుమతి



తారకరామా మైదానంలో 5,850 కుర్చీలు మాత్రమే వేసేందుకు అవకాశం ఉంది. అందువల్ల ప్రజలందరూ మైదానంలో కూర్చుని వేడుకలను చూసేందుకు వీలుకాదు. అందుకని తిరుపతిలోని మున్సిపల్ పార్కు, ఇందిరామైదానం, రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్లలో ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేయనున్నాం. వాటిద్వారా ప్రజలు ఉత్సవాలను తిలకించాలి. మైదానం సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కేవలం పాస్‌లున్నవారినే లోపలికి అనుమతిస్తాం. పాస్‌లు లేనివారు మైదానంలోకి రావడం అసాధ్యం. సామాన్య ప్రజ లకూ కొన్ని పాస్‌లు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. జనరల్ పాస్‌లను ఆన్‌లైన్‌ద్వారా ఇచ్చేందుకు అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

సంక్షేమ పథకాలపై శకటాలు



రాష్ట్ర ప్రభుత్వపు వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి 14 శాఖల ఆధ్వర్యంలో శకటాలను వేడుకల్లో ఏర్పాటు చేయనున్నాం. వేడుకల నిర్వహణకు 46 కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు సాగుతున్నాయి. నగరంలోని 10 విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులను వేడుకలకు అనుమతించాం. గ్యాలరీల్లో పారామెడికల్, స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలను వినియోగించుకోనున్నాం. మొత్తం నాలుగు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశాం. 15న వేడుకల అనంతరం అన్ని శకటాలతో తారకరామ స్టేడియం ఉంచి ఇందిరామైదానం వరకు ర్యాలీ ఉంటుంది. ప్రజలకోసం అక్కడ కొంతసేపు ప్రదర్శన నిర్వహించనున్నాం. వేడుకల విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.



ఉదయం.. వర్షంతో జలమయమైన తారకరామ క్రీడా మైదానం

వాన దేవుడి దోబూచులాట

స్వాతంత్ర్య దిన వేడుకలకు ఇబ్బందులు - అయినా, భయం లేదంటున్న అధికారులు



తిరుపతి (నేరవిభాగం): కాసేపు జోరువాన. ఆ తర్వాత ఎండ. ఇలా వరుణదేవుడు దోబూచులాడుతున్నాడు. దీని ప్రభావం స్వాతంత్ర్య దిన వేడుకలకు వేదికైన తిరుపతిలోని తారకరామ క్రీడా మైదానంలోని ఏర్పాట్లపై పడుతోంది. ఇప్పటికే 90శాతం పనులు పూర్తయిపోవడంతో ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు అంటున్నారు. శుక్రవారం ఉదయం వాన పడటంతో అన్ని పనులకూ కాసేపు ఆటంకం కలిగింది. మైదానంలో రెండో విడత కవాతు జరుగుతున్న సమయంలో.. 11 గంటలప్పుడు భారీ వర్షం ప్రారంభమైంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు వర్షం కురిసిది. దీంతో మధ్యలోనే కవాతు నిలిపేశారు. మైదానంలో సాధన చేసేందుకు సాంస్కృతిక బృందాలు చేరుకున్నా.. సాధనకూడా సాగలేదు. వారూ గ్యాలరీలకే పరిమితం కావాల్సి వచ్చింది. ఇక, మైదానంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులూ వర్షం వచ్చినంతసేపు ఆపేయాల్సి వచ్చింది. వర్షం సమయంలో అనంతపురం రేంజి డీఐజీ ప్రభాకరరావు, అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి మైదానంలో అధికారులతో సమాలోచనలు చేస్తున్నారు. వర్షం అంతకంతకూ పెద్దది కావడంతో అక్కడ్నుంచి వెళ్లిపోయారు. మిగతా అధికారులు కూడా గ్యాలరీల్లో మిన్నకుండి పోయారు.

జలమయమైన మైదానం

రెండు గంటలపాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి తారకరామా క్రీడామైదానం జలమయమైంది. అక్కడక్కడా నీళ్లు నిలబడ్డాయి. మరికొన్ని చోట్ల నేల బురదమయమై పోయింది. వర్షం తగ్గాక అభివృద్ధి పనులు యథావిధిగా ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం నుంచి ఎండ రావడంతో సాయంత్రం కవాతుకు అనుకూలంగా మారింది.



ఆకట్టుకున్న విన్యాసాలు

సాయంత్రం పోలీసులు నిర్వహించిన కవాతు, మోటార్ సైకిల్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దిన వేడుకల సమయం దగ్గర పడటంతో శుక్రవారం సాయంత్రం స్థానికులు మైదానానికి చేరుకున్నారు. ఆసక్తిగా మోటార్ సైకిల్ విన్యాసాలు, పోలీసు కవాతు తిలకించారు. అనేకమంది పెద్దలు తమ పిల్లలతో మైదానానికి తరలి వచ్చారు.

రాత్రికి రాత్రే బీటీ రోడ్డు

పలుసార్లు వర్షం కురుస్తుండటం, మైదానం జలమయం కావడంతో అధికారులు, కలెక్టర్ ప్రత్యామ్నాయం ఏం చేయాలా అని ఆలోచించారు. అంతే.. గురువారం రాత్రే మైదానంలో తారురోడ్డు వేసేశారు. శకటాలు తిరిగే మార్గంలో, సీఎం కూర్చునే వేదికకు ముందు భాగంలో బీటీ రోడ్డు వేశారు. ఈ రోడ్డుకు అవతలి వైపున శకట మార్గంలో కంకర పొడితో మార్గాన్ని రూపొందించారు. బీటీ రోడ్డు వేయడంవల్ల వర్షం పడినా సీఎం వేదిక ముందుభాగంలో బురద కాకుండా శకట గమనం సజావుగా సాగేందుకు అవకాశం ఏర్పడింది.



వర్షం సమయంలో డీఐజీ, ఎస్పీల సమాలోచనలు

సంగీత కళాశాలలో..

సాంస్కృతిక కళాబృందాలు రాత్రికి ఎస్వీ సంగీత కళాశాలలో సాధన చేశారు. యోగా, జెండాతో నృత్య రూపకం తదితరాలను ఇండోర్.. ఆరుబయట రిహార్సల్స్ చేశారు. ఈ కార్యక్రమాలను కలెక్టర్ ప్రద్యుమ్న, సబ్‌కలెక్టర్ నిషాంత్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కీర్తి తదితరులు వీక్షించారు.



వర్షం ఆగాక.. సీఎంకు గౌరవ వందనంపై మాక్‌డ్రిల్



ఎస్వీ సంగీత కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాల రిహార్సల్స్






శంఖుమిట్ట కాటేజీల వద్ద తడుస్తూ వెలుతున్న భక్తులు - శంఖుమిట్ట కాటేజీల వద్ద జోరుగా కురుస్తున్న వర్షం



వర్షంలో ఓ పోలీస్..



వర్షంలో భక్తుల పరుగులు



శ్రీవారి ఆలయం వద్ద జోరు వాన

తిరుమల కొండలో..

జోరు వానలో

తిరుమల పుణ్యక్షేత్రంలో శుక్రవారం జోరువాన కురిసింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో మూడు రోజుల నుంచి అప్పుడప్పుడూ వర్షం కురుస్తూనే ఉంది. శుక్రవారం మాత్రం వేకువ జాము నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా పడింది. దీంతో శ్రీవారి భక్తులు తీవ్ర అవస్థలు పడ్డారు. వరుస సెలవులు కావటంతో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. దర్శనానికి వెళ్లే భక్తులు, దర్శనం చేసుకుని బయటకు వచ్చిన భక్తులు వర్షంలో తడుస్తూ పరుగులు తీశారు. వర్షం కారణంగా సాయంత్రం ఆలయం ముందు నిర్వహించే సహస్రదీపాలంకరణ సేవను వైభవోత్సవ మండపంలో నిర్వహించారు. తిరుపతి నుంచి కాలినడకన బయలుదేరిన భక్తులు తడుస్తూనే తిరుమలకు చేరుకున్నారు. శ్రీవారి మెట్టు మార్గంలో కూడా ఇదే పరిస్థితి. తిరుమల లోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఘాట్‌రోడ్లలో వాహనదారులు యాథావిధిగానే అవస్థలు పడుతున్నారు.వర్షం కారణంగా జీఎన్సీ టోల్‌గేట్ వద్ద సెక్యూరిటీ సిబ్బంది వాహనదారులకు జాగ్రత్తలు చెప్పి పంపారు.ఘాట్‌రోడ్లలో పలుచోట్ల చెట్లకొమ్మలు విరిగిపడ్డాయి. వర్షం కారణంగా సాయంత్రం చలి తీవ్రత మరింత పెరగడంతో భక్తులు గదులకే పరిమితమయ్యారు. కొంతమంది చలిని తట్టుకోలేక దర్శనం అయిన వెంటనే తిరుగు ప్రయాణమయ్యారు. **- తిరుమల**

ప్రపంచ పోలీసు

టెన్నిస్ టోర్నమెంట్ ఫైనల్స్‌కు

ఇండియా టీం

చిత్తూరు టౌన్: అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో వారం రోజులుగా జరుగుతున్న ప్రపంచ పోలీసు టెన్నిస్ టోర్నమెంట్ ఫైనల్స్‌కు ఇండియా టీం చేరుకుంది. దేశం తరపున చిత్తూరు స్పెషల్‌బ్రాంచ్ డీఎస్పీ ఎన్.టి.వి.రామ్‌కుమార్, చండీఘర్ ఎస్పీ ఆశిష్‌కపూర్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాగా, సెమీస్‌లో వీరిద్దరు అమెరికా క్రీడాకారులు మోరింగ్లో, గ్రెడిటా జంటతో పోరాడి విజయం సాధించారు. శనివారం జరిగే ఫైనల్స్‌లో ఇండియా క్రీడాకారులు హాంకాంగ్ పోలీసు టీంతో తలపడనున్నారు.



ఫైనల్స్‌కు చేరుకున్న రామ్‌కుమార్, ఆశిష్‌కపూర్ (ఎరుపు రంగు టీషర్ట్స్)

ఐరాల మండలంలో భారీ వర్షం



ఐరాల వీధుల్లో కురుస్తున్న వర్షం

ఐరాల: ఐరాల మండలంలో శుక్రవారం భారీ వర్షం కురవడంతో చిరు వ్యాపారులు, కూలీలు ఇబ్బందిపడ్డారు. మండలకేంద్రంలో మురుగుకాలువలు పొంగిపొర్లడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. కాణిపాకంలో కురిసిన భారీ వర్షానికి భక్తులు పాట్లు పడ్డారు. స్వామి దర్శనానంతరం బస్టాండ్‌కు వెళ్లే సమయంలో కురవడంతో తలదాచుకోవడానికి దుకాణాల వద్దకు పరుగులు తీశారు. కాగా, ప్రస్తుత వర్షాలు వేరుశనగ పంటకు ప్రాణమిచ్చాయంటూ మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



జలమయమైన కాణిపాక ఆలయ ప్రాంతం

శ్రీవారికి కానుకగా కారు

● చెన్నై భక్తుడి వితరణ



ఆంధ్రజ్యోతి, తిరుమల: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి శుక్రవారం కానుకగా కారు అందింది. జీప్ కంపెనీకి చెందిన ఈ కారును చెన్నైకి చెందిన శరవణకుమార్ వితరణగా అందజేశారు. మూడు నెలల కిందట శ్రీవారి దర్శనానికి వచ్చిన ఆయన ఓ వాహనాన్ని విరాళంగా అందిస్తానని మొక్కుకున్నారు. ఈ క్రమంలో పుణెలో తయారైన కాంపస్ జీప్ కారును రూ.19.16 లక్షలకు కొనుగోలు చేశారు. దానిని గురువారం సాయంత్రం విజయవాడలో డెలివరీ అందుకున్నారు. అక్కడ్నుంచి రాత్రే తిరుమల చేరుకున్నారు. శుక్రవారం ఉదయం ఆలయం ముందు కారు ఉంచి శాస్త్రోక్తంగా పూజలు చేయించారు. అనంతరం ఆ కారు తాళాలు, రిజిస్ట్రేషన్ పత్రాలను శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో కోదండరామారావు, టీటీడీ రవాణా విభాగం డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌నాయుడికి అప్పగించారు. ఈ కారును తిరుమల రవాణా విభాగం వర్క్‌షాపుకు తరలించారు.

శాస్త్రోక్తంగా స్కంధుడి ధ్వజారోహణం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ధ్వజారోహణం కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం వద్ద ఈ వేడుక జరిగింది. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం వెండి అంబారీపై అధిష్టించి పురవీధుల్లో ఊరేగించారు. మంగళవాయిద్యాల మధ్య వెండిఅంబారీపై ఊరేగుతున్న శ్రీవల్లీ దేవసేన సమేత స్కంధునికి భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ గురవయ్యానాయుడు, ఈవో భ్రమరాంబ, సభ్యులు పీఎం చంద్ర, చెత్తమనాయుడు, కంద్రిగ ఉమ, సంబంధం గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.





భారీ వర్షం

పుత్తూరు: శుక్రవారం సాయంత్రం పుత్తూరులో భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో జనజీవనానికి తీవ్ర అంతరాయం కలిగింది. సాయంత్రం 4 గంటల నుంచి గంటపాటు కురిసిన వర్షంతో చిరు వ్యాపారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ వర్షంతో ఫ్లై ఓవర్‌బ్రిడ్జి సమీపంలోని పెట్రోల్ బంకులోకి వర్షపునీరు చొరబడింది.


డీకేటీ భూములను క్రమబద్ధీకరించుకోండి

పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీలో డీకేటీ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న తెల్ల రేషన్ కార్డుదారులు జీవో నెం.130 ప్రకారం ఉచితంగా క్రమబద్ధీకరించుకోవచ్చునని కమిషనర్ శ్రీహరిబాబు, తహసీల్దార్ రంగస్వామి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధి, గ్రామీణ ప్రాంతాల్లో వంద చదరపు అడుగుల లోపు విస్తీర్ణంలో ఇళ్లు నిర్మించుకున్న తెల్ల రేషన్ కార్డుదారులు మీసేవా ద్వారా క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2014 సంవత్సరానికి ముందు ఇళ్లు నిర్మించుకున్న వారికే వర్తిస్తుందని తెలిపారు. దరఖాస్తుకు మున్సిపాలిటీ పన్ను రసీదు, కరెంటు బిల్లుల జిరాక్సు కాపీలను జత చేయాలన్నారు. చెరువులు, గుంటల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి, రైల్వేస్థలాలు, హై టెన్షన్ విద్యుత్ లైన్ల కింద ఇళ్లు నిర్మించుకున్న వారికి, అభ్యంతరాలు, కోర్టు కేసులు ఉన్న స్థలాలకు క్రమబద్ధీకరణ వర్తించదని తెలిపారు. ఇంట్లో మహిళల పేరుతోనే క్రమబద్ధీకరించుకోవాలన్నారు. లేకపోతే ఇంటి యజమాని పేరుతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వంద పైనా 250 అడుగుల లోపు ఇళ్లు నిర్మించుకున్న వారు ఇంటి విలువలో 30 శాతం ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాల్సి ఉంటుందన్నారు. 120 రోజుల లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆర్డీవో ఛైర్మన్ గా ఏర్పడే కమిటీ ఈ దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు. అనంతరం రిజిస్ట్రేషన్ పట్టాలను అందిస్తామని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, వైస్ ఛైర్మన్ రత్నం బాస్కర్, కౌన్సిలర్లు రాజశేఖర్‌వర్మ, ఆనంద్, రత్నం, వెంకటేష్, మురగేశన్, గుణశేఖర్, మునిబాయి, ఏకుమల్లై, కోఆప్షన్ సభ్యులు హరి, ఖాజాపీర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

అంకాళమ్మ ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం



వడమాలపేట: వడమాలపేట పట్టణం లోని అంకాళమ్మ అమ్మవారి ఆలయంలో 8వ వార్షిక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారికి అభిషేకం నిర్వహించి విశేషంగా అలంకరించారు. అంతకుముందు గణపతి హోమం, కలశ స్థాపన, హోమం జరిగాయి. మహిళలు మధ్యాహ్నం పొంగళ్లు నైవేద్యం సమర్పించారు. రాత్రి 8గంటలకు శివానంద స్వామి ప్రవచనాలు చేశారు. అనంతరం ద్రౌపదీ వస్త్రాపహరణం నాటకాన్ని ప్రదర్శించారు. వార్షికోత్సవాల్లో భాగంగా ఈనెల 13న ఆదివారం సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం నిర్వహించనున్నారు.

ఉద్యానవన పంటల సాగుకు ప్రోత్సాహం : ఎంపీపీ

పుత్తూరు రూరల్: ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం భారీ ఎత్తున రాయితీలను అందిస్తోందని ఎంపీపీ మాధవయ్య చెప్పారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పుత్తూరు మండలంలో 338 ఎకరాల్లో బొప్పాయి, జామ, అరటి, పూలతోటలు, కూరగాయలు, సోయాబీన్ తదితర పంటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తుందని చెప్పారు. కూరగాయలు సాగుకు హెక్టారుకు రూ.20 వేలు, పూలతోటకు హెక్టారుకు రూ.16 వేలు, శాశ్వత పందిళ్లపై సాగుకు హెక్టారుకు రూ.2.5 లక్షలు ఫారంపాండ్‌కు రూ.75 వేలు వంతున రాయితీ అందిస్తుందని తెలిపారు. పందిళ్ల నిర్మాణానికి పది అడుగుల పొడవైన 180 కూసాలతోపాటూ 12 ఎంఎం గేజీ ఇనుపవలను ఏర్పాటు చేసుకునేందుకు రూ.లక్షను అందిస్తామని చెప్పారు. సమావేశంలో ఉద్యాన వన అధికారి హరికృష్ణారెడ్డి, ఏవోలు శ్రీనివాసులు, సురేఖ, రాఘవేంద్ర, హార్టికల్చర్ ఏవోలు పాల్గొన్నారు.

టీడీపీ అధ్యక్షుడిగా నాగరాజారెడ్డి



వెదురుకుప్పం: తెలుగుదేశం పార్టీ వెదురు కుప్పం మండల అధ్యక్షుడిగా ఎస్.నాగరాజారెడ్డి నియమితులయ్యారు. మండలంలోని టీఆర్‌పురానికి చెందిన ఎస్.నాగరాజారెడ్డిని పార్టీ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు పులివర్తినాని నియామకపత్రం అందించారు. అదే విధంగా పధానకార్యదర్శిగా నల్లవెంగనపల్లె దళితవాడకు చెందిన వెంకటేష్ నియమితులయ్యారు. అలాగే గంగాధరనెల్లూరు నియోజకవర్గంలోని పాలసముద్రం మండల అధ్యక్షుడిగా చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శిగా ఇ.షణ్ముగం, పెనుమూరు మండల అధ్యక్షుడిగా ఇ.మోహననాయుడు, ప్రధానకార్యదర్శిగా జి.షణ్ముగవర్మ నియమితులయ్యారు.

వాహనం సహా ఎర్రచందనం స్వాధీనం

పుత్తూరు: వాహనం సహా మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పుత్తూరు అటవీశాఖ అధికారులకు అందిన సమాచారం మేరకు గొల్లపల్లె చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తిరుపతి నుంచి చెన్నై వైపు వెళుతున్న వ్యాన్ ను ఆపారు. అది నిలపకుండా వెళ్లిపోవడంతో అటవీ సిబ్బంది వాహన్నాన్ని వెంబడించారు. పుత్తూరు బైపాస్ వద్ద వ్యాన్ ను వదిలి స్మగ్లర్లు పారిపోయినట్లు రేంజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. వాహనాన్ని తనిఖీ చేయగా సీటు కింద మూడు ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గుర్తించారు. సుమారు 90 కేజీల బరువు ఉన్న దుంగల సహా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో పుత్తూరు సెక్షన్ అధికారి గంగాధరం, బాషా, సిబ్బంది చెంగల్రాయులు తదితరులు ఉన్నారు.



దుంగలు, వాహనంతో పోలీసులు

వైభవంగా అర్జున తపస్సు



నారాయణవనం: మండల కేంద్రంలోని ద్రౌపదీదేవి సమేత ధర్మరాజుల స్వామి ఆలయ వార్షిక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జున తపస్సు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఉదయం పది గంటలకు అర్జున తపస్సు మొదలైంది. అర్జున వేషధారి తపస్సుమాను ఒక్కో మెట్టు ఎక్కుతూ పద్యాలు పాడుతూ పూలు, పండ్లు విసిరాడు. సాయంత్రం ఉత్తర గోగ్రహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాత్రి ద్రౌపదీదేవిని పట్టణంలో ఊరేగించారు.

మహిళల సహకారంతోనే బెల్టుషాపుల నివారణ



మాట్లాడుతున్న ఎస్ఐ రాజశేఖర్

పుత్తూరు రూరల్: బెల్టుషాపుల నిరోధానికి మహిళల సహకారం అవసరమని ఎక్సైజ్ ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పుత్తూరు మండల పొదుపు సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించిందన్నారు. దీంతో అక్రమంగా మద్యం విక్రయిస్తే నాన్ బెయిల్‌బుల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. బెల్టుషాపులు, అక్రమ మద్య విక్రయాలపై మహిళలు ఎక్సైజ్‌శాఖకు సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో ఏపీఎం మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవత ఎల్లమ్మ సేవలో ఎమ్మెల్యే ఆదిత్య



నారాయణవనం: నారాయణవనం గ్రామదేవత ఎల్లమ్మ సేవలో సత్యవేడు ఎమ్మెల్యే తలారి ఆదిత్య పాల్గొన్నారు. మండలంలోని తుంబూరు, దళితవాడ, నైనారుకండ్రిగ దళితవాడ, వెలుతురు కండ్రిగ గ్రామదేవత ఎల్లమ్మ జాతర తుంబూరులో జరిగింది. ఈ సందర్భంగా ఆదిత్య అమ్మవారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా, గృహ కల్పన, చంద్రన్న బీమా, వైద్య సేవ తదితర పథకాలను టీడీపీ ప్రభుత్వం అందిస్తోందన్నారు. నూతన పరిశ్రమలను జిల్లాలో ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో తుంబూరు ఎంపీటీసీ సభ్యురాలు మంగమ్మ, వైస్ సర్పంచ్ పురుషోత్తం, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫలితాల సాధనలో టీచర్ల కృషి అభినందనీయం



ఉపాధ్యాయులతో ప్రతాప్‌రాజు

పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ రాచపాళెం ఉన్నత పాఠశాలలో వంద శాతం ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని పుత్తూరు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, కౌన్సిలర్ ప్రతాప్‌రాజు చెప్పారు. శుక్రవారం రాచపాళెం ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు భాస్కర్‌రాజు, గజేంద్రబాబు, రవిశేఖర్‌రెడ్డి, వేలును ఆయన సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతిప్రసాద్, పద్మజ, వాణి, పుష్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఎన్టీఆర్ పక్కా గృహాలు: ఎంపీపీ



మాట్లాడుతున్న ఎంపీపీ జనార్దన రాజు

కార్వేటినగరం: అర్హులైన పేదలందరికీ ఎన్టీఆర్ పక్కా గృహాలు మంజూరు చేస్తామని కార్వేటినగరం ఎంపీపీ జనార్దన రాజు తెలిపారు. శుక్రవారం కార్వేటినగరం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అమరావతి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మండలంలో 400 ఎన్టీఆర్ పక్కా గృహాలు మంజూరు చేశామని.. వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. కాగా, కొమరగుంట వద్ద ఉన్న కాలనీకి ఎన్టీఆర్ కాలనీగా నామకరణం చేయాలని ఎంపీపీని కాలనీ వాసులు కోరారు. ఉపసర్పంచ్ నౌషద్, ఎంపీటీసీ సభ్యురాలు కర్పగం, హౌసింగ్ ఏఈ మనోహర్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో ఆదెమ్మ, కార్వేటినగరం పట్టణ టీడీపీ అధ్యక్షుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోండి

పుత్తూరు: ఇంజనీరింగ్ విద్యార్థులు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని దీంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని శ్రీ వెంకటపెరుమాళ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ చెప్పారు. శుక్రవారం ఎస్వీపీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై ఐబీహబ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సు రిసోర్స్‌పర్సన్లుగా ఐబీహబ్స్ చీఫ్ మేనేజర్ హరిహరన్, ప్రాజెక్టు మేనేజర్లు గౌతమ్, రాకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనాలసిస్ ఆగ్‌మెంటెడ్, వర్చువల్ రియాలటీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ రాఘరి బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ మధురాంతకం, ఎంబీఏ విభాగాధిపతి హరుణ్, ప్లేస్‌మెంట్ అధికారి నాగరాజారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అందరూ మొక్కలు నాటుదాం



శ్రీరంగరాజపురం: ప్రతి ఒక్కరు మొక్కనాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎస్ఆర్‌పురం ఎస్ఐ వాసంతి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎస్ఆర్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి పాఠశాలల ఆవరణలో మొక్కలు పరిరక్షించాలన్నారు.

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
మదనపల్లె జోన్
శనివారం 12, ఆగస్టు 2017

ఇళ్లలోకి ప్రవహిస్తున్న వర్షపునీరు



నిమ్మనపల్లె: మండలంలోని కందూరు రోడ్డు రహదారిపై వర్షపునీరు నిల్వ ఉండి ఇళ్లలోకి ప్రవహిస్తున్నాయి. రహదారిలో గుంత ఉండటంతో కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై నీరు నిల్వ ఉంటోంది. ఎక్కువ నీరు చేరితే ఇళ్ళలోకి వస్తోంది. అంతేకాకుండా మురుగునీటి కాలువలు కూడా లేవు.అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి



కూలీలకు గడ్డపారలు పంపిణీ చేస్తున్న అధికారులు

గుర్రంకొండ: గ్రామాల్లో కూలీలు ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చంద్రశేఖర్, జడ్పీటీసీ రెడ్డిరాజులు అన్నారు. ఏడాదిగా ఉపాధి హామీ పనులను చేస్తున్న కూలీలకు గడ్డపారలు, ప్లాస్టిక్ పట్టలు, ఫస్ట్‌ఎయిడ్ బాక్సులు వచ్చాయి. వీటిని శుక్రవారం కూలీలకు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా 726గడ్డపారలు, 216 ప్లాస్టిక్ పట్టలు, 500 ఫస్ట్‌ఎయిడ్ బాక్సులు వచ్చాయన్నారు. వీటిని గ్రామాల్లో పని చేస్తున్న కూలీల గ్రూపులకు పంపిణీ చేస్తామన్నారు. ఉపాధి కూలీలు పనులకు హాజరవుతూ వలసలు వెళ్లకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వెంకటశివ, ఏపీడీ రామచంద్రరాజు, ఏపీవో మురళీమోహాX , తదితరులు పాల్గొన్నారు.

పీటీఎం డీటీగా నరసింహులు

పెద్దతిప్పసముద్రం: పీటీఎం మండల నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా నరసింహులు నియమితులయ్యారు. గంగవరం మండలంలో పని చేస్తూ ఆయన పీటీఎంకు బదిలీపై వచ్చారు. ఇంతకుమునుపు ఇక్కడ డీటీగా ఉన్న భాస్కర్‌రెడ్డి రిటైర్ అయినప్పటి నుంచి పోస్టు ఖాళీగాఉండేది. శుక్రవారం పీటీఎంకు చేరుకుని నరసింహులు బాధ్యతలు చేపట్టారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

పెద్దమండ్యం: ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులు ఎంఈవో మనోహర్ పంపిణీ చేశారు. మండలంలోని 56ప్రభుత్వ పాఠశాలలో 3038మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతలు చొప్పున ఉచిత యూనిఫాం దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. గురువారం ఉదయం మండలంలోని మల్లయ్యగారిపల్లె, మండెం దళితవాడ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనంలో నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ సుల్తాX , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడల్లో

వాల్మీకిపురం విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన డిగ్రీ విద్యార్థులు

వాల్మీకిపురం: చిత్తూరు పీవీకేఎX ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన జిల్లా స్థాయి క్రీడల పోటీల్లో వాల్మీకిపురం ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి 8పతకాలు సాధించారు. షాట్‌పుట్‌లో అబ్దుల్‌హసీం మొదటి బహుమతి, స్నేహ ద్వితీయ బహుమతి సాధించారు. వందమీటర్ల పరుగు పందెంలో చంద్రానాయక్ ద్వితీయ బహుమతి, 1500 మీటర్ల పరుగు పందెంలో అబ్దుల్‌ఖదీర్ ద్వితీయ బహుమతి, ప్రవీణ్, తృతీయ బహుమతి సాధించారు. 800మీటర్ల పరుగు పందెంలో స్నేహ తృతీయ బహుమతి, లాంగ్‌జంప్‌లో షావుద్ తృతీయ బహుమతి, డిస్కస్‌త్రోలో రెడ్డితులసి తృతీయ బహుమతి సాధించారు. జిల్లా స్థాయి క్రీడల పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను శుక్రవారం ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ జోసఫ్, ఇX ఛార్జి పీడీ డాక్టర్ ఖాజావల్లి, అధ్యాపకులు అభినందించారు.

ప్రభుత్వ సంక్షేమపథకాలను

కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

కార్మికశాఖ సహాయ అధికారి చిన్నలాలప్ప



సమావేశంలో మాట్లాడుతున్న చిన్నలాలప్ప

మదనపల్లెటౌన్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కార్మికశాఖ సహాయ అధికారి చిన్నలాలప్ప పేర్కొన్నారు. స్థానిక సీఎస్ఐ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం మదనపల్లె పెయింటర్స్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవం పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులు రూ.110 చెల్లించి అన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం నుంచి గుర్తింపు కార్డు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఒకసారి జారీచేసిన గుర్తింపు కార్డు ఐదేళ్లపాటు చెల్లుబాటు అవుతుందన్నారు. ఈ ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలను కార్మికులు పొందవ చన్నారు. అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం తెలియని వారు కార్మికశాఖ కార్యాలయం, లేక కార్మికుల నివాస ప్రాంతాల్లోని డీఆర్‌డీఏ సిబ్బందిని కలసి దరఖాస్తులు అందజేయవచ్చన్నారు. మదనపల్లెలో ఇప్పటి వరకు 1200 మంది పెయింటర్స్‌గా ప్రభుత్వం నుంచి గుర్తింపు కార్డులు పొందినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు దొరస్వామినాయుడు, అధ్యక్షుడు అనంద్, మోహన్, మురళి, వెంకటరణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేకే టీడీపీపై విమర్శలు

తంబళ్లపల్లె: గత 40ఏళ్ల రాజకీయ చరిత్రలో తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపించని రాజకీయ నాయకులతో మమేకమై చౌకబారు విమర్శలు చేస్తున్న నాయకులకు ప్రజలే బుద్ధిచెబుతారని గ్రామకమిటీ అధ్యక్షుడు పీజే శివారెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు గత 40ఏళ్లలో జరగని అభివృద్ధి పనులు సీసీ రోడ్లు, పక్కాగృహాలు, పింఛన్లు ఎన్నడూ లేని విధంగా రూ.16కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే శంకర్‌కే దక్కిందన్నారు. పార్టీలు మార్చి చౌకబారు విమర్శలు చేస్తూ పార్టీ ఉనికిని కాపాడుకోవాలని కృషి చేస్తున్న ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డికి ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి పనుల్లో అందరికీ మేలు చేసిన ఘనత ఎమ్మెల్యే శంకర్‌కే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామచంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షుడు పీజే శివారెడ్డి, మల్లయ్యకొండ చైర్మX గంగులరెడ్డి, నాయకులు శంకర్‌రెడ్డి, రామలింగారెడ్డి, అమరనాథ్, శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మూడుచోట్ల రోడ్డు ప్రమాదాలు





లారీ చక్రాల కింద ద్విచక్రవాహనం ..పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

బి.కొత్తకోట: మండల కేంద్రంలో శుక్రవారం మూడుచోట్ల రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈసందర్భంగా ప్రభుత్వాసుపత్రి సమీపంలో నగరివంక వద్ద ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీకొంది. ఈప్రమాదంలో మండలంలోని ఆలేటిపల్లెకు చెందిన శ్రీనివాసులు(37)కు ఎడమకాలికి గాయాలయ్యాయి.

మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని 108సిబ్బంది మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పీటీఎం రోడ్డులో ఈద్గా దగ్గర లారీ వెనక్కు రావడంతో అక్కడే ఉన్న ద్విచక్రవాహనం పక్కకు వెళ్లే ప్రయత్నంలో రోడ్డుపై ఉన్న ద్విచక్రవాహనం లారీ చక్రాల కిందకు దూసుకెళ్లింది.

అదృష్టవశాత్తు వాహనదారుడు ద్విచక్రవాహనాన్ని వదిలి పక్కకు వెళ్లడంతో ప్రాణాపాయం తప్పింది. ద్విచక్రవాహనం పాక్షికంగా దెబ్బతింది. బైపాస్ రోడ్డులో ఓ కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈప్రమాదంలో ఎవరికీ ప్రమాదం జరగలేదు. అతికష్టం మీదుగా కారును రోడ్డుపైకి తెచ్చారు.

విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి



విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న మిట్స్ ప్రిన్సిపాల్

కురబలకోట: విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పిలుపునిచ్చారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐసీపీఈ ఆదేశాల మేరకు కళాశాలలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం లేని భారతదేశ నిర్మాణానికి పాటుపడాలన్నారు. అవినీతి రహిత దేశంగా తీర్చిదిద్దడానికి యువత కృషి చేయాలన్నారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు కష్టపడి పని చేసి, త్యాగాల ఫలితంగానే మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ప్రస్తుతం స్వేచ్ఛభారతదేశాన్ని మనందరం కలసికట్టుగా సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ హంపమ్మ, డీX రాంప్రసాద్‌రావు, సమీరాఖాX తదితరులు పాల్గొన్నారు.

నేడు కలిచెర్లలో

ఉరుసు ప్రారంభం

పెద్దమండ్యం: మండలంలోని కలిచెర్ల చెరువుబండ సమీపంలోని కెఎస్ఎస్‌వై యూసూఫుల్లా హుస్సేనీ దర్గా ఉరిసేషరీఫ్ ఈనెల 12 నుంచి 14వరకు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 12న గంధం, 13న ఉరుసేషరీఫ్, 14న సాయంత్రం తహలీల్‌కే ఫాతేహా జరగనున్నట్లు ఆస్తాన ఏ హైదరీయ చారిటబుల్ ట్రస్టు వారు పేర్కొన్నారు. ఉరుసేషరీఫ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

నాటు సారా స్వాధీనం

వాల్మీకిపురం: వాల్మీకిపురం ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ పరిధిలో శుక్రవారం ఎXఫోర్స్‌మెంటు అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటుసారా తరలిస్తున్న గుర్రంకొండ మండలం గామిరెడ్డిగారిపల్లెకు చెందిన చల్లా వెంకటలక్ష్మీ కోన క్రాస్ వద్ద పట్టుకుని ఆమె నుంచి 10లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. అలాగే కలకడ మండలం దిగువపాళ్యం గ్రామానికి చెందిన వై.బాబు దిగువపాళ్యం క్రాస్ వద్ద సారా తరలిస్తుండగా దాడి చేసి అతని నుంచి 20లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరి నిందితులను రిమాండ్‌కు పంపినట్లు సీఐ ధీరజ్ రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎXఫోర్స్‌మెంటు సీఐ నీలకంఠారెడ్డి, ఎస్ఐలు విజయకుమార్, చైతన్య, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో

రెవెన్యూ సిబ్బందిపై దౌర్జన్యం

కురబలకోట: మద్యం మత్తులో రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందిపై ఓ వ్యక్తి దౌర్జన్యానికి పాల్పడిన సంఘటన మండలంలోజరిగింది. వివరాలు...మట్లివారిపల్లెకు చెందిన వెంకటరమణారెడ్డి సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే గడువు పూర్తి కాకనే సమాచారం ఇవ్వాలని కోరాడు. దీంతో రెవెన్యూ సిబ్బంది గడువు అనంతరం దీనిపై వివరాలు ఇస్తామన్నారు. దీంతో కోపోద్రిక్తుడైన ఆయన మండల కార్యాలయంలో మహిళా ఉద్యోగిపై విరుచుకుపడ్డారు. అక్కడే ఉన్న మట్లివారిపల్లె వీఆర్వో ఎర్రప్ప కార్యాలయం నుంచి వెళ్లిపోవాలని కోరాడు. అనంతరం వీఆర్వో గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి ముదివేడుకు వెళ్లాడు. అక్కడికి వెళ్లి వీఆర్వోపై దుర్భాషలాడాడు. దీంతో రెవెన్యూ సిబ్బంది ముదివేడు ఎస్ఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు.

నేడు విద్యుX సరఫరాలో

అంతరాయం

బి.కొత్తకోట: మండల కేంద్రంలో శనివారం విద్యుX సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ట్రాXస్కో ఏఈ హరికుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషX లో నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. దీంతో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు విద్యుX అంతరాయం ఉంటుందన్నారు. దీంతో వినియోగదారులు సహకరించాలని కోరారు.

రాధారెడ్డికి కోలా ఆనంద్ పరామర్శ

శ్రీకాళహస్తి: పురపాలకసంఘ చైర్మన్ రాధారెడ్డిని శుక్రవారం ఆయన స్వగృహంలో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ కోలా ఆనంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ముక్కంటీశుని వేడుకుంటున్నట్లు ఆనంద్ ఈ సందర్భంగా చెప్పారు. ఈయన వెంట కోలా గోవర్ధన్ , ఆర్కాడు ముత్తు, పాండు తదితరులున్నారు.


రాధారెడ్డిని పరామర్శిస్తున్న కోలా ఆనంద్

చిన్నకనపర్తి ప్రాథమిక పాఠశాల మూత

తొట్టంబేడు: మండలంలోని చిన్నకనపర్తి పాఠశాలను అధికారులు మూసివేశారు. రేషనలైజేషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సంఖ్య ఐదుగురు ఉండటంతో ఈ పాఠశాల మూసివేశారు. అలాగే పొయ్యకొత్తూరు, గాంధీసెంటరు పాఠశాలలు కూడా విద్యార్థులు సంఖ్య తక్కువగా ఉండటంతో మొదట అధికారులు ఈ పాఠశాలలను కూడా మూసివేయాలనుకున్నారు. అయితే పొయ్యకొత్తూరు పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి పక్కనే ఉండటంతో విద్యార్థులు జాతీయ రహదారిపై నడుచుకుంటూ చిన్నసింగమాల పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందని ఈ పాఠశాలకు మినహాయింపు ఇచ్చారు. అలాగే గాంధీసెంటరు పాఠశాల ఎస్టీ హేబిటేషన్ కావడంతో ఈ పాఠశాలను కూడా మినహాయించారు. దీంతో ప్రాథమిక పాఠశాలల సంఖ్య 56 నుంచి 55కు తగ్గింది.

ఉపాధి పనులకు ఆధార్, బ్యాంకు ఖాతా తప్పనిసరి

ఏర్పేడు: జాతీయ ఉపాధి పథకం ద్వారా పనులు చేసే ఉపాధి కూలీలకు ఆధార్,బ్యాంకు ఖాతా నెంబర్లు తప్పనిసరిగా ఉండాలని ఏపీవో జ్యోతి పేర్కొన్నారు. మండలంలోని పాతవీరాపురం, మాధవమాల, కందాడ గ్రామాల్లో శుక్రవారం ఆమె ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీలో జరిగే అన్ని పనులకు ఆధార్, బ్యాంకు ఖాతా నెంబర్లు అనుసంధానం చేయాలన్నారు. మండలంలో చాలా గ్రామాల్లో ఇంకా బ్యాంకు ఖాతా నెంబర్లు లేనివారు ఉన్నారన్నారు. వారందరూ త్వరగా బ్యాంకు ఖాతా తెరచుకోవాలన్నారు. ఆధార్, బ్యాంకు ఖాతా నెంబర్లు కార్యాలయంలో ఇచ్చినపుడే బిల్లులు చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధి హామీ సూపర్‌వైజరు మోహన్ , కూలీలు పాల్గొన్నారు.


కూలీలతో మాట్లాడుతున్న జ్యోతి

జగన్ అనుచిత వ్యాఖ్యలు మానుకో !

తొట్టంబేడు: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై జగన్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి ఉమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ సంజాయషీ ఇచ్చుకుంటూనే తన దురుసుతనాన్ని కొనసాగిస్తున్న జగన్ మోహన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రతిష్టను పెంచేలా నిరంతరం శ్రమిస్తుంటే ఓర్వలేక ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సబబు కాదన్నారు. కోట్ల రూపాయలు అవినీతి సొమ్ము సంపాదించి కోర్టుకు తిరుగుతున్న జగన్ కు ముఖ్యమంత్రిని విమర్శించే అర్హత లేదన్నారు.

పాండూరు పంచాయతీలో చేతిబోర్లకు మరమ్మతులు

వరదయ్యపాళెం: మండలంలోని పాండూరు పంచాయితీ పరిధిలోని వేంకటేశ్వరకాలనీ, ముట్టంగి తిప్ప, వెంకటరెడ్డి కండ్రిగ దళితవాడల్లో గత కొంతకాలంగా పనిచేయని చేతిబోర్లకు శుక్రవారం అమ్మాభగవాన్ సేవా ట్రస్టు సభ్యులు దీపక్ దాసాజీ ఆధ్వర్యంలో ట్రస్టు సిబ్బంది మరమ్మత్తులను చేపట్టారు. ఈ సందర్భంగా దీపక్ దాసాజీ మాట్లాడుతూ గ్రామాల్లో కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలను తమ ట్రస్టు ద్వారా నిర్వహిస్తామన్నారు. తాగునీటి సమస్య తీరడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

పచ్చిరొట్ట ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

తొట్టంబేడు: మండలంలోని ఇలగనూరు గ్రామంలో శుక్రవారం వ్యవసాయధికారి మణి రైతులకు పచ్చిరొట్ట ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుల వాడకం వల్ల భూమికి అధిక పోషకాలు చేరుతాయన్నారు. మొక్కలకు నత్రజని అందడంతో పాటు సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుందన్నారు. అలాగే పచ్చిరొట్టల ఎరువులు వాడటం వలన పొలంలో ఉండే క్షారాన్ని తగ్గించవచ్చన్నారు. దీంతో పాటు తేమ శాతాన్ని పెంచవచ్చన్నారు. మండలంలో ఇప్పటి వరకు 50 క్వింటాళ్లు జనుము, 470 క్వింటాళ్లు జీలుగ, 30 క్వింటాళ్లు పెసర రైతులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఇకపై కూడా పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు కావాల్సిన వారు ఆధార్‌కార్డు జిరాక్సు తీసుకువచ్చి వ్యవసాయాధికారి కార్యాలయంలో పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మహేష్, ఎంపీఈవో జయమ్మ పాల్గొన్నారు.


పచ్చిరొట్ట సాగుచేసిన పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

పక్కా గృహాల మంజూరుపై హౌసింగ్ అధికారుల సర్వే

వరదయ్యపాళెం: మండలంలోని కాంభాకం గ్రామంలో శుక్రవారం హౌసింగ్ అధికారులు పక్కా గృహాలకు ఎంపికైన లబ్ధిదారుల వివరాలపై సర్వేలను చేపట్టారు. ఈ సందర్భంగా హౌసింగ్ డిఈ ధనంజేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2011లో మండల పరిధిలో 3350 మందిని గుర్తించి పక్కాగృహాలను మంజూరుకు ఎంపిక చేసిందని, అయితే ఇందిరమ్మ, ఎన్టీఆర్ గృహకల్ప పథకాల ద్వారా ఇప్పటివరకు ఇళ్లు మంజూరు కాని వారి జాబితాను సేకరించి అధికారులకు అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జయచంద్రరెడ్డి, ఎఈ భాషా తదితరులు పాల్గొన్నారు.


కాంభాకం గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న హౌసింగ్ అధికారులు

ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం


విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

శ్రీకాళహస్తి అర్బన్ : ఒకే టీకాతో రెండు వ్యాధులు దరి చేరకుండా చేసుకోవచ్చునని శ్రీవాణివిద్యామందిర్ పాఠశాల నిర్వాహకులు విద్యాసాగర్ అన్నారు. పట్టణంలోని కొత్తపేటలో ఉన్న వాణి విద్యామందిర్ పాఠశాలలో శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ మిజెల్స్, రుబెల్లా టీకా విశిష్టతను వివరించారు. అనంతరం వైద్యసిబ్బంది విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది విజయకుమారి, సుభాషిణి, ఆశా వర్కర్లు షాకీరాబేగం, మాలికా తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కూలీ మృతి

వరదయ్యపాళెం: ఇందిరానగర్ గిరిజనకాలనీకి చెందిన ఏకాంబరం(55) శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. ఇందిరానగర్ సమీపంలో భవన నిర్మాణానికి వెళ్లిన ఏకాంబరం గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

కార్యాలయానికి చేరిన చంద్రన్న బాట బోర్డులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో వాడవాడలా చంద్రన్న బాట ద్వారా వేసిన సిమెంట్ రోడ్లకు సంబంధించిన బోర్డులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంకు వచ్చాయి. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఏఈ సుదర్శనం మాట్లాడుతూ మండలంలో వాడవాడల చంద్రన్న బాటతో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందన్నారు. సిమెంట్ రోడ్డు వేసిన ప్రతి చోట అంచనా వ్యయంతో పాటుగా ఎన్ని మీటర్ల దూరం వేసింది కూడా ఈ బోర్డులో నమోదు చేయడం జరిగిందన్నారు.



కేవీబీపురంలో సత్తెమ్మగుడికి శంకుస్థాపన

కేవీబీపురం: కేవీబీపురంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సత్తెమ్మతల్లి గుడి నిర్మాణానికి శుక్రవారం గ్రామస్థులు శంకుస్థాపన చేశారు. గత కొంతకాలంగా ఈ గుడి నిర్మాణం వాయిదా పడుతూ వచ్చింది. కొంతమంది స్థలం ఆక్రమించుకోవడంతో స్థల సమస్య ఏర్పడింది. గ్రామస్థులు ఈ స్థలవివాదాన్ని పరిష్కరించారు. దీంతో శుక్రవారం శంకుస్థాపన జరిగింది.


సత్తెమ్మగుడి నిర్మాణానికి పూజలు చేస్తున్న దృశ్యం

మైనార్టీలపై చిన్నచూపు తగదు

వైసీపీ మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి సిరాజ్‌బాషా

శ్రీకాళహస్తి: మైనార్టీలపై పాలకులకు చిన్నచూపుతగదని వైసీపీ మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సిరాజ్‌బాషా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చాక మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని సిరాజ్‌బాషా చెప్పారు. భారత ఉపరాష్ట్రపతిగా పదవీవిరమణ చేస్తున్న సమయంలో హమీద్ అన్సారీ అన్న మాటలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం మైనార్టీలను అణగదొక్కడానికి ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మైనార్టీలకు సక్రమంగా అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వేచ్ఛగా మాట్లాడే హక్కు కూడా లేకుండా పోతోందన్నారు. మైనార్టీల హక్కుల సాధన కోసం అందరూ ఏకం కావాలని సిరాజ్‌బాషా పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలో వందలాది కుటుంబాలు బీడీలు చుట్టుకుని బతుకులు వెళ్లదీస్తున్నారని చెప్పారు. అలాంటి వారికి పక్కాగృహాలు కానీ, పింఛన్లు కానీ సక్రమంగా ఇవ్వడంలేదన్నారు. ప్రభుత్వం నుంచి వీరికి సహాయ సహకారాలు లేకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



పచ్చని చెట్లను పరిరక్షిద్దాం

కేవీబీపురం: పచ్చని చెట్లను పరిరక్షిద్దామని కేవీబీపురం ఎస్ఐ పరశురాముడు అన్నారు. కొండల్లో ఆదవరం గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. మన చుట్టు ఉన్న పచ్చని చెట్లను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అడవులను నరకడం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. దీని అతివృష్టి, అనావృష్టి ఏర్పడే ప్రమాదముందన్నారు. అదే చెట్లు పెంచితే వాతావరణ సమతుల్యత ఏర్పడి సకాలంలో వర్షాలు పడతాయన్నారు.

ఉచిత కంప్యూటర్, నర్సింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

శ్రీకాళహస్తి అర్బన్ : పట్టణంలోని నారదరపుష్కరణికి సమీపంలో ఉన్న మధూస్ మాస్టర్‌మైండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంప్యూటరు, నర్సింగ్ శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ నిర్వాహకుడు మధు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. త్వరలో ప్రారంభమయ్యే ఈ ఉచిత శిక్షణ కొరకు ఆసిక్తగలవారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరన్ని వివరాలకు 7288820837 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ

కేవీబీపురం: మండలంలోని రాయపేడు, కాట్రపల్లె, కళత్తూరు గ్రామాలలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పిళ్లారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఏర్పచుకుని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మీపతి, కళత్తూరు సర్పంచ్ రజిత, ప్రధానోపాధ్యాయురాళ్లు సుగంధి, లీలా, దొరస్వామి, సీఆర్పీ సూపర్, గవర్ల కృష్ణయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయమందిస్తున్న టీడీపీ నేతలు

టీడీపీ నేతల ఆర్థిక సాయం

కురబలకోట: మండలంలోని మట్లివారిపల్లె పంచాయతీ ఎర్రమద్దివారిపల్లె కాలనీకి చెందిన బాధిత కుటుంబానికి టీడీపీ మండలాధ్యక్షుడు పి.సురేంద్రయాదవ్, రుద్ర బాలకృష్ణలు రూ.8వేలు శుక్రవారం అందజేశారు. ఎర్రమద్దివారిపల్లె కాలనీకి చెందిన లక్ష్మీదేవి పొలంలో పాముకాటుకు గురై మృతి చెందింది. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సిద్ధారెడ్డి, చామంతిరెడ్డెప్ప, శివరామప్పనాయుడు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న యువకులు

మదనపల్లె అర్బన్: మదనపల్లె పట్టణానికి చెందిన యువసేన స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు బందెల గౌతమ్‌కుమార్ జన్మదినం సందర్భంగా శుక్రవారం సంస్థ సభ్యులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈక్రమంలో తొలుత ఎమర్జెన్సీవార్డు ఎదుట కేక్‌కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. అనంతరం రక్తనిధి కేంద్రంలో సుమారు 20మంది వరకు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పునీతX , సాయి, లోకేష్, రఘు, నాగేంద్ర, చంద్రశేఖర్, చెన్నకేశవ, తేజ, శంకర్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

నవగ్రహ మండపానికి
భూమిపూజ

మదనపల్లెటౌన్: శ్రీ యోగభోగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నవగ్రహ మండపానికి భూమిపూజ నిర్వహించారు. దేవాదాయ కమిషనర్ ఆదేశాల మేరకు ఆలయ ప్రాంగణం ఈశాన్యంలో నవగ్రహ మండపానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు విశ్వేశ్వరప్రసాద్ మాట్లాడుతూ ఆలయంలో వాస్తుప్రకారం నవగ్రహ మండపం నిర్మించాలని పలుమార్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి ఈశాన్యంలో మండప నిర్మాణానికి పనులు ప్రారంభించినట్లు చెప్పారు.

గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపిక

నిమ్మనపల్లె: మండలంలోని నిమ్మనపల్లె, వెంగంవారిపల్లె, రాచవేటివారిపల్లెలలో జరిగిన గ్రామసభల్లో శుక్రవారం పక్కా గృహాల లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ పారిజాత, ఎంపీడీవో గంగయ్య, హౌసింగ్ అధికారులు గ్రామసభలు నిర్వహించిన అర్హులైన వారి పేర్లను సభలోనే ప్రకటించారు. ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ గృహకల్ప కింద ప్రభుత్వం ఇంటి నిర్మాణాలను చేపడుతుందన్నారు. సమస్యలపై అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

సినిమా గైడ్
మదనపల్లె

ఏఎస్‌ఆర్	లై
ఎంఎస్‌ఆర్	జయ జానకి నాయక
సిద్ధార్థ	నక్షత్రం
మినీసిద్ధార్థ	వశం
శ్రీకృష్ణ	నిన్ను కోరి
సాయిచిత్ర	దర్శకుడు
రవి	జయ జానకి నాయక
సునిల్	ఫిదా

భవన నిర్మాణ కార్మికుల
సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

మదనపల్లెటౌన్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన నిధులను వారి సంక్షేమం కోసమే వినియోగించాలని ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక కార్మిక సంక్షేమశాఖ కార్యాలయం ముందు భవననిర్మాణ కార్మికులు, సీపీఐ నాయకులు శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం సీపీఐ చేసిన ఉద్యమాల ఫలితంగా 2007లో ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు నిధులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల కోసం ఈనిధులను మళ్లించడం దురదృష్టకరమన్నారు. ఉద్దానం కిడ్నిబాధితుల సహాయార్థం భవన నిర్మాణ కార్మికుల నిధులను ఖర్చుచేయడం సమంజసం కాదన్నారు. ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని చెప్పి ఇప్పుడు భవన నిర్మాణ కార్మికుల నిధులను పుష్కరాలు, చంద్రన్నబీమా, కిడ్నిబాధితులకు ఖర్చుచేస్తుండటం ద్వారా భవన కార్మికులకు అందాల్సిన సౌకర్యాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కార్మికశాఖ అధికారి చిన్నలాలప్పకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు సాంబశివ, క్రిష్ణప్ప, శ్రీరాములు, చంద్రశేఖర్, వేణుగోపాల్‌రెడ్డి, జి.రఘునాథ్, శత్రుఘ్న, వల్లీసాబ్, తంబయ్యశెట్టి, మంజునాథ్, మంగమ్మ, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

ప్రజాస్వామ్యం గురించి
విద్యార్థి దశలోనే తెలుసుకోవాలి

మున్సిపల్ చైర్మX శివప్రసాద్

మదనపల్లె రూరల్: ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు, పరిపాలన, నాయకత్వ లక్షణాలను విద్యార్థిదశ లోనే తెలుసుకోవాలని మున్సిపల్ చైర్మX కొడవలి శివప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక శ్రీచైతన్యటెక్నో హైస్కూల్లో శుక్రవారం ఎన్నికలు, వాటి ప్రమాణికాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన మున్సిపల్ చైర్మX మాట్లాడుతూ విద్యార్థిదశ నుంచే రాజకీయాలు గురించి తెలుసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరిలో నాయకత్వ లక్షణాలు వుంటాయని, సహచరులకు తోడ్పాటునిస్తూ, సహాయం చేస్తే వాటంతటే అవే బయటపడుతాయన్నారు. సమర్థమైన నాయకులతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం సాధారణ ఎన్నికల లాగే విద్యార్థుల మధ్య ఎన్నికలు నిర్వహించి స్కూల్‌పీపుల్ లీడర్‌ను ఎన్నుకున్నారు. గెలుపొందిన వారిని అభినందించి, బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషX కోఆర్డినేటర్ ప్రశాంతX , ప్రిన్సిపాల్ ఖాదర్‌వలి, ఏజీఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చైతన్యహైస్కూల్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మX శివప్రసాద్

అంబేడ్కర్‌ను అవమానించడమే..
బాస్ రాష్ట్ర కన్వీనర్ పీటీఎం శివప్రసాద్



మదనపల్లెటౌన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్‌కు నివాళులు అర్పించకపోవడం ఆయన్ను అవమానించినట్లేనని భారతీయ అంబేద్కర్‌సేన రాష్ట్ర కన్వీనర్ పీటీఎం శివప్రసాద్ వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ఢిల్లీలో మహాత్మాగాంధీ, దీనదయాల్, సర్దార్ వల్లబాయ్ పటేల్‌కు నివాళులు అర్పించిన వెంకయ్యనాయుడు రాజ్యాంగ నిర్మాతకు అంజలి ఘటించకుండా ప్రమాణస్వీకారత్సోవానికి వెళ్లడం అంబేద్కర్‌పై ఆయనకున్న ధృక్పథాన్ని తెలియజేస్తోందన్నారు. వెంకయ్యనాయుడు అనుసరించిన తీరు ప్రగతిశీల, ప్రజాస్వామ్య, అభ్యుదయ భావాలు కలిగిన భారతీయులుకు ఇది మిగుడుపటడం లేదన్నారు. రాజ్యాంగ నిర్మాణ పట్ల బీజేపీ వైఖరికి ఇదే నిదర్శనమన్నారు. రానున్న రోజుల్లోనూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నాశనం చేసేందుకు బీజేపీ పనిచేస్తోందని విమర్శించారు. సంపన్నులకు కొమ్ముకాసే మన ధర్మశాస్త్రాన్ని భారతీయులపై రుద్దేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, దీన్ని ప్రతి భారతీయుడు తిప్పికొట్టేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీచందు, సంపంగి, బయన్న, సూరి, మను, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులపై చిన్నచూపు వద్దు

వాల్మీకిపురం: గిరిజనులపై అధికారులకు చిన్నచూపు వద్దని గిరిజన సంఘ రాష్ట్ర నాయకుడు జీవీ రమణ పేర్కొన్నారు. శుక్రవారం వాల్మీకిపురంలో షికారీలతో కలసి విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 500 కుటుంబాలు గిరిజనులు ఉండగా కేవలం 3 యూనిట్లు మాత్రమే ఎస్టీ కార్పొరేషX రుణాలు మంజూరు చేసిందన్నారు. గతేడాది కూడా మూడు యూనిట్లు మంజూరు చేయగా ఇద్దరికి మాత్రమే రుణాలు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. 30మంది గిరిజనులు రుణాలకు దరఖాస్తు చేసుకుంటే మూడు యూనిట్లు మంజూరు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో షికారీలు శివకృష్ణ, సంపూర్ణ, రవి, షరీఫ్, కవిత, రమణ పాల్గొన్నారు.

గ్యాస్‌లారీని ఢీకొన్న ప్రైవేటు బస్సు
10మంది ప్రయాణికులకు తీవ్రగాయాలు



గ్యాస్‌లారీని ఢీకొట్టిన ప్రైవేటు బస్సు - గాయపడిన క్షతగాత్రులు

మదనపల్లె అర్బన్: ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి రోడ్డుపక్కన ఆగివున్న గ్యాస్‌లారీని ఢీకొంది. ఈప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 10మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈనేపథ్యంలో శుక్రవారం ఓ ప్రైవేటు బస్సు పుంగనూరు నుంచి మదనపల్లెకు ప్రయాణికులతో బయలుదేరింది. ఈక్రమంలో మార్గమధ్యలో మదనపల్లె మండలం జ్యూస్‌ఫ్యాక్టరీ వద్ద అదుపుతప్పి రోడ్డుపక్కన ఆగివున్న గ్యాస్‌లారీని వెనుక నుంచి వచ్చి ఢీకొంది. ఈప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న చౌడేపల్లె మండలం ఊలపాడుకు చెందిన నవీX (22), సునిత(22), కడప జిల్లా రాయ చోటికి చెందిన అమరావతి(37), మంజుల(50), గంగాదేవి(40), రామక్క(50), నీరుగట్టువారిపల్లెకు చెందిన గంగులమ్మ(65), సుజాతబాయి (20), రమణమ్మ(45), లక్ష్మిదేవి(36)లు తీవ్రంగా గాయపడ్డారు. అదేవిధంగా ఘటనలో బస్సు ముందుభాగం ధ్వంసమైంది. గమనించిన స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడి డాక్టర్లు, వైద్యసిబ్బంది క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించారు. ఈమేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

సేవతోనే విద్యార్థులకు గుర్తింపు



రక్తదానం చేస్తున్న బీటీ కళాశాల విద్యార్థులు

మదనపల్లె రూరల్: సామాజిక సేవా కార్యక్రమాలతోనే విద్యార్థులకు గుర్తింపు, సంతృప్తి లభిస్తుందని బీటీ కళాశాల ఎస్‌ఎఫ్‌సీ ప్రిన్సిపాల్ మల్లికార్జున పేర్కొన్నారు. బీటీ కళాశాలలో శుక్రవారం ఎX సీసీ, ఎX ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తసేకరణ వాహనంలో 30 మంది విద్యార్థులు 30 యూనిట్ల రక్తం అందజేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానంతో విద్యార్థులు మరో 30మందికి ప్రాణదానం చేసినట్లైందన్నారు. వీరిని ఆదర్శంగా చేసుకుని మిగిలిన విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్‌సీసీ అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి, ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజశేఖర్, బ్లడ్‌బ్యాంకు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరేసుకుని కాంట్రాక్టరు ఆత్మహత్య



మృతి చెందిన హర్షవర్ధX

మదనపల్లె అర్బన్: కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి లాడ్జిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈసంఘటన శుక్రవారం మదనపల్లెలో ఆలస్యంగా వెలుగు చూసింది. పట్టణంలోని బర్మావీధికి చెందిన ఎద్దుల రంగారెడ్డి కుమారుడు వై.హర్షవర్ధX రెడ్డి(30)బీటెక్ చదువుకుని కాంట్రాక్ట్ పనులు చేస్తుండేవాడు. 7వతేదీన బెంగళూరు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి కదిరిరోడ్డులోని ఓ లాడ్జిలో గది అద్దెకు తీసుకున్నాడు. కాగా గురువారం రాత్రి గది తలుపుకు గడియ పెట్టుకుని ఫ్యానుకు వైట్‌క్లాతX తో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈక్రమంలో శుక్రవారం ఉదయం ఎంతసేపటికీ అతడు తలుపు తెరవకపోవడంతో లాడ్జి సిబ్బందికి అనుమానం వచ్చి కిటికీలో చూడగా, హర్షవర్ధX రెడ్డి ఫ్యానుకు వేళాడుతూ శవమై కన్పించాడు. దీంతో వెంటనే వారు టూటౌX పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ గంగిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వీఆర్వో సమక్షంలో తలుపు గడియ తొలగించి లోనికెళ్లారు. అనంతరం మృతదేహాన్ని కిందకు దింపి పరిశీలించారు. ఇందులోభాగంగా గదిలోని సెల్‌ఫోX ఆధారంగా మృతుడి పేరు, చిరునామా కనుగొని బాధిత కుటుంబీకులకు సమాచారం అందించారు. హర్షవర్ధX రెడ్డి తల్లిదండ్రులు, బంధువులు లాడ్జి వద్దకు చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఒక్కగానొక కుమారుడి మృతితో బాధిత తల్లిదండ్రులు విషాదంలో మునిగిపోయారు.కుటుంబ కలహాల కారణంగానే హర్షవర్ధX రెడ్డి ఆత్మహత్య చేసుకున్నట్లు అతని బంధువులు పోలీసులకు చెప్పారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసుదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ముక్కంటి సేవలో దివ్యదర్శనం భక్తులు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని శుక్రవారం కృష్ణా జిల్లాకు చెందిన దివ్యదర్శనం భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సుదర్శన్ రెడ్డి, వెంకటముని తదితరులు పాల్గొన్నారు.



మనిషికి సేవాగుణం అవసరం

- విద్యాస్వరూపానందగిరిస్వామి



విద్యార్థులకు విద్యాసామాగ్రి అందిస్తున్న విద్యాస్వరూపానందగిరిస్వామి

శ్రీకాళహస్తి: సమాజంలో మనిషికి సేవాగుణం అవసరమని శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరిస్వామి అన్నారు. టీడీపీ నేత గరికపాటి రామచంద్రయ్య ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని భరద్వాజ తీర్థంలో గల పురపాలక సంఘ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోటుపుస్తకాలు, పలకలు, పెన్నులు, బలపాలు వంటి విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విద్యాస్వరూపానందగిరిస్వామి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరులకు సేవ చేసినపుడే మానవజన్మకు సార్థకత ఉంటుందన్నారు. రామచంద్రయ్య కుమారులు ఇలాంటి సేవాగుణం కలిగి ఉండటం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో గరికపాటి సుధాకర్, రమేష్‌బాబు, చంద్రశేఖర్, ఢిల్లీకుమార్, ఏకాంబరం, స్వయంభుస్వామి, వాసు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా గంధోత్సవం

శ్రీకాళహస్తి: పట్టణంలోని దర్గామిట్టలో వెలసిన జులేషా పీర్ దర్గాలో శుక్రవారం గంధోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మేళతాళాలు, నౌరంగ్ బాజాలతో, ఫకీర్ల జరుబ్బులతో అల్లా వారి గంధం పురవీధుల్లో మెరవణి చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు అల్లాను దర్శించుకున్నారు. కాగా గురువారం రాత్రి జెండా ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కులమతాలకు అతీతంగా అందరూ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుసు నిర్వాహకులు దర్గా పెద్దలు సయ్యద్ అహమద్ బిష్టియల్ ఖాదరి, సయ్యద్, నషీన్, జమ్మద్ బాదుషా, నాగేశ్వరరావు, మోహన్ బార్గవ్, రాజేశ్వరరావు, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



ఉరుసు ఉత్సవం సందర్భంగా ఊరేగింపుగా వెళుతున్న దృశ్యం

విద్యార్థులకు ఉన్నత లక్ష్యం అవసరం : బొజ్జల బృందమ్మ

శ్రీకాళహస్తి: విద్యార్థులకు లక్ష్యం అవసరమని శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ చెప్పారు. గోపాలకృష్ణారెడ్డి మనుమరాలు సమిక జన్మదినం పురస్కరించుకుని శుక్రవారం అల్లిమడుగు పురపాలకసంఘ పాఠశాల విద్యార్థులకు వాటర్‌బాటిళ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బృందమ్మ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉన్నత ఆశయాన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు పోవాలన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు. కార్యక్రమంలో రుషిత, చక్రాల ఉష, కౌన్సిలరు అనిత పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న బృందమ్మ

శ్రీకాళహస్తిలో సినిమాలు...

సాయిరాం	:	లై
బలరాం	:	గౌతమ్‌నందా
శ్రీనివాస	:	ఫిదా
విజయలక్ష్మి	:	నేనే రాజు నేనే మంత్రి
ఆర్.ఆర్	:	డర్టీగేమ్
రామచంద్ర	:	జయ జానకి నాయక

అంగన్ వాడీలు నిబద్ధతతో పనిచేయాలి : బొజ్జల

శ్రీకాళహస్తి రూరల్: అంగన్ వాడీలు నిబద్ధతతో పనిచేయాలని ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అన్నారు. మండల కార్యాలయం నందు శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో ఎంపికైన ముగ్గురు అంగన్ వాడీలు, ముగ్గురు మినీఅంగన్ వాడీలు, 15 మంది సహాయకులకు కొత్తగా నియమితులైన అంగన్ వాడీ సిబ్బందికి ఆయన నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. చిన్నారులు, బాలింతలు, గర్భవతులకు పౌష్టికాహారం అందేలా చూడాల్సిన బాధ్యత అంగన్ వాడీ సిబ్బందిదేనన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ ఛైర్మన్ చెంచయ్యనాయుడు, ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ చెంగయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు కామేష్‌యాదవ్, సీడీపీవో వింధ్యావళి, సూపరింటెండెంట్ మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

శ్రీకాళహస్తి: యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని శ్రీకాళహస్తి పట్టణంలో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వీరయ్య అన్నారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ ఎస్ఎస్, ఎన్ సీసీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజనోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వీరయ్య మాట్లాడుతూ ప్రతియేటా ఆగస్టు 12వ తేదీన అంతర్జాతీయ యువజనోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి ఆదేశించిందన్నారు. ఐక్యరాజ్యసమితి ఆదేశాల మేరకు యువజనోత్సవం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆధునిక సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ముఖ్యంగా సాంకేతికరంగం ఊహించని విధంగా ముందుకు వెళుతోందని చెప్పారు. అందుకు అనుగుణంగా యువత కూడా తమ నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజం మంచి దిశలో నడవాలంటే యువత సన్మార్గంలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఒక దేశభవిష్యత్తు ముఖ్యంగా యువత చేతుల్లో ఉంటుందనే విషయాన్ని విస్మరించకూడదని వీరయ్య గుర్తు చేశారు. అనంతరం ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బాబూరావు మాట్లాడుతూ యువత క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరుకున్నారు. యువత పెడదోవ పడితే సమాజం చెడిపోతుందన్నారు. పరిశోధనలవైపు యువత దృష్టి కేంద్రీకరించాలని విజ్ఞప్తి చేశారు. మంచి ఆవిష్కరణలు జరిగితే ఆ దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. తద్వారా ఆ దేశ ప్రజలు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే అవకాశం ఉందని బాబూరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శివప్రసాద్, చంద్రశేఖర్, శ్యాంసన్ రాజు, నరసింహవర్మ, విజయభాస్కర్, శ్రీరాములు, సుధాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ ఎస్ఎస్ అధికారి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

శ్రీకాళహస్తి: పురపాలకసంఘ కార్యాలయంలో ఈ నెల 15వ తేదీ నిర్వహించనున్న 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఇన్ ఛార్జి కమిషనరు రవీంద్రరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పురపాలకసంఘ కార్యాలయ ఆవరణంలో మంగళవారం ఉదయం 8 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. కౌన్సిలర్లందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

తలారివెట్టులో భూముల సర్వే



భూముల వివరాలను రైతులకు తెలియజేస్తున్న తహసీల్దార్

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని తలారివెట్టు గ్రామంలో భూములపై సర్వేను శుక్రవారం రెవెన్యూ అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జయచంద్ర మాట్లాడుతూ ప్రజల ముంగిట రెవెన్యూ శాఖ కార్యక్రమం ద్వారా రెండో రోజున గ్రామంలోని పట్టా భూములు, ప్రభుత్వ భూములను సర్వే నంబరు వారిగా సర్వే చేయడం జరుగుతుందన్నారు, ఈ సర్వే ద్వారా సాగులో ఎవరు ఉన్నారో తెలుసుకుంటున్నారు. అనంతరం గ్రామ సభ ద్వారా భూముల వివరాలను రైతులకు తెలియడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అశోక్, సర్వేయరు సుబ్రమణ్యంరెడ్డి, వీర్వోలు వెంకటేశ్వర్లు, రంగయ్య, రైతులు పాల్గొన్నారు.

రాజీవ్‌నగర్‌లో తాగునీటి సమస్య పరిష్కరించండి



శ్రీకాళహస్తి: పట్టణ శివారులోని రాజీవ్‌నగర్‌లో తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం పురపాలకసంఘ మేనేజరు నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. రాజీవ్‌నగర్‌లో సుమారు 15 రోజులుగా తాగునీరు లేకపోవడంతో తీవ్రఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఇక్కడ ఉన్న చేతి పంపులు కూడా పనిచేయకపోవడంతో తాగునీటి కోసం చాలాకష్టాలు పడాల్సి వస్తోందన్నారు. అధికారులు ఇకనైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య, వీసీ వెంకటయ్య, అలూరయ్య పాల్గొన్నారు.

వైభవంగా నీలకంఠేశ్వరుని ధ్వజావరోహణం



ధ్వజావరోహణం చేస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఊరందూరులో వెలసిన అన్నపూర్ణదేవి సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధ్వజావరోహణం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకలు తిలకించడానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హరనాథరెడ్డి, ఆలయ ఉద్యోగులు, పురోహితులు పాల్గొన్నారు.

16 నుంచి గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

శ్రీకాళహస్తి అర్బన్: కేంద్ర 7వ వేతన విధానానికి వ్యతిరేకంగా ఈ నెల 16 నుంచి నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు ఆల్ ఇండియా గ్రామీణ డక్ సేవక్ యూనియన్ శ్రీకాళహస్తి కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని ప్రధాన పోస్టల్ కార్యాలయంలో శుక్రవారం తపాలా కార్మికుల సమస్యలపై విలేఖరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రామీణ తపాలా ఉద్యోగులు వేతనసవరణకై 10 నెలల నుంచి పోరాటాలు చేస్తున్నామన్నారు. కమలేష్ కమిటీ సిఫార్సులు అమలు చేయకపోతే 16 నుంచి దేశవ్యాప్తంగా 1.35 లక్షల బ్రాంచి పోస్టాఫీసులు మూతవేసి సమ్మెను సాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మునికృష్ణయ్య, జయరామయ్య, చిరంజీవులు, సంజీవరెడ్డి, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యకు ముక్కంటి ప్రసాదాలు

శ్రీకాళహస్తి: భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు శుక్రవారం శాప్ మాజీ ఛైర్మన్ పీఆర్ మోహన్ ముక్కంటి ప్రసాదాలు అందజేశారు. వెంకయ్యనాయుడు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా పీఆర్ మోహన్ న్యూఢిల్లీకి వెళ్లారు. అక్కడ వెంకయ్యనాయుడును ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి విద్యుత్ శాఖ డివిజన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ డివిజనల్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రావు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా ఈ సరఫరా ఆపేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఇందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆడికృత్తిక ఉత్సవాలకు అంకురారోపణ

సోమల: స్థానిక బంగారు తిరుత్తణి కొండపై ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం అంకురారోపణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేసి అర్చకుల మంత్రాల మధ్య పూజలు జరిపారు. శనివారం కుమారస్వామిని పుష్పపల్లకిలో అలంకరించి సోమల పురవీధుల్లో ఊరేగించి ఆలయంలో ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రఘుపతి, పద్మావతమ్మ, పూల రామానుజయ, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెలుగు మహిళలకు విత్తనగొర్రుల పంపిణీ



గొర్రులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కళావతమ్మ

సోమల: మండలంలోని 8గ్రామ సమాఖ్యలకు ట్రాక్టర్లతో విత్తనాలు వేసే గొర్రులను శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక స్త్రీ శక్తి భవన ఆవరణలో కార్యక్రమంలో ఎంపీపీ కళావతమ్మ మాట్లాడుతూ రైతులు విత్తన సమయంలో కూలీల ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రభుత్వం గ్రామ సమాఖ్యలకు విత్తగొర్రులు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రమేశ్, ఏవో షణ్ముగం, ఏఈవోలు హర్షవర్ధన్, ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్ల సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రామచంద్రారెడ్డి

పుంగనూరు రూరల్: గ్రామాల్లో ఎన్‌సీసీ క్యాడెట్లు చేస్తున్న సేవలు అభినందనీయమని వైస్ ఎంపీపీ రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని మంగళంలో వారం రోజుల పాటు శుభారాం డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రామంలో కాల్వలు శుభ్రపరచడం, గుంతలుపడ్డ రోడ్లకు మట్టి వేయడం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామానికి వెళ్లే రోడ్డుకిరువైపులా మొక్కలు నాటినట్లు తెలిపారు. ఎన్‌సీసీ ప్రోగ్రాం అధికారి రాఘవరెడ్డి, సర్పంచ్ శంకరమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలి

పుంగనూరు రూరల్: బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవిని బీసీలకే కేటాయించాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం పుంగనూరు ఇందిరా సర్కిల్‌లోని పూలే విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడే భూస్వాములకు చైర్మన్ పదవి ఇవ్వడానికి స్థానిక టీడీపీ నాయకులు అవకాశం కల్పిస్తున్నారని మండిపడ్డారు. బీసీ కులస్థులను రాజకీయంగా దెబ్బతీయాలని కొన్నిశక్తులు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. బోయకొండ కమిటీ చైర్మన్ నియామకాన్ని రెండు సార్లు హైకోర్టు రద్దు చేసినా వారికి బుద్ధిరాలేదన్నారు. కార్యక్రమంలో గంపల గంగరాజు, సజ్జాద్, నారాయణ, మొగిలప్ప, వెంకటరమణ, పార్థసారధి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

పుంగనూరు: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు అధికంగా ఉన్నాయని అధికారులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ కెఎల్.వర్మ సూచించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాగునీటి పైపులైన్లు మరమ్మతులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటిని క్లోరినేషన్ చేయించిన తర్వాతనే ట్యాంకుల నుంచి విడుదల చేయాలన్నారు. పట్టణంలో తాగునీరు సరఫరా చేస్తున్న ప్రైవేటు ట్యాంకులు, వాటర్‌ప్లాంట్లను తనిఖీ చేయాల్సిన బాధ్యత శానిటరీ, డీఈ, ఏఈలపై ఉందన్నారు. హోటళ్లు, కల్యాణ మండపాలు, మద్యం దుకాణాలు వద్ద వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. ఎక్కడైనా వ్యాధులు ప్రబలితే సంబంధిత వార్డు ప్రత్యేకాధికారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్లాస్టిక్ వస్తువులు దొరికితే జరిమానా విధించడంతో పాటు



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ వర్మ

వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్లల్లో ఏర్పాటు చేసుకున్న తాగునీటి సంపులకు మోటార్లు అమర్చినట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఆ ప్రాంతంలో ఉన్న ఫిట్టర్‌లు గుర్తించి తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ నెల 15న నిర్వహించే గణతంత్ర వేడుకలను వైభవంగా జరపాలన్నారు. సమావేశంలో డీఈ విజయకుమార్, ఏఈ కృష్ణకుమార్, మేనేజర్ కృష్ణారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేంద్రబాబు, ఆర్వో రంగనాథం, ఆర్‌ఐ సబ్దర్‌హుసేన్, సబ్దర్ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం... శ్రీనివాసుడి కల్యాణం

సోమల: మండలంలోని ఇరికిపెంటలో టీటీడీ శ్రీనివాస కల్యాణ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీవారి కల్యాణం శుక్రవారం కమనీయంగా నిర్వహించారు. టీటీడీ ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణోత్సవాలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఇరికిపెంటలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కల్యాణ మండపానికి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ మూర్తులను మండపానికి తీసుకొచ్చి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా జరిపారు. శ్రీవారి కల్యాణాన్ని కళ్లారా చూసిన భక్తజనం తన్మయంతో మురిసిపోయారు. అనంతరం టీటీడీ వారు తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో



శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

టీటీడీ ఓఎస్‌డీ సుబ్బరాయుడు, జేఈ బాలకృష్ణారెడ్డి, వై.మధుసూదననాయుడు, శ్రీనివాసులునాయుడు, కోటీశ్వరరావు, యధుశేఖర్‌నాయుడు, సాంబయ్య, ఉమాపతి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే రైతు సదస్సులు

పుంగనూరు రూరల్: రైతుల సమస్యల పరిష్కారానికే సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మునిరాజ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదుం మండలాల తహజీల్దార్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే రైతు సదస్సుల్లో వచ్చే వినతులను స్వీకరించడంతో పాటు చిన్నచిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొంతమంది భూములు కొనుగోలు చేసి అగ్రిమెంట్లు రాసుకుని, రిజిష్టర్ చేసుకోకుండా ఉండటంలో భూ యజమాని మరో రైతుకు విక్రయించడం జరుగుతున్నట్లు అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని, భూములు కొనుగోలు చేసిన రైతులు వెంటనే రిజిష్టర్ చేయించుకోవాలని సూచించారు. అనుభవంలో ఉన్న భూములకు పేర్లు మార్పు



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మునిరాజ

చేసుకోవడానికి ప్రభుత్వం రైతు సదస్సుల ద్వారా అవకాశం కల్పించిందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో చౌడేపల్లె తహసీల్దార్ భాగ్యలత, పుంగనూరు ఆర్‌ఐ రామ్‌ప్రసాద్, సోమల ఆర్‌ఐ బాబ్జి, సదుం ఆర్‌ఐ సత్యనారాయణ, సర్వేయర్లు రవి, శ్రీనివాసులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

గ్రామసభలకు విశేష స్పందన

రామసముద్రం/సోమల/పుంగనూరు రూరల్: పక్కా గృహాల మంజూరు కోసం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలకు విశేష స్పందన లభిస్తోంది. రామసముద్రం మండలం ఆర్.నడింపల్లెలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో 225 వినతులు వచ్చినట్లు ఎంపీడీవో వెంకటసిద్దయ్య తెలిపారు. సర్పంచ్ వెంకటప్ప, హౌసింగ్ ఏఈ సుబ్బరాయుడు, కార్యదర్శి పుష్పావతి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ● సోమల గ్రామసభలో ఎన్టీఆర్ గృహకల్ప ద్వారా ఇళ్ల మంజూరుచేసిన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. స్థానిక టీటీడీ కల్యాణ మండపం వద్ద ప్రభుత్వం ఇళ్లస్థలాలకు కొనుగోలు చేసిన భూముల్లో పట్టాలు మంజూరు చేయాలన్నారు. తహసీల్దార్ వెంకటస్వామి, హౌసింగ్ ఏఈ శ్రీరాములు, సర్పంచ్ శ్రీరాములు, కార్యదర్శి శ్రీధరరావు పాల్గొన్నారు.● పుంగనూరు మండలం బీమగానిపల్లె పంచాయతీ కార్యాలయంలో గృహాల



రామసముద్రం మండలం నడింపల్లె గ్రామసభకు హాజరైన జనం

కోసం వినతులు స్వీకరించినట్లు హౌసింగ్ ఏఈ ఓబుల్‌రెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంకు ఖాతాల జిరాక్స్ కాపీలను అందజేయాలన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు సదుంలో కంటి వైద్యశిబిరం

సదుం: చెన్నై తులసీట్రస్ట్ సౌజన్యంతో సదుం పంచాయతీ కార్యాలయంలో శనివారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచ్ సయ్యద్‌బాషా తెలిపారు. శిబిరంలో పాల్గొన్న వారికి ప్రాథమిక కంటి పరీక్షలు నిర్వహించి కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించి ఉచిత రవాణా, భోజన సదుపాయంతో తిరుపతిలోని శ్రీనివాస శంకర నేత్రాలయంలో ఆపరేషన్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వృత్తివిద్య కోర్సుల్లో శిక్షణకు 15 మంది ఎంపిక

పుంగనూరు రూరల్: వృత్తివిద్య కోర్సుల్లో శిక్షణకు 15 మంది ఎంపికైనట్లు ఏపీఎం హరికృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో జరిగిన ఇంటర్వ్యూలకు 20 మంది హాజరుకాగా 15 మందిని ఎంపిక చేసి మదనపల్లె గోకుల్‌దాస్ గార్మెంట్స్‌కు పంపినట్లు తెలిపారు. టైలరింగ్‌లో శిక్షణ పొందడానికి వెళ్లే యువతులకు నెలకు రూ.5200, టైలరింగ్‌లో అనుభవం ఉన్న మహిళలకు రూ.6వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. టైలరింగ్‌లో శిక్షణ పొందడానికి ఈ నెల 21వ తేదీ వరకు గడువుందని ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఆర్ మేనేజర్ జయప్రసాద్, ఏపీఎం అరుణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సదుంలో భారీ వర్షం



బోనమందచెరువుకట్ట తెగిపోయిన దృశ్యం

సదుం: వరుణ దేవుడు కరుణ కోసం నిరీక్షిస్తున్న మండల రైతుల ఆశలీరా శుక్రవారం కుండపోత వర్షం కురిసింది. సాయంత్రం 4నుంచి 6 గంటల వరకు ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. కాగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని కలెక్టరేట్ నుంచి మండల రెవెన్యూ కార్యాలయానికి సమాచారం అందినట్లు తహసీల్దారు హనుమానాయక్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లోనూ వీఆర్వోలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత రెండు రోజులుగా సోమల మండలం పెద్దఉప్పరపల్లె ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో బోనమందచెరువు కట్టతెగి సదుం పరిధిలోని కొర్లకుంట వారిపల్లె రిజర్వాయర్‌కు నీటి ప్రవాహం మొదలైంది.

ఘనంగా రాహుకాల పూజలు



చౌడేపల్లె: బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఆలయ అర్చకులు రాహుకాల పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేకువజామునే ఆలయాన్ని శుద్ధిచేసి అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. గంగమ్మను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆషాఢమాసం చివరి శుక్రవారం కావడంతో కర్ణాటక, తమిళనాడు, తెలుగుఉభయ రాష్ట్రాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలందుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమణమ్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	పిదా
తాజ్‌మహల్	జయ జానకి నాయక
గోకుల్	నేనే రాజు నేనే మంత్రి
ఎంఎస్ఆర్	నక్షత్రం

అంగన్‌వాడీలకు నియామకపత్రాలు

సత్యవేడు: సత్యవేడు ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల ఉద్యోగాలకు గత నెల తిరుపతిలో సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. అందులో 15 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 24మంది సహాయకులను ఎంపిక చేశారు. వారికి సత్యవేడు ప్రాజెక్టు అధికారిణి శోభారాణి శుక్రవారం నియామక పత్రాలు అందించారు.



భార్యపై అలిగి ఆత్మహత్య



శ్రీనివాసులు మృతదేహం

పిచ్చాటూరు: భార్యతో గొడవ పడి ఆత్మ హత్య చేసుకున్నాడు. పిచ్చాటూరు పోలీసులు తెలిపిన వివరాలు... తమిళనాడు రాష్ట్రం ఊత్తుకోట సమీపంలో ఉన్న ఎంబరం బేడుకు చెందిన శ్రీనివాసులు(35) తన భార్య మురగమ్మతో గొడవ పడ్డాడు. మన స్తాపం చెంది పిచ్చాటూరు-శ్రీకాళహస్తి మార్గం లోని రెప్పాలపట్టు అడవిలో ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం పశువుకాపరులు మృతదేహాన్ని చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ మనోహర్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలు సహ మృతదేహాన్ని పరిశీలించారు. జేబులో ఉన్న మొబైల్ ఆధారంగా వివరాలు తెలుసుకున్నారు. కుటుంబీకులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని సత్యవేడు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య మురగమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

ఘనంగా మహా సంకటహర చతుర్ధి

నగరి: నగరి పట్టణంలోని వినాయక దేవాలయాల్లో శుక్రవారం మహా సంకట హర చతుర్ధి పూజలు ఘనంగా జరిగాయి. బజారు రోడ్డులోని సుందర వినాయక ఆలయం, బేరివీధిలోని అష్టసిద్ధి వినాయక స్వామి ఆలయం సహ ఇతర ఆలయాల్లో స్వామివారికి వివిధ అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఓంశక్తి ఆలయంలో ఆడి శుక్రవారం పూజలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి అంబళ్లు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన



నగరి: నగరి పట్టణంలోని ఎల్‌ఎఫ్‌సీ హైస్కూలులో శుక్రవారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అగ్నిమాపక అధికారి మాబుసుబాన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఏ విధంగా తప్పించుకోవాలి, ఇతరులను ఎలా కాపాడాలి అనే వాటిపై వివరించారు. ప్రమాదాలు జరగకుండా ఏ విధంగా జాగ్రత్తలు పాటించాలో వివరించారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, హేమాద్రిరెడ్డి, సుబ్రహ్మణ్యం, మురగేశన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు

సత్యవేడు: నిరుద్యోగులకు ప్రభుత్వం బ్యాంక్ లింకేజీ రుణాల కోసం వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు 702 మంది హాజరయ్యారు. గత నెల 31వతేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. ఈ క్రమంలో ఈనెల 10న సత్యవేడు ఎస్బీఐ, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, దాసుకుప్పం ఎస్బీఐ శాఖ పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. అలాగే ఈనెల 11న శుక్రవారం ఇరుగుళం స్టేట్‌బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు, సిండికేట్ బ్యాంక్ అధికారి రవి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిగాయి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 113 యూనిట్లకు 440మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 350మంది హాజరయ్యారు. ఎస్టీ కార్పొరేషన్ 8యూనిట్లకు 44 మందికిగాను 30మంది, బీసీ కార్పొరేషన్ 30యూనిట్లకు 294మందికి గాను 240మంది హాజరయ్యారు. కాపు కార్పొరేషన్ 21 యూనిట్లకు 88 మంది దరఖాస్తు చేసుకోగా 57మంది హాజరయ్యారు. అదేవిధంగా మైనార్టీ కార్పొరేషన్‌కు 19 యూనిట్లు మంజూరవగా 41 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 25మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో ఎంపీపీ మస్తాన్ మాట్లాడుతూ దరఖాస్తుదారుల్లో అర్హులైన వారందరికీ రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. గత సంవత్సరం దరఖాస్తు చేసుకున్న వారికి కూడా ప్రస్తుతం ఇంటర్వ్యూలు నిర్వహించామని, వారికి కూడా రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

సత్రవాడ రోడ్డుపైకి మురుగు నీరు



నగరి: శుక్రవారం కురిసిన భారీ వర్షానికి నగరి మున్సిపాలిటీ 17వ వార్డు సత్రవాడ వీధుల్లో మురుగు మోకాటి లోతు ప్రవహించింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మురుగునీరు పొంగిపొర్లడంతో అదే ప్రాంతంలో హై స్కూలు విద్యార్థుల సైతం తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఓంశక్తి ఆలయ పరిసరాల్లో ఉన్న ఇళ్ల వద్ద కూడా స్థానికులు అవస్థలు పడ్డారు. సత్రవాడ పరిసర ప్రాంతాల్లో ఎప్పుడు వర్షం పడినా ఇలాగే ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోయారు. మురుగునీటిలో నడవలేక ఇబ్బంది పడుతున్నట్టు చెప్పారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి మురుగు నిల్వ ఉండకుండా ఏర్పాటు చేయాలని కోరారు.

సత్రవాడ రోడ్డుపై డ్రైనేజీ నీటిలో అవస్థలు పడుతున్న విద్యార్థులు

ఇంకెన్నాళ్లీ తాత్కాలిక పనులు!

సత్యవేడు: వేసిన నాలుగురోజులకే కుంగి గుంతలమయమవుతున్న రోడ్లకు క్వారీ డస్ట్ వేసి పూడ్చడం ప్రభుత్వ ధనం వృధా చేయడం తప్ప వేరే ప్రయోజనం ఏం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నెల 8న ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'రోడ్డుప్రయాణం దుర్లభం' అనే కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన రోడ్లు భవనాల శాఖ అధికారులు శుక్రవారం పట్టణంలోని గాంధీ రోడ్డులో కంకర డస్ట్‌ను తోలి చదును చేశారు. అయితే దీనిపై స్థానికులు పలువురు స్పందించారు. తాత్కాలికంగా ఇలాంటి చర్యలు తీసుకోవడం తప్ప శాశ్వత ప్రాతిపదికన రోడ్డు వేయడం లేదని మండిపడ్డారు. మూడుఅడుగుల లోతు గుంతలకు మట్టి పోయడంవల్ల ఒరిగేదేమి ఉండదని భారీ వాహనాలు వచ్చిన ప్రతిసారీ దుమ్ములేచి తమ దుకాణాలపై పడడం తప్ప అంటూ పెదవి విరుస్తున్నారు.

ఎవరికి వారుగా ఆక్రమణలు

సత్యవేడు పట్టణంలో ప్రధాన రోడ్డు అయిన గాంధీ వీధి నిత్యం రద్దీగా ఉంటుంది. అయితే ఎవరికి వారు రోడ్డును ఆక్రమిస్తున్నారు. వర్షపు నీరు దుకాణాల ముందు నిలిచిపోతుండటంతో 100మీటర్లకు పైగా కాలువ తీశారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. కనీసం పాదాచారులు సైతం గాంధీరోడ్డుపై నడిచేందుకు నానాఅవస్థలు పడుతున్నారు. దీనిని క్రమబద్ధీకరించాల్సిన రోడ్లుభవనాలు, పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు.



గాంధీ రోడ్డులో జరుగుతున్న పనులు

గుండ్రాజుకుప్పం దళితవాడ రోడ్డుకు మహర్దశ



నగరి: నగరి మున్సిపాలిటీ ఏకాంబరకుప్పం రైల్వే గేటు నుంచి మండలంలోని గుండ్రాజుకుప్పం దళితవాడకు వెళ్లే రోడ్డుకు మహర్దశ కలిగింది. గతంలో ఇక్కడి ప్రజలు రోడ్డు వసతి లేకుండా చెరువులో రాకపోకలు సాగించేవారు. వర్షాకాలంలో చెరువు నిండితే గ్రామానికి వెళ్లడానికి ఇబ్బంది పడేవారు. ఈక్రమంలో సుమారు మూడు కి.మీ దూరం సిమెంటు రోడ్డు నిర్మిస్తున్నారు. రోడ్డు నిర్మాణానికి పంచాయతీరాజ్‌శాఖ ద్వారా ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ రూ.70 లక్షలు మంజూరు చేయించారు. దీంతో పనులు దాదాపుగా పూర్తి కావస్తున్నాయి. ఈ రోడ్డు పూర్తిగా రైల్వేట్రాక్ పక్కన రావాల్సి ఉన్నందున అనేక పర్యాయాలు రైల్వేవారు వచ్చి పనులను అడ్డుకున్నారు. ఎమ్మెల్సీ, రూరల్ బ్యాంకు ఛైర్మన్ సురేష్, సర్పంచ్ నారాయణస్వామి ఇక్కడి ప్రజాప్రతినిధులు వెళ్లి చెన్నైలోని రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. తరువాత యథావిధిగా పనులు జరిగాయి. ప్రస్తుతం ఎంత వర్షం వచ్చినా... చెరువు నిండినా ఇక ఇబ్బంది లేదంటున్నారు.

వెంకయ్య పదవీ స్వీకారంపై బీజేపీ సంబరాలు

నగరి: భారత ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు శుక్రవారం పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నగరిలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసుకుని బాణసంచా పేల్చారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నారాయణ స్వామినాయుడు మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగిన నాయకుడు వెంకయ్య అని కొనియాడారు. ఆయన ఉప రాష్ట్రపతిగా ఎన్నికవడం శుభపరిణామమన్నారు. వెంకయ్య నాయుడు దేశ పార్లమెంటరీ వ్యవస్థకే ఆదర్శంగా తన బాధ్యతలు నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజశేఖర్‌రాజు, రమేష్, మునిరత్నంనాయుడు, దయాళన్, వేలాయుధం తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా కరుమారియమ్మన్ పాలాభిషేకం

నాగలాపురం: మండల కేంద్రం నాగలాపురంలోని కరుమారియమ్మన్ కు శుక్రవారం పాలాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడినెల శుక్రవారం సందర్భంగా మహిళ వేదనారాయణ స్వామి ఆలయం నుంచి పాల కలశాలతో ఊరేగింపుగా కరుమారియమ్మన్ ఆలయానికి చేరుకుని అమ్మవారికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు చేపట్టారు. అలాగే ఆలయం వద్ద అంబళ్లు పోశారు. మహిళలు పొంగళ్లు పెట్టారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని సుందరంగా ముస్తాబు చేసి ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ కరుమారియమ్మన్ పట్టణంలో ఊరేగించారు.

వెయ్యికళ్ల దుత్తలతో...



సత్యవేడు: ఆడినెల శుక్రవారం సందర్భంగా సత్యవేడు పట్టణంలోని ఓం శక్తి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం సుమారు 150మంది మహిళలు వెయ్యికళ్ల దుత్తలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. ఆలయం వద్ద అన్నదానం జరిగింది.

నిండ్ర: నిండ్ర మండలంలోని అత్తూరు గ్రామ పంచాయతీలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఓంశక్తి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అంబళ్లు పోసి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని పూలమాలలతో విశేషంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

హిమజ హైస్కూలులో కృష్ణాష్టమి వేడుక



నగరి: నగరిలోని హిమజ హైస్కూలులో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిమజ కరస్పాండెంట్ సురేంద్రరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలురు కృష్ణుడి వేషంలో బాలికలు గోపికల వేషంలో అలరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో హెచ్ఎం సుమతి, ఆనందకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.


మృతురాలు వసంతమ్మ

పాముకాటుతో మహిళ మృతి

ఎర్రావారిపాళెం: పాముకాటుకు గురై మహిళ మృతి చెందింది. ఎర్రావారిపాళెం మండలం నెరబైలు పంచాయతీ చింతకాయల దళితవాడకు చెందిన ముల్లంగి వసంతమ్మ(50) కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం టమోటాలు కోసేందుకు పనికి వెళ్లింది. పొలం వద్ద రక్తపింజర పాముకాటుకు గురై తీవ్ర అస్వస్థతకు లోనైంది. వెంటనే తిరుపతి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది.

ఆదివాసులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం హర్షణీయం


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

పీలేరు: రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం హర్షణీయమని పీలేరు మండల టీడీపీ అధ్యక్షుడు కేశవర్ధన్, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి సోనాబాయి అన్నారు. శుక్రవారం పీలేరులో వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడిన ఆదివాసులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక బడ్జెట్ ద్వారా నిధులు కేటాయించడంతో ఆదివాసులు ఆర్థికంగా ముందుకు వెళ్లేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. అలాగే ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని, నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు లడ్డూజాఫర్, సుబ్రహ్మణ్యం, రమాదేవి, శివప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో విద్యాభివృద్ధి


విద్యాసామగ్రిని పంపిణీ చేస్తున్న ఎంఈవో సత్యనారాయణ

భాకరాపేట: దాతల సహకారంతో విద్యాభివృద్ధి సాధ్యమని మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం చిన్నగొట్టిగల్లు మండలం దిగవూరు పంచాయతీ గాండ్లపల్లె ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి గురుమూర్తి విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుండడం ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమంలో సర్పంచు రమేష్, హెచ్ఎం వెంకటస్వామి, ఉపాధ్యాయుడు వెంకటయ్య, సీఆర్పీ మధు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీవో 64ను రద్దు చేయండి

కలికిరి: ప్రభుత్వ వ్యవసాయ పాలటెక్నిక్‌లో చదివిన విద్యార్థులకు నష్టం కలిగించే జీవో 64ను రద్దు చేయాలని వైఎస్ఆర్ఎస్‌యూ జిల్లా సంయుక్త కార్యదర్శి నరేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కలికిరి వ్యవసాయ పాలిటెక్నిక్ ఎదుట నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 64 ప్రకారం మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో దూరవిద్య ద్వారా సర్టిఫికెట్ తెచ్చుకున్న విద్యార్థులు వ్యవసాయశాఖలో ఉద్యోగాలు పొందే అవకాశం కల్పించిందని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ పాలటెక్నిక్‌లో చదివిన విద్యార్థులు నష్టపోతారని అన్నారు. విద్యార్థి సంఘం నాయకులు రవికిరణ్, రూపేష్ పాల్గొన్నారు.

సినిమాగైడ్

షుకూర్	ఫిదా
ఎస్వీ మహల్	నక్షత్రం
ఎస్వీ డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అజంతా	జయ జానకి నాయక

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కృష్ణ, గోపిక వేషధారణలో విద్యార్థులు, వెన్న దొంగ

పీలేరు: పట్టణంలోని నారాయణ పాఠశాలలో శుక్రవారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ విద్యార్థులకు కృష్ణాష్టమి పండుగ విశిష్టతను వివరించారు. ఈ పండుగ అందరిలో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపడంతో పాటు అందరి మధ్య ఐక్యత చేకూర్చుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేష దారణలతో అలరించారు. అనంతరం ఉట్లోత్సవాన్ని జరిపి విద్యార్థులతో ఉట్టికొట్టే వేడుకను నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో శివశంకర్, వైస్ ప్రిన్సిపాల్ నిర్మల, ఉపాధ్యాయులు పద్మజ, అశ్విని, రమాదేవి, కస్తూరి, సుమలత, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించి విద్యార్థులచే కృష్ణ, గోపిక వేషధారణ, నృత్యాలు చేయించారు. హెచ్ఎం గాయత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా స్థానిక ఏవీఆర్ పాఠశాలలో కృష్ణాష్టమి పండుగను ఘనంగా జరిపారు. విద్యార్థులచే కృష్ణుడు, గోపికల వేషధారణలు వేయించారు. పాఠశాల అధినేత వెంకటేశ్వరరావు, సీఈవో వివేకానంద, హెచ్ఎం సురేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా కలశస్థాపన

కలికిరి: మండలంలోని గుండ్లూరు లక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో శుక్రవారం కలశ స్థాపన శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకుడు వెంకటశాస్త్రి ఆధ్వర్యంలో గణపతి, నవగ్రహ, హోమాలు నిర్వహించారు. ఆలయం చుట్టూ కలశాలతో భక్తులు ప్రదక్షిణలు చేశారు. సర్పంచు మురళీనాధరెడ్డి, భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు మురళి, శ్రీనివాసులు పాల్గొన్నారు.


ఆలయంలో కలశాలతో ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

సంప్రదాయబద్ధంగా సామూహిక వరలక్ష్మీవ్రతం



ఎర్రావారిపాళెం: తలకోన సిద్ధేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సామూహిక వరలక్ష్మీవ్రతం శుక్రవారం సంప్రదాయబద్ధంగా జరిగింది. ఆలయ అర్చకులు ప్రసన్నస్వామి ఆధ్వర్యంలో వేదపండితులు, వరలక్ష్మీవ్రతం విశిష్టత, ప్రాధాన్యాన్ని వివరించారు. పెద్దసంఖ్యలో భక్తులు వరలక్ష్మీవ్రతంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి ఛైర్మన్ శంకర్‌నారాయణరెడ్డి, ఈవో తిమ్మారెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

వరలక్ష్మీవ్రత పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఇళ్లులేని పేదలను గుర్తించేందుకే గ్రామసభలు

రొంపిచెర్ల: మండలంలోని ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి న్యాయం చేయడానికి ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటకృష్ణుడు, ఈవోపీఆర్ఆర్డీ మాలతి అన్నారు. శుక్రవారం మండలంలోని గానుగచింత, మోటుమల్లెల పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటకృష్ణుడు మాట్లాడుతూ ఇళ్లు లేనివారికి ఇంటి పట్టాలు ఇచ్చి గృహ నిర్మాణాలకు ప్రతిపాదనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈవోపీఆర్ఆర్డీ మాలతి మాట్లాడుతూ ఇప్పటి వరకు బొమ్మయ్యగారిపల్లెకు 50, రొంపిచెర్లకు 32, పెద్దగొట్టిగల్లుకు 15, బండకిందపల్లెకు 25, పెద్దమల్లెల 30, చిచ్చిలివారిపల్లె పంచాయతీలో 29మంది లబ్ధిదారులను గుర్తించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంజనీర్లు మధుసూదన్, కమలనాథ్, యోగానంద్, కార్యదర్శి బసవయ్య, సర్పంచు జయరామయ్య, ఎంపీటీసీ బాబు తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

కేవీపల్లె: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అరబిందో ఫౌండేషన్ వ్యవస్థాపకులు నిత్యానందరెడ్డి, సూర్యకుమార్‌రెడ్డి విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు ముందుంటామని అన్నారు. హెచ్ఎం మృదుల, నాయకులు పెద్దసిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



పులిచెర్ల టీడీపీ అధ్యక్షుడిగా కృష్ణమూర్తి నాయుడు



కృష్ణమూర్తి నాయుడు, లోకేష్

కల్లూరు: పులిచెర్ల మండల టీడీపీ అధ్యక్షుడిగా ఇ.కృష్ణమూర్తి నాయుడు, ప్రధాన కార్యదర్శిగా ఎన్.లోకేష్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని ప్రకటించారు. మండలంలోని రాయవారిపల్లెకు చెందిన కృష్ణమూర్తినాయుడు, కావేటిగారిపల్లెకు చెందిన లోకేష్ ఆది నుంచి మండలంలో పార్టీ బలోపేతనికి కృషి చేస్తున్నారు. వీరి నియామకం పట్ల సర్పంచులు లతాభాస్కర్‌రెడ్డి, వెంకటాద్రినాయుడు, నాయకులు సుబ్బారెడ్డి, కుమార్, అన్వర్‌బాషా తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి


ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

కలకడ: తాగునీటి సమస్య పరిష్కరించాలని బాటవారిపల్లె పంచాయతీ కొత్తగాండ్లపల్లె గ్రామస్తులు ఎంపీడీవో ధనలక్ష్మికి శుక్రవారం విన్నవించారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తాగునీటి సమస్య గురించి ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. గుడిబండ పంచాయతీలో ఈవోపీఆర్ఆర్డీ నారాయణ, ఎనుగొండపాళెం పంచాయతీలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఇరగన్న పారిశుధ్య పనులను పరిశీలించారు.

రేపు కలికిరిలో శాంతి ర్యాలీ

కలికిరి: మండల కేంద్రమైన కలికిరిలో ఆదివారం ఉదయం 10గంటలకు జమీఅత్‌ఉల్మా ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్తాఫాహజరత్ అన్నారు. శుక్రవారం కలికిరిలో ఆయన వివిధ ప్రజాసంఘాలు, హిందు ముస్లిం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసూయ, ద్వేషం, మతోన్మాదాలను పారదోలి మానవాళిలో శాంతి, ప్రేమ, సోదరభావం పెంపొందించేందుకు ర్యాలీ చేపట్టాలని పిలుపునిచ్చారని, ఈ మేరకు మండల కేంద్రాల్లో మతాలకతీతంగా ర్యాలీలు చేపట్టామని తెలిపారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ సత్యారెడ్డి, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.